

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

2-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 273, పేజీలు : 12 వెల : 6.50



దశాబ్దాలుగా జరగని పనులు 9 యేళ్లలో చేశాం: ప్రధాని

అయోధ్యలో రాముడికి బంగారు సింహాసనం 5లో




బుధవారం హైదరాబాద్‌లోని నివాసానికి చేరుకున్న చంద్రబాబుకు దిష్టితీస్తున్న సతీమణి భువనేశ్వరి

# హైదరాబాద్‌లో బాబు

## పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికిన అభిమానులు

### ఎఐజి ఆసుపత్రిలో నేడు వైద్య పరీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 1:** జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్న చంద్రబాబును ఎఐజి వైద్యుల బృందం కలిసింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు గురువారం ఉదయం 10 గంటలకు చంద్రబాబు ఎఐజి ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయనకు అవసరమైన వైద్య పరీక్షలు చేయనున్నారు. 52 రోజులుగా రాజమహేంద్రవరం జైలులో ఉన్న చంద్రబాబు మంగళవారం విడుదలయ్యారు. రాజమహేంద్రవరం నుంచి జననీరాజనాల మధ్య బుధవారం ఉదయం ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు. సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. ఆయనకు పూలవర్షం కురిపిస్తూ అభిమానులు ఘనస్వాగతం పలి

≫2

# గ్రామీణ వికాసమే లక్ష్యం

## ప్రతి పల్లెలో ఇంటి ముంగిటకే ప్రభుత్వం: సిఎం జగన్

### సిఎం క్యాంపుకార్యాలయ ప్రాంగణంలో ఘనంగా రాష్ట్రావతరణ దినోత్సవాలు

### జాతీయ పతాకం ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

### అమరజీవి పతాకాన్ని ఆవిష్కరించిన సిఎం



బుధవారం రాష్ట్రావతరణ సందర్భంగా పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

**విజయవాడ, నవంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహాత్మాగాంధీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. గ్రామాల్లో ఆధునీక సాంకేతితను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఆ ఉద్దేశంతోనే గ్రామీణ వికాసానికి అనేక సంస్కరణలను చేపట్టినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డివెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అవినీతి, వివక్షలేకుండా పరిపాలన అందిస్తున్నామన్నారు. ఎన్ని ఇబ్బందులు అడ్డంకులు కలిగించినా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసులనుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎపి చరిత్ర, స్వాతంత్రోద్యమంలో తెలుగువారి పాత్ర కీలకంశగా 'స్వాతంత్ర ఉద్యమంలో ఆంధ్రులు' పేరిట రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి సంచాలకు రెగుళ్ళ మల్లిఖార్జున రావు రచించిన గ్రంథాన్ని సిఎం జగన్ ఆవిష్కరించారు. రాష్ట్రాభివృద్ధిలో సిఎం జగన్ అనుసరిస్తున్న విధానాలు ఇతరంశాలు కీలకంగా మరో పుస్తకాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. రాష్ట్ర అవతర దినోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపల్లెను ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నామన్నారు. ఇంటి ముంగిటకే ప్రభుత్వాన్ని తీసుకుని వచ్చిన ఘనత తమదన్నారు ఏఒక్కపేదవాడు ఆకలితో అలమటించకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ప్రతి ఇంటికి ఏదొక ప్రయోజనం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటింటి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సమస్యలు, సవాళ్లు ఉన్నా కర్తవ్యం పవిత్రమైందన్నారు. సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. వ్యవస్ధలో మార్పులకు శ్రీకారం చుట్టా మన్నారు. చదువు, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం కోసం సంక్షేమ

≫2

# రాష్ట్రంలో కళలకు పెద్దపీట

- వివిధ రంగాలకు చెందిన పలువురు నిపుణులకు వైఎస్సార్ జీవన సాఫల్య, సాఫల్య అవార్డుల బహూకరణ
- పెత్తందారీ పోకడలను వ్యతిరేకిస్తున్నవారికి ప్రభుత్వం అండ: సిఎం జగన్
- మూడు సంవత్సరాలుగా పురస్కార ప్రదానం



బుధవారం వైఎస్సార్ పురస్కారాలు ప్రదానం చేస్తున్న గవర్నర్ నజీర్

**విజయవాడ, నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబాటు, అణచివేత, పెత్తందారీ పోకడలపై దండ యాత్ర చేస్తున్న సామాజిక ఉద్యమకారులు, కళాకారులు, పాత్రికేయులు, మహిళా సాధికారత, పారిశ్రామిక దిగ్గజాలకు అవార్డులను ఇచ్చి తమ ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు. వారికి ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందన్నారు. మంచి సమాజంకోసం శ్రమిస్తున్న, త్యాగాలు చేస్తున్న వారిని గుర్తించి సత్కరించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతిభావంతులకు గుర్తింపు నిచ్చేందుకు వీలుగా ప్రతి ఏటా రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు వైఎస్సార్ జీవన సాఫల్య, సాఫల్య అవార్డులను అందజేస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. కళా సాంస్కృతిక, సామాజిక, వైద్య, విద్యా సేవారంగాల్లో అసమాన సేవలను అందించి అతి సామాన్యులుగానే మిగిలి వున్నవారికి తగిన గౌరవం అందిస్తామన్నారు. తెలుగుతనానికి, తెలుగు మాటకు, తెలుగు వాడి గుండె ధైర్యానికి మన పల్లెలు, మన పేదలు, మన రైతుల మీద మమకారానికి, మనసంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపం డాక్టర్ వైఎస్సార్ పేరిట ఏటా రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత అవార్డులు ప్రధానం చేస్తుంది. డాక్టర్ వైఎస్సార్ హాయంలో వ్యవసాయ, విద్య, వైద్యం, గృహనిర్మాణం ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా అంతకు ముందు చరిత్రగతిని మారుస్తూ ఎన్నో ముందడుగులు పడిన పరిస్థితులు మనమంతా చూసినవేనన్నారు. ఇలాంటి రంగాల్లోనే మన వ్యవసాయానికి, మన చేనేతకు, మనతప్పెటగుళ్లకు, మన జానపదానికి,

≫2

# ఆ ఇద్దరు ఐపిఎస్‌లపై చర్యలు

### ప్రధానిని కోరుతూ ఎంపి రఘురామ లేఖ

**అమరావతి, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తనపై కస్టోడియల్ హింసకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపి రఘురామకృష్ణరాజు ప్రధాని మోడీకి లేఖ రాశారు. తనను హింసించిన వారిలో ఇద్దరు ఐపిఎస్‌లు ఉన్నారనితెలిపారు.. పివి సునీల్‌కుమార్, పిఎస్ఆర్ ఆంజనేయులు హింసించారని పేర్కొన్నారు.. సిబిఐ లేదా ఎన్ఐఎతో దర్యాప్తు చేయించాలని ప్రధానికి రాసిన లేఖలో రఘురామ పేర్కొన్నారు.. తనపై జరిగిన దాడిపై సిబిఐ, ఎన్ఐఎల దర్యాప్తునకు తగిన చర్యలు తీసుకోవాలన విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ కమిటీ ద్వారా కూడ తనపై జరిగిన దాడిపట్ల విచారణ జరిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంపై విద్వేషపూర్తి వాఖ్యలు చేశారంటూ ఎపి సిఐడి గతంలో రఘురామను హైదరాబాద్‌లో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.. అక్కడి నుంచి ఎపికి రఘురామను తరలించి, అక్కడ పోలీసు కస్టడీలో తనను హింసించినట్టు గతంలోనే ఎంపి ఆరోపించారు.. తాజాగా ఆ ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రధానికి రఘురామ లేఖ రాశారు.. అంతేకాకుండా ఎంపి రఘురామ పలు సందర్భాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించారు.

# వైఎస్సార్సీ నేతల్లో వణుకు మొదలు

## ప్రజాబలం ఉన్న నేత చంద్రబాబు

### ప్రజలు ర్యాలీ చేస్తే నష్టమా?: అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు అక్రమ అరెస్టుపై వైఎస్సార్సీ నేతల్ని ప్రజలు ఛీకొడుతున్నా ఇంకా సిగ్గులేకుండా నోటి కొచ్చినట్టు మాట్లాడుతూనే ఉన్నారని, ఈ భూమ్మీద తానే అపరమేధావిని అన్నట్టు సజ్జల ఫీలవుతున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బెయిల్‌పై విడుదలైన చంద్రబాబుకు మద్దతుతెలిపేందుకు వచ్చిన జనసందోహాన్ని చూసి సిఎం జగన్ సహా వైఎస్సార్సీ నేతలు వణికిపోతున్నారని అన్నారు.. కోర్టు నిబంధనలున్నా చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు వేలాది మంది జనం వచ్చారని, అందుకే రాజమహేంద్రవరం నుంచి విజయవాడకు రావటానికి 16 గంటల సమయం పట్టిందన్నారు. అదే కోర్టు నిబంధనలు లేకుంటే అంతకు నాలుగు రెట్లు జనం వచ్చేవారన్నారు. రాజమహేంద్రవరం నుంచి విజయవాడకు రావటానికి ఇక ఎన్ని రోజులు పట్టేదో అన్నారు. కోర్టు నిబంధనలు ఉల్లంఘించకుండా చంద్రబాబు నాయుడు కారులోనే ఉండి ప్రజలు, కార్యకర్తలకు చిరునవ్వుతో అభివాదం చేశారని తెలిపారు. చంద్రబాబుకు మద్దతుగా ప్రజలు ర్యాలీ చేస్తే వైఎస్సార్సీ నేతలకు ఇబ్బంది ఏంటని? ప్రశ్నించారు.

చంద్రబాబును, లోకేష్‌నుచూస్తే వైఎస్సార్సీ నేతలు ఎందుకంత వణికిపోతున్నారని వ్యాఖ్యా నించారు.. లోకేష్ ఢిల్లీ వెళ్తే వైఎస్సార్సీ నేతలు గల్లీల్లో పెడబొబ్బలు పెడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు బెయిల్‌పై బయటకొస్తే వైఎ

≫2

# పొట్టి శ్రీరాములుకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

### అవతరణ దినోత్సవాన్ని మార్చేసిన మాజీ సిఎం: మంత్రి సత్యనారాయణ



పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి కొట్టు

**తాడేపల్లిగూడెం, నవంబరు 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములుకు చంద్రబాబు తీరని ద్రోహం చేసాడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఘాటుగా విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంత్రి కొట్టు పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. జోహార్ అమరజీవి పొట్టి శ్రీరాములు అంటూ నినదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 68 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలర్పించిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములుకు తెలుగుజాతి యావత్తు రుణపడి ఉంటుందన్నారు. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంచేసి సాధించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని కూడా మార్చేసిన ఘనుడు చంద్రబాబు అని మంత్రి కొట్టు ధ్వజమెత్తారు. అమరజీవి త్యాగనిరతిని గాలికి వదిలేసి రాష్ట్రం రెండు ముక్కలైపోవడానికి చంద్రబాబు కారకుడు అయ్యాడన్నారు.

అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం కూడా నవంబర్ ఒకటో తేదీని కాకుండా జూన్ రెండోతేదీకి మార్చేసాడని ఆరోపించారు. ఈ విధంగా అమరజీవికి తీరని ద్రోహం చేసిన చంద్రబాబు పొట్టి శ్రీరాములుకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. 2019 లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తిరిగి నవంబర్ 1వ తేదీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించారని డిప్యూటీ సిఎం కొట్టు గుర్తు చేసారు. తద్వారా ప్రాణత్యాగం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని తెలుగుజాతి మరిచిపోకుండా చిరస్థాయిగా గుర్తు పెట్టుకునే విధంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మానవతా దృక్పథంతో వైద్యం కోసం కోర్టు కండిషన్ బెయిల్ఇస్తే ఏదో ఘనకార్యం సాధించినట్లు, జాతిని ఉద్ధరించినట్లు చంద్రబాబు ఊరేగడం, తెలుగుదేశం నాయకులు హడావుడి చేయడం చాలా హాస్యాస్ప

≫2

# భారీ రోడ్డు ప్రమాదం

### తాడేపల్లిగూడెం జాతీయ రహదారిపై లారీ, కారు ఢీ

### నుజ్జునుజ్జయిన కారు, డ్రైవర్ దుర్మరణం

### ఆరుగురు 'నిట్' విద్యార్థులకు తీవ్ర గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

### హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లిన డిప్యూటీ సిఎం కొట్టు, జిల్లా ఎస్పీ రవిప్రకాష్

**తాడేపల్లిగూడెం, నవంబరు 1, ప్రభాతవార్త:** పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎపి నిట్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ విజయవాడ నుంచి వస్తుండగా ఏలూరు దాటిన తర్వాత ఈ ప్రమాద సమాచారం తెలియగానే ఆయన ఇంటికి కూడా వెళ్లకుండా నేరుగా హుటాహుటిన ఆసుపత్రికి తరలివచ్చారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఎన్.ఐ.టి. విద్యార్థులను పరామర్శించారు. ప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు ఆదేశాలు జారీ చేసారు. ఖర్చుకు వెనుకాడకుండా విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైతే వేరే ఆసుపత్రులకు తరలించాలని, వైద్య నిపుణులను రప్పించాలని డిప్యూటీసిఎం కొట్టు ఆదేశాలుజారీచేసారు. తాడేపల్లిగూడెం మామిడాల చెరువు ప్రాంతానికి చెందిన ఆదిత్య అనే కారుడ్రైవర్ ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ కారులో ప్రయాణిస్తున్న ఏపీ నిట్ లో చదువుతున్న గుంటూరు చెందిన ఫస్ట్ ఇయర్ విద్యార్థి గాజులపాటి హార్షవర్థన్ చందు, అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన థర్డ్ ఇయర్ విద్యార్థి పెనుకుమాడు విష్ణువర్థన్, నిడదవోలుకు చెందిన సెకండ్ ఇయర్ విద్యార్థి జగత శ్రీనివాస్, గుంటూరు బుర్రిపాలెం ప్రాంతానికి చెందిన సాత్విక్, నెల్లూరుకు చెందిన సెకండియర్ విద్యార్థి నవీన్ కుమార్, గుంటూరుకు చెందిన సెకండ్ ఇయర్ విద్యార్థి నంబూరు ఈశ్వర్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వీరిలో తలకు తీవ్ర గాయమైన నవీన్ కుమార్‌ను మరింత మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి తరలించారు.

వీరంతా కారులో వెళుతుండగా తాడేపల్లిగూడెం బైపాస్ రోడ్‌లో హైవే పై కమ్మ కళ్యాణ మండపం సమీపంలో ఆడి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. కారు ఆగి ఉన్న ధాన్యం లోడు లారీని ఢీకొట్టి డివైడర్‌ను కొట్టి అవతల లైన్‌లోకి పల్టీలు కొట్టడంతో కారు నుజ్జు నుజ్జయిపోయింది. అయితే వీరంతా అటువైపునకు కారులో ఎందుకు వెళ్తున్నారని వివరాలు తెలియాల్సి ఉంది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎపి నిట్ విద్యార్థులను తొలుత తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికితరలించి ప్రాథమిక వైద్యం అందించారు. అనంతరంమెరుగైన వైద్యం

≫2


ఎందరో త్యాగాల ఫలితం ఎపి ఆవిర్భావం 3లో

స్వాతంత్ర్యయోధులు, సాహితీవేత్తలకు పుట్టినిల్లు ఎపి: గవర్నర్


# హమాస్‌ను సాగనంపి గాజాలో బహుళజాతి దళాలు

### అమెరికా-ఇజ్రాయెల్ వ్యూహం

**గాజా, నవంబరు 1:** గాజాలో వివిధ రకాల పరిష్కారాలపై అమెరికా పలు సమీకరణలను పరిశీలిస్తోంది. తాజాగా గాజాను హమాస్ పట్టు నుంచి విడిపించిన తర్వాత ఎటువంటి వ్యూహం అనుసరించాలనే దానిపై అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ సెనెట్ కేటాయింపుల కమిటీ విచారణలో వెల్లడించారు. జనసాంద్రతతో కిక్కిరిసిన గాజాలో హమాస్‌ను కొనసాగించడం సాధ్యం కాదని, అలాగని ఇజ్రాయెల్‌కు గాజాలో పాలనపై ఆసక్తిలేదని ఆయన కమీటి ఎదుట చెప్పారు. ఈ రెండింటికి మధ్యే మార్గంగా ఉండే సమీకరణలను కూడా చాలాజాగ్రత్తగా పరిశీలిస్తున్నామని చెప్పారు. గాజాలో పాలనకు ఒక దశలో పాలస్తీనా అథారిటీ సరిగ్గా సరిపోతుందనిపిస్తోందని, కానీ అది అక్కడ మనుగడ సాగించగలదా అనేదే ప్రశార్థకమని చెప్పారు.

సెనెట్ కమిటీ ఎదుట మాట్లాడుతూ, 'మీరు ఒక దశలో సాధ్యం కాకపోతే ఆ ప్రాంతంలోని పలు దేశాలను గాజాలోని తాత్కాలిక పాలన ఏర్పాట్లో భాగస్వామిని చేయవచ్చు. అంతర్జాతీయ సంస్థలను కూడా భద్రత, పాలనలో సహకరించడానికి ఆహ్వానించవచ్చు' అని బ్లింకెన్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో మల్టీనేషనల్ ఫోర్సు (బహుళజాతి దళాలను) అక్కడ ఏర్పాటు చేయవచ్చనే వాదన బలంగా వినిపిస్తోంది. అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ గురువారం ఇజ్రయెల్‌లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించినట్లు పేర్కొంది. హమాస్ దాడులు చేశాక

≫2

# గ్రామీణ వికాసమే లక్ష్యం



బుధవారం 'స్వాతంత్ర్య ఉద్యమంలో ఆంధ్రులు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

>> కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. వివక్ష,అవినీతికి తావులేకుండా 40 నెలలుగా తమ పాలన కొనగుతోందన్నారు. కులం, మతం, ప్రాంతం, వర్గం పార్టీలనే తేడా చూడకుండా సేవలందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామం రూపు రేఖలు మార్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ క్రమంలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గతంలో చదువులు,ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకునే పరిస్థితులు ఉన్నాయన్నారు.విద్య ప్రతి ఒక్కరి హక్కుగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ప్రతి పేదవాడు చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.

పేదలకు అమ్మఒడి పథకం తీసుకుని వచ్చామన్నారు. రైతుభరోసా పథకం, ఆరోగ్య, పెన్షన్లు పెంపు తీసుకున్నా ఇవన్ని అన్ని వర్గాల పేదల సంక్షేమానికి కీలకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీల ప్రగతి కోసమన్నారు. 30 లక్షల కుటుంబాలకు ముందుగా చెప్పుకున్నట్లే ఇళ్ల స్థలాల పట్టాలు అక్క చెల్లెమ్మల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నా మన్నారు. ఇందుకు కొందరు అడ్డంకిగా మారుతున్నారు. పేదలు ఎప్పటికి పేదలుగా మిగిలిపోవాలని ఆలోచిస్తున్నార న్నారు. అయినప్పటికి వారి ఇళ్ల స్థలాల పట్టాలను ఇస్తున్నామన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకున్నా వాటిలో కూడా దాదాపు 82శాతం ఉద్యోగాలు ఎస్సీ,ఎస్టీలు,బీసీలు మైనార్టీలకు దక్కా యన్నారు. పూర్తి ఫీజు రీఎంబర్సుమెంటు ద్వారా చదువుల కోసం ఏ ఒక్కరు కూడా అప్పులు పాలు కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతిపథకం కూడా ఎవ్వరికి మిస్ కాకుండా,అవినీతికి తావులేకుండా పక్షపాతం లేకుండా అమలుజరుగుతోందన్నారు. చివరకు నాకు ఓటు వేయక పోయినా పర్వాలేదు వారికి మంచి జరగాలనే ఉద్దేశంతో, ప్రతి ఒక్కరికి పథకాలు అందడానికి గ్రామ,వార్డు,వాలంటీరుల వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు.

అక్కఉన్నించి చేయూత పథకం,ఏ పథకమైనా పేదలు కుడా పారిశ్రామికంగా వారి కాళ్లమీద వారు నిలబడడం, ఆ దిశలోనే అడుగులు ముందుకు వేస్తూ ఊతమిచ్చే విధంగా పథకాలన్ని చేపట్టా మన్నారు. అవన్ని కూడా గ్రామ స్థాయి నుంచే మొదలు కావాలనే లక్ష్యంగానే చర్యలు చేపట్టామన్నారు.

చిన్న వ్యాపారాలు చేసుకునే వారు నష్టపోకుండా చూసామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఇప్పటికి 65 ఏళ్లుగా రాష్ట్రంలో 32 లక్షల నిరుపేద కుటుంబాలున్నాయి. గతంలో పిల్లల చదువులు, ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రభుత్వం నుంచి వారికి హక్కుగా దక్కాల్సిన సేవలను కుడా నోచుకోని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

ఇప్పుడు పేదలు రాష్ట్రంలో తలెత్తుకుని తిరిగే పరిస్థితులు కల్పించామన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా దాదాపు 25లక్షల మహిళలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. వారికి ఉపాధి కల్పన దిశలో అమూల్, హెచ్‌యుఎల్, ఐటీసీ, రిలయెన్స్,అల్లానా గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామ న్నారు. ఏటా రూ.18,750లు చొప్పున మహిళలకు మొత్తం రూ.75వేల సహాయం చేస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ మహిళల్లో 45-60 ఏళ్లవారికి ఆర్థిక చేయూతను ఇచ్చే దిశగా ఈ పథకం ఏర్పాటు చేసామన్నారు. ఇబిసి నేస్తం ద్వారా ఉన్నత వర్గాలకు చెందిన మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆరోగ్యశ్రీలో 3500 వరకు సేవలను అందు బాటులోకి తీసుకుని వచ్చామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి పరిశ్రమలకు అండగా నిలిచింద న్నారు. ఈ ఎంఎస్ఎంఈ రంగానికి పెండింగ్‌లో వున్న పారిశ్రామిక రాయితీ రూ.1100కోట్లు ఇచ్చామన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఆ మహిళలకు సహాయం అందిస్తున్నామన్నారు. వారి రుణాలు నాలు గేళ్లలో పూర్తిగా చెల్లిస్తా మన్నారు. ఇవన్ని ఒక వైపు చేస్తూనే వారు భావితరంతో పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడి యంను ప్రవేశపెట్టామన్నారు. విద్యా విధానంలో నూతన విధానాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాల్లోను ఇంటర్నెట్, డిజిటలైజేషన్ వంటి సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చా మన్నారు.పాఠశాలలు,ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పన కోసం నాడు,నేడు కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు.దానికి కుడా బ్యాంకర్లు సహాయం కావాలని విజ్ఞప్తి చేసారు.ప్రతి పాఠశాలల్లో 10 రకాల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మంచినీరు, టాయిలెట్లు. ప్రహరీలు,లైట్లు,కిచెన్,ఇంగ్లీషు ల్యాబ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తొలి దశలో 15,715 పాఠశాలల్లో మార్పులు చేసామన్నారు. ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వాటిలో ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు అందుబాటులో ఉంటా రన్నారు.ఈ కార్యక్రమంలో ఉషాశ్రీచరణ్ వనిత, ఆర్కే రోజా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,ప్రత్యేక కార్యదర్శి రజత్‌భార్గవ్, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ రోడ్డు ప్రమాదం

>> కోసం పట్టణంలోని యూనియన్ హాస్పటల్స్‌కు తరలించారు. అవసరమైన వారికి యుద్ధప్రాతిపదికన ఎక్స్ రేలు, స్కానింగ్ తీయించి యూనియన్ హాస్పటల్స్ ఛైర్మన్ డాక్టర్ తోపరాల కళ్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు సమాచారం తెలియగానే డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ హుటాహుటిన ఆసుపత్రికి తరలి వెళ్లారు. గాయపడిన విద్యార్థులను పరామర్శించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి కొట్టు ఆదేశించారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విచారం వ్యక్తం చేసారు. విద్యార్థులు ఎవరికీ ప్రాణాపాయం లేదని, వారికి అవసరమైన మెరుగైన వైద్యం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, వారు కోలుకునేంత వరకు నిరంతరం పర్యవేక్షిస్తామని ఆయన తెలియజేసారు. తాడేపల్లిగూడెం ఆర్డీఓ కె.చెన్నయ్య, డిఎస్పీ రాజ్‌కుమార్‌లు ఆసుపత్రికి వచ్చి విద్యార్థులను పరామర్శించారు. తాడేపల్లిగూడెం టౌన్ సిఐ నాగరాజు, పట్టణ, రూరల్ ఎస్.ఐ.లు గరగ జ్యోతిప్రసాద్, బోనగిరి రాజులు ఉన్నారు. మంగళశారం రాత్రి 11 గంటల వరకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆసుపత్రి వద్దనే ఉండి పరిస్థితిని స్వయంగా సమీక్షించారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:01/11/23

| DAY - SINGAM SERIES Dr No:211 | DAY - KUIL SERIES Dr No:211 |
|---|---|
| 1st Prize Rs.100000/- 725146 | 1st Prize Rs.100000/- 886201 |
| 2nd Prize Rs.7000/- 20286 | 2nd Prize Rs.7000/- 06092 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04233 16247 44037 53716 65294 | 10639 18377 31626 35266 41957 |
| 74595 77481 89170 95738 99121 | 55633 60961 73079 76907 97505 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0914 2232 2577 2936 4297 5334 6053 | 0193 1892 2529 2939 3086 3871 3881 |
| 7484 7491 7662 | 7435 8123 9417 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0198 0632 0816 2182 2633 2867 5110 | 0378 4483 4612 5198 6851 7018 7952 |
| 5368 5595 6568 | 8099 8389 8464 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0005 1362 3002 4872 6488 7620 8863 | 0065 2029 3379 4712 6127 7388 8787 |
| 0182 1496 3079 5220 6512 7649 9026 | 0092 2259 3382 4745 6217 7474 8860 |
| 0368 1517 3327 5252 6537 7663 9148 | 0185 2299 3475 4749 6264 7482 8913 |
| 0410 1626 3492 5301 6646 7920 9244 | 0201 2408 3500 4767 6299 7743 8978 |
| 0416 1751 3665 5352 6716 8091 9263 | 0349 2541 3512 4825 6367 7925 9250 |
| 0533 1814 3856 5400 6850 8176 9422 | 0573 2556 3558 4897 6389 7931 9404 |
| 0630 1840 4118 5483 6888 8232 9689 | 0589 2569 3590 4917 6391 7967 9695 |
| 0733 1997 4234 5496 7026 8369 9722 | 0796 2691 3640 5237 6499 7970 9795 |
| 0855 2087 4248 5510 7034 8387 9792 | 0951 2741 3828 5277 6695 8053 9903 |
| 0995 2100 4364 5868 7056 8444 9876 | 1024 2778 3851 5582 7068 8122 9991 |
| 1013 2297 4384 6101 7179 8464 | 1523 2827 4187 5619 7091 8147 |
| 1065 2300 4441 6159 7199 8687 | 1571 3076 4225 5648 7289 8168 |
| 1104 2306 4623 6313 7233 8702 | 1620 3115 4281 5689 7293 8283 |
| 1114 2417 4664 6467 7246 8790 | 1641 3222 4307 5701 7386 8317 |
| 1220 2686 4835 6482 7256 8801 | 1821 3256 4451 5921 7387 8686 |

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:01/11/23

| DAY - ROSA SERIES Dr No:211 | DAY - DEAR SERIES Dr No:211 |
|---|---|
| 1st Prize Rs.100000/- 225277 | 1st Prize Rs.100000/- 763932 |
| 2nd Prize Rs.7000/- 47679 | 2nd Prize Rs.7000/- 33010 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01753 18220 23886 31470 41925 | 14577 23841 28329 34560 62941 |
| 43015 59950 64090 78173 82723 | 71982 88610 89494 96996 98181 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1270 1684 1987 2040 2297 2835 3953 | 0114 0313 2916 3757 3822 4295 6313 |
| 6128 8121 9913 | 6756 7475 9798 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1012 3077 4225 5062 5419 6748 7813 | 2443 2662 3783 4721 4995 6443 6984 |
| 8229 8869 9606 | 7399 8801 9204 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 1360 2688 4352 5904 7424 9354 | 0007 1732 2799 4429 5605 7291 8623 |
| 0224 1473 2976 4356 6067 7526 9406 | 0012 1738 2987 4486 5683 7333 8682 |
| 0338 1506 3360 4370 6213 7553 9540 | 0046 1756 3058 4680 5847 7436 8687 |
| 0350 1597 3362 4413 6267 7692 9545 | 0077 1789 3303 4690 5875 7494 8724 |
| 0476 1812 3487 4790 6438 7912 9557 | 0207 1873 3500 4742 5959 7495 8795 |
| 0519 1831 3500 4941 6456 7971 9611 | 0637 1903 3601 4790 6035 7622 9061 |
| 0596 1912 3731 5172 6495 8181 9621 | 0822 1981 3608 4920 6046 7653 9081 |
| 0621 1954 3830 5219 6502 8446 9744 | 0939 2083 3616 4997 6089 7980 9238 |
| 0751 1990 3917 5271 6540 8514 9976 | 1067 2111 3621 5078 6107 8002 9357 |
| 0834 2032 4026 5550 6757 8905 9983 | 1068 2284 3782 5149 6123 8041 9546 |
| 0882 2087 4059 5567 6854 8979 | 1103 2353 3903 5477 6430 8186 |
| 1010 2101 4154 5730 6899 9125 | 1264 2450 4134 5516 6549 8196 |
| 1186 2276 4176 5790 7053 9206 | 1484 2575 4262 5531 6591 8290 |
| 1222 2547 4231 5866 7059 9273 | 1678 2604 4290 5544 6703 8365 |
| 1317 2657 4326 5889 7289 9303 | 1708 2766 4420 5592 6939 8533 |

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:01/11/23

| DAY - THANGAM SERIES Dr No:211 | DAY - VAIRAM SERIES Dr No:70 |
|---|---|
| 1st Prize Rs.100000/- 555234 | 1st Prize Rs.50000/- 371716 |
| 2nd Prize Rs.7000/- 52359 | 2nd Prize Rs.7000/- 84854 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07754 16731 36994 37678 46629 | 05073 06741 17002 24762 44022 |
| 53042 62713 67533 72709 77915 | 80565 83657 87514 96413 98247 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1918 2149 3701 6384 6562 7042 7642 | 1749 2960 3212 5459 6857 7257 7926 |
| 9654 9759 9918 | 8420 8658 9170 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0085 0458 1545 2803 7213 7956 8086 | 0317 2626 2794 5706 5718 7027 7600 |
| 8603 9581 9664 | 7968 8076 8436 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0140 1087 2674 3984 5603 7381 9479 | 0044 2414 3641 5585 6782 7990 9191 |
| 0205 1243 2767 4092 5738 7451 9504 | 0807 2423 3766 5608 6909 8006 9270 |
| 0253 1358 2778 4150 5749 7485 9509 | 0866 2487 3912 5623 6943 8078 9279 |
| 0301 1468 2878 4571 5917 7681 9522 | 1142 2499 4005 5704 7023 8278 9364 |
| 0389 1500 2940 4618 5922 7712 9657 | 1150 2601 4114 5816 7223 8316 9378 |
| 0490 1520 3095 4649 6037 7887 9660 | 1160 2651 4187 5937 7236 8343 9424 |
| 0556 1571 3212 4829 6172 8416 9679 | 1222 2706 4440 6004 7304 8359 9572 |
| 0615 1728 3262 4988 6316 8538 9800 | 1226 2841 4472 6016 7319 8366 9643 |
| 0709 1831 3297 5023 6498 8662 9861 | 1446 2987 4632 6196 7560 8582 9939 |
| 0741 1851 3299 5053 6601 8706 9898 | 1633 3123 4798 6234 7592 8831 9992 |
| 0744 1909 3336 5162 6636 8798 | 1715 3133 4836 6307 7723 8947 |
| 0790 1931 3521 5225 6720 9072 | 1881 3224 4871 6494 7737 9083 |
| 0836 2036 3659 5302 6931 9395 | 2152 3355 5297 6502 7738 9093 |
| 0856 2050 3782 5358 6993 9407 | 2164 3368 5475 6596 7741 9128 |
| 1016 2317 3849 5563 7173 9462 | 2357 3381 5555 6671 7742 9157 |

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:01/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:211 | DAY - MANI SERIES Dr No:70 |
|---|---|
| 1st Prize Rs.50000/- 944333 | 1st Prize Rs.50000/- 347982 |
| 2nd Prize Rs.7000/- 39873 | 2nd Prize Rs.7000/- 67234 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25216 34574 45374 45403 49403 | 12438 21573 28207 30550 39581 |
| 73318 90729 91664 93064 97118 | 42340 49076 58648 62776 85942 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1062 2303 2974 5614 5631 5893 6172 | 0689 1118 1809 2962 3414 4690 6349 |
| 6822 7370 8115 | 6556 6916 7342 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0263 0755 1445 1806 4267 4918 5134 | 0582 2237 3227 3772 4230 5162 6987 |
| 6165 6874 7757 | 7541 9700 9876 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0277 1405 2675 3564 5058 7098 9279 | 0010 1239 3027 4641 6505 7950 9390 |
| 0431 1480 2682 3872 5283 7129 9292 | 0087 1371 3231 4723 6596 8150 9495 |
| 0465 1523 2727 3873 5289 7215 9313 | 0199 1482 3487 4779 6629 8181 9798 |
| 0505 1625 2783 3898 5494 7281 9315 | 0277 1500 3575 4942 6861 8572 9805 |
| 0584 1818 2893 3934 5542 7531 9349 | 0291 1673 3765 5056 6914 8599 9829 |
| 0594 1903 2963 3986 5551 7613 9466 | 0315 1675 3790 5411 6921 8632 9843 |
| 0642 1990 2966 4018 5572 7896 9478 | 0411 1704 3812 5514 6937 8678 9865 |
| 0668 2037 2968 4239 5770 8077 9814 | 0447 1943 3834 5516 7147 8736 9918 |
| 0787 2117 3134 4276 5785 8138 9844 | 0463 2064 3932 5566 7335 8761 9924 |
| 1034 2149 3188 4378 5809 8452 9957 | 0598 2284 4078 5696 7408 8781 9954 |
| 1061 2318 3248 4477 5964 8513 | 0677 2380 4080 5769 7596 8789 |
| 1067 2402 3312 4480 5998 8557 | 0678 2454 4340 6044 7762 8864 |
| 1138 2544 3329 4634 6098 9105 | 0796 2697 4412 6084 7900 8975 |
| 1193 2587 3340 4866 6232 9107 | 0877 2797 4597 6333 7913 9200 |
| 1233 2649 3440 4905 6254 9135 | 0972 2825 4615 6499 7914 9255 |

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:01/11/23

| DAY - KUMARAN SERIES Dr No:211 | DAY - VISHNU SERIES Dr No:211 |
|---|---|
| 1st Prize Rs.50000/- 624327 | 1st Prize Rs.50000/- 236308 |
| 2nd Prize Rs.7000/- 33116 | 2nd Prize Rs.7000/- 46740 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02570 03568 38908 39090 69669 | 09064 20789 46115 49720 62270 |
| 75460 80197 83062 84796 94242 | 70735 74464 75903 76291 85801 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1207 1947 3543 4662 5550 5964 6179 | 1039 1705 4350 5745 6120 6307 6520 |
| 6690 6939 8091 | 7374 7931 8615 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1105 1226 1232 2646 3428 3472 5413 | 1419 1420 3749 6202 6850 6972 7913 |
| 9502 9599 9800 | 8868 8991 9113 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0160 1467 3529 4641 6448 7306 9392 | 0056 1618 3111 4597 6568 8030 9199 |
| 0184 1502 3573 4684 6498 7589 9395 | 0182 1681 3112 4681 6966 8086 9259 |
| 0204 1505 3660 4723 6550 7631 9402 | 0494 1712 3253 4744 6981 8151 9308 |
| 0292 1538 3691 4762 6615 7747 9414 | 0535 1834 3257 4983 7132 8272 9359 |
| 0577 1789 3766 4800 6636 7799 9465 | 0637 1992 3262 5052 7231 8331 9369 |
| 0585 1805 3781 4876 6655 7811 9545 | 0661 2058 3291 5616 7238 8519 9520 |
| 0593 1913 3810 5281 6673 7998 9657 | 0898 2144 3299 5673 7261 8521 9740 |
| 0708 2114 3952 5500 6686 8088 9716 | 1196 2183 3346 5836 7318 8605 9776 |
| 0892 2320 4010 5672 6727 8168 9792 | 1340 2210 3470 5845 7470 8637 9801 |
| 0997 2469 4024 5753 6771 8250 9811 | 1393 2257 3533 5953 7686 8777 9812 |
| 1009 2881 4048 5944 6786 8295 | 1411 2765 3591 6116 7755 8875 |
| 1076 2988 4241 5983 6816 8492 | 1437 2841 3677 6290 7785 8940 |
| 1263 3179 4366 6308 6988 8714 | 1546 2850 4281 6427 7861 9024 |
| 1275 3265 4474 6430 7008 9012 | 1582 2882 4384 6447 7999 9101 |
| 1327 3339 4612 6443 7200 9319 | 1593 3099 4446 6523 8019 9169 |

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:01/11/23

| SWARNALAXMI SERIES Dr No:211 | DAY - LION SERIES Dr No:70 |
|---|---|
| 1st Prize Rs.50000/- 948237 | 1st Prize Rs.50000/- 558885 |
| 2nd Prize Rs.7000/- 83157 | 2nd Prize Rs.7000/- 69669 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15605 26528 37702 48432 59112 | 14235 25431 36600 47247 47686 |
| 61225 61807 72648 83811 94319 | 58473 69458 71689 82321 93275 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0531 0600 1114 1770 2756 4275 8998 | 2322 2504 3408 3827 7929 7955 8866 |
| 9037 9082 9344 | 9285 9433 9683 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0969 2354 3753 3940 4251 5287 5642 | 0665 1404 2803 2829 4862 5077 6902 |
| 7461 8417 9708 | 6978 9284 9814 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1468 2964 4358 5724 7493 8518 | 0014 1575 2913 4228 5765 7229 8642 |
| 0116 1602 2996 4439 5751 7537 8572 | 0377 1761 3003 4237 5862 7374 8806 |
| 0137 1642 3081 4466 6127 7586 8831 | 0416 1777 3091 4608 5878 7572 8987 |
| 0182 1655 3201 4498 6183 7666 8855 | 0429 1824 3384 4611 5891 7606 9037 |
| 0269 1805 3229 4590 6232 7759 8987 | 0575 1849 3493 4622 6151 7610 9111 |
| 0305 1810 3278 4699 6312 7877 9060 | 0633 1869 3531 4638 6237 7840 9129 |
| 0351 1858 3316 4896 6471 7927 9164 | 0648 1917 3554 4648 6309 8055 9194 |
| 0384 1914 3318 4944 6511 8011 9433 | 0771 1924 3625 4977 6418 8094 9685 |
| 0464 2028 3366 5057 6567 8032 9516 | 0829 1929 3741 5025 6434 8109 9726 |
| 0692 2195 3750 5093 6569 8130 9877 | 0832 1941 3785 5262 6441 8162 9770 |
| 1012 2413 3946 5300 6644 8349 | 0857 2104 3850 5283 6541 8316 |
| 1055 2497 4214 5315 6716 8398 | 0938 2154 3931 5409 6818 8336 |
| 1129 2708 4225 5398 7003 8408 | 1092 2256 3943 5474 6884 8406 |
| 1227 2782 4280 5423 7170 8461 | 1150 2396 4121 5618 7036 8425 |
| 1313 2790 4285 5520 7395 8485 | 1226 2622 4125 5716 7093 8500 |




వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్, అచీవ్‌మెంట్ అవార్డుల గ్రహీతలతో గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్, వైఎస్ విజయమ్మ

## కళలకు పెద్దపీట

>>మన రంగస్థలానికి, మన అభ్యుదయవాదానికి, మన హేతువాదానికి, సాటి మనుషులకు చేస్తున్న సేవలకు ఇలా పలు రంగాల్లో విశిష్టసేవలందిస్తున్న గొప్ప వ్యక్తులకు ఈ ఏడాది మన వారసత్వానికి తమకు భుజాల మీద మోసిన వారు.వీరంతా మనజాతి సంపద,ఈ రోజు సమాజం ఇచ్చిన గుర్తింపు ఆధారంగా ఇచ్చిన గుర్తింపు ఆధారంగా వారంతా అవార్డులు అందుకుంటున్న వారేనన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్స వాల్లోభాగంగా బుధవారం స్థానిక ఎ1 కన్వెషన్ హాలులో వరుసగా మూడవ ఏడాది వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు (జీవనసాఫల్య), అచీవ్‌మెంట్ (సాఫల్య) అవార్డుల ప్రధానోత్స వకార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్‌తో కలిసి ఈ అవార్డులను సిఎం జగన్మోహనరెడ్డి ఆయా రంగాల్లో ప్రతిభావంతులకు అందజేసారు, వివిధ రంగాల్లో విశేష సేవలు చేసిన 27మందికి ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది.వారికి 23మందికి జీవనసాఫల్య అవార్డులను, మిగిలిన వారికి సాఫల్య పురస్కారాలను వీరిలో నలుగురికి సాఫల్య అవార్డులకు,23 మంది జీవన సాఫల్య అవార్డులకు ఎంపికయ్యారు. అన్ని రంగాల్లో లబ్ధప్రతిష్టుల వ్యక్తిగత అభ్యర్థన, జిల్లా కలెక్టర్లు నామినేషన్స్ చేసిన నామినేషన్స్ ద్వారా ఎంపిక చేసారు వ్యవసాయరంగంలో పంగి వినీత(సాఫల్య పురస్కారం) వైవి మల్లారెడ్డి అనంతపురంలు కళలు,సాంస్కృతిక రంగంలో శ్రీకాకుళంకు చెందిన రంగస్థల కళాకారుడు యడ్లగోపాలరావు, తిరుపతికి చెందిన కలంకారీ కళాకారుడు తలిసెట్టి మోహన్, బాపట్లకు చెందిన హారికథా కళాకారుడు కోట సచ్చిదానందశాస్త్రి, శ్రీకాకుళంకు చెందిన తప్పెటగుళ్ళు కళాకారుడు కోస సన్యాసి,కాకినాడు ఉప్పాడ హ్యాండ్‌లూమ్స్‌కు, కృష్ణా జిల్లాకు చెందిన ప్రఖ్యాత చిత్రకారుడు ఎస్వీ రామారావు, నేపధ్యగాయని రావు బాలసరస్వతి,ప్రకాశం జిల్లాకు చెందిన చిత్రకారుడు, రచయిత తల్లావర్జుల శివాజీ,అనంతపురానికి చెందిన చింగిచెర్ల కృష్ణారెడ్డి, ప్రకాశం జిల్లాకు చెందిన నాదస్వరం దంపతులు కలీసాహెబ్ మహబూబ్,షేక్ మహబూబ్ దంపతులకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి. తెలుగు భాష- సాహిత్యంలో ఖదీర్‌బాబు, మహెజబీన్‌లకు సాఫల్య,బేతవోలు రామబ్రహ్మం, నామిని సుబ్రహ్మణ్యనాయుడు, అట్టాడ అప్పలనాయుడులకు జీవన సాఫల్యపురస్కారాలు లభించాయి. క్రీడల్లో కరణం మల్లేశ్వరి, పుల్లెల గోపీచంద్‌లకు, వైద్యరంగంలో ఇండ్ల రామసుబ్బారెడ్డి (మానసిక వైద్యం) ఇసి వినయ్‌కుమార్‌రెడ్డి(ఇఎన్‌టీ)లకు. మీడియా రంగంలో గోవిందరాజు చక్రధర్, హెచ్చార్కే,సమాజసేవలో బెజవాడ విల్సన్, శ్యాంమోహన్, విజయవాడ నిర్మల హృదయభవన్, గోపరాజు సమరంలకు జీవన సాఫల్య అవార్డులు లభించాయి.

వీరందరికి అవార్డులను నవంబర్1న విజయవాడలో రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగాఅందజేసారు. జీవన సాఫల్య పురస్కారంగా అవార్డికి రూ.10లక్షలు, జ్ఞాపిక,ఇతరాలు సాఫ్యల పురస్కార గ్రహీతకు రూ.5లక్షల అవార్డు, జ్ఞాపిక ఇతరాలు అందజేస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాననీయ గవర్నర్,తన అమ్మ (శ్రీమతి వైఎస్ విజయమ్మ), ఎందరో మహానుభావుల మధ్య, సామాన్యులుగా ఉన్న అసామాన్యులు మధ్య సమయం గడుపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

ఎందరో మహానుభావులు అందరికి వందనాలంటూ సభికులకు సిఎం జగన్ అభినందనలను తెలిపారు. తన తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున, తెలుగు జాతి తరపున అందరికి వందనాలన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.దేశ అత్యున్నత అవార్డుల తరహాలోనే ఇకపై ఏటా జీవన సాఫల్య,సాఫల్య అవార్డులు ఇస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం ఏటా వివిధ రంగాల్లో గొప్పవారిని, మంచివారిని దేశంలోని అత్యున్నత అవార్డులైన పద్మశ్రీ, పద్మభూషణ్, భారతరత్న వంటి అవార్డులిచ్చి సత్కరిస్తుందన్నారు. మనందరి ప్రభుత్వం కూడా ఇటువంటి కార్యక్రమమే చేపట్టిందన్నారు. రాష్ట్రంలో జాతీయ స్థాయి అవార్డులు కూడా ఇస్తే బాగుంటుందని పలు సూచనలు ఇచ్చిన నేపథ్యంలో వైఎస్సార్ అవార్డులను నెలకొల్పడం జరిగిందన్నారు. డా. వైఎస్సార్ రాజశేఖరరెడ్డి నిండైన తెలుగుదనంతో కూడిన హుందాతో వ్యక్తిత్వమన్నారు. మహానేత, నాన్నగారు డాక్టర్ వైఎస్సార్ పేరు చెబితే అందరికి కొన్ని విషయాలు గుర్తుకు వస్తాయన్నారు.. నిండైన తెలుగుదనం తన పంచకట్టులో కనిపిస్తుందన్నారు. వ్యవసాయం మీద మమకారం తన ప్రతి అడుగులోను కనిపిస్తుందన్నారు.. గ్రామం, పల్లెల మీద పేదల అభిమానం కూడా తనను చూస్తూనే కనిపిస్తాయి. ప్రతి ఒక్కరిని పెద్ద చదువులు చదివించాలన్న తపన, ప్రతి ఒక్కరి ప్రాణాన్ని నిలబెట్టాలన్నారు. ఆరాటం ఇవన్నీ కూడా నాన్నని చూస్తేనే కనిపించే విషయాలన్నారు.ఆయన ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన మహామనిషి అన్నారు.మీ అందరి కుటుంబ సభ్యుడిగా, మీ వాడిగా తెలుగుజాతిలో మాణిక్యాలను, మకుటాలను, మహానుభావుల్ని ఈ రకంగా సత్కరించడాన్ని దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా మీ అందరికి మరొక్కసారి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను అని సిఎం వైఎస్ జగన్ తన ప్రసంగం ముగించారు. సిఎం జగన్ తల్లి,దివంగత వైఎస్సార్ సతీమణి వైఎస్ విజయమ్మ, మంత్రులు ఆర్కే రోజా,ఉషాశ్రీచరణ్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, రజత్‌భార్గవ్,రాష్ట్ర ప్రభుత్వ కమ్యూనికేషన్స్ సలహాదారులు జీవీడీ కృష్ణమోహన్,ఐఅండ్‌పీఆర్ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాజాలో బహుళజాతి దళాలు

>>ఆయన ఇజ్రాయెల్ రావడం ఇది రెండోసారి. గాజాలో పోరాటం ఉగ్రరూపం దాల్చింది. ఇజ్రాయెలీ దళాలకు,హమాస్ మిలిటెంట్లకు మధ్య తీవ్ర ఘర్షణ జరిగిన విషయం విదితమే. ఉత్తర గాజా సొరంగాలను సైన్యం ధ్వంసం చేసింది. దీంతో పాటు వైమానిక దాడులూ కొనసాగుతున్నాయి. భూతల దాడుల సందర్భంగా జరిగిన ఘర్షణలో ఇద్దరు ఇజ్రాయెల్ సైనికులు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. గడచిన 24 గంటల్లో 300 వైమానిక దాడులు జరిగాయి. గాజా నగర శివార్లలోని జబాలియాలో శరణార్థ శిబిరం ఉన్న అపార్ట్‌మెంటుపై బాంబుదాడి జరిగింది. ఈ ఘటనలో 50 మంది మరణించగా వందల మంది గాయపడ్డారు.

## క్షమాపణ చెప్పాలి

>> దంగా ఉందన్నారు. ఒక దొంగ వెళుతుంటే మిగిలిన దొంగలంతా ఆ దొంగ వెనకాల పడి వెళ్లినట్లుగా నిన్నటి దృశ్యాలు ఉన్నాయని డిప్యూటీ సిఎం కొట్టు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలుగుదేశం నాయకులకు ఎంతసేపు కేసులు నుంచి ఎలా బయటపడాలనే ఆలోచన తప్ప ప్రజల గురించి ఆలోచించే సమయం గానీ, స్వాతంత్ర్య సమరయోధులు, అమర జీవులు, త్యాగధనుల గురించి పట్టించుకునే తీరిక లేదని విమర్శించారు. తెలుగుజాతి ఉన్నంత కాలం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతి అజరామరంగా ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ ముప్పిడి సంతోష్‌కుమార్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, దృశ్య కళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, ఏఎంసి డైరెక్టర్లు గార్లపాటి వీరకుమార్, నున్న శ్రీనాగలక్ష్మి, తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి చెన్నా నాగేంద్రరావు, ప్రధాన కార్యదర్శి మండా బ్రహ్మాజీ, కోశాధికారి నున్న బాలత్రిపుర సుందరరావు, ఏకాంబరేశ్వరరావు, పులవర్తి నరసింహారావు, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు ఆలపాటి అచ్యుతలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పొన్నగంటి స్వర్ణకాంతి తదితరులు పాల్గొన్నారు.

## వణుకు మొదలు

>> స్సార్సీ నేతలు ఎందుకు వణుకుతున్నారని అన్నారు.. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి 52 రోజులు జైల్లో నిర్బంధించారని, బెయిల్ రాకుండా అనేక కుట్రలు చేశారని విమర్శించారు.. స్కిల్ కేసులో చంద్రబాబును అరస్టు చేసి ఇన్ని రోజులైనా ఒక్క ఆధారం సేకరించలేకపోయారని అన్నారు.. ఇపుడు మద్యంలో అక్రమాలంటూ చంద్రబాబుపై మరో అక్రమ కేసు పెట్టారన్నారు.. ప్రజా బలం ఉన్న నాయకుడు చంద్రబాబు అని, ఎన్ని కేసులు పెట్టినా టిడిపి జెండా దారంలోని నూలుపోగును కూడ పీకలేరన్నారు. మరో 5నెలల తర్వాత వైఎస్సార్సీ నేతల్ని ప్రజలు రాష్ట్రంనుంచి తరిమి కొట్టడం ఖాయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో బాబు

>> కారు. టిడిపి నాయకులు,ఐటీ ఉద్యోగులు భారీగా తరలివచ్చారు. జై బాబు,జైజై చంద్రబాబు అంటూ నినాదాలతో హోరెత్తించారు. నిజమైన లీడర్,లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన విజనరీ అంటూ విమానాశ్రయం ప్రాంతం దద్దరిల్లేలా నినాదాలుచేశారు. వుయ్ ఆర్ విత్ చంద్రబాబు, మేముసైతం బాబుకోసం, సైకో పోవాలి, సైకిల్‌రావాలిఅంటూ ఐటీఉద్యోగులు గర్జన చేశారు. భారీ ఎత్తున అభిమానులు, కార్యకర్తలు వెంట రాగా బేగంపేట ఏయిర్ పోర్టు నుంచి కార్లు,బైకులు వాహనాల శ్రేణుల మధ్య ఊరేగింపుగా జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి చేరుకున్నారు.

## కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తే.. జైలు నుంచే పరిపాలన : సౌరభ్ భరద్వాజ్

**న్యూఢిల్లీ,నవంబర్1:** ఢిల్లీ మద్యాం కుంభకోణం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఈడి అరెస్ట్ చేస్తే. ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం జైలునుంచే పని చేస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు.కేజ్రీవాల్‌నుఅరెస్ట్ చేస్తారన్న వార్తల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నవంబర్ 2న ఈడీ అధికారుల కేజ్రీఆల్‌ని అరెస్ట్ చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా విచారణ కోసంరేపు ఉదయం రావాలని ఈడీ అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం అరెస్టు చేసే అవకాశం ఉందని అప్ మంగళవారం ఆందోళన వ్యక్తం చేసింది. మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ , మరో ఇద్దరు సీనియర్ నేతలు ఇప్పటికే జైలులోఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళితే పార్టీ వ్యూవహం ఏంటంటే ప్రశ్నకు స్పందించిన భరద్వాజ్ అంతర్గతంగా చర్చించి నేతలు భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తారని చెప్పారు. పార్టీ నేతలంతా జైలులో ఉంటే, అప్పుడు, ప్రభుత్వం పార్టీ జైలునుంచి పనిచేస్తాయి. బిజెఇ కోరుకుంటోంది అదే. ఉచిత విద్య, ఉచిత నీరు, ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్‌లు నిలిపివేయాలని వారు కోరుకుంటూన్నరు. అయితే అరవింద్ కేజ్రీవాల్ ఎట్టిపరిస్థితుల్లో బిజెపి కుట్రలు సాగనివ్వరు. బీజేపీకు ఎవరు అడ్డంగాఉన్న వాళ్లను ఏదో విధంగా జైలుకు పంపుతారు. ఢిల్లీ విద్యాశాఖమంత్రి అతిషి మాట్లాడుతూ బిజెపి కూటమి నేతల అరెస్టులే టార్గెట్‌గాపనిచేస్తోంది. జార్ఖండ్ ముఖ్య మంత్రి హేమంత్ సోరెన్ ఓడించలేకపోయారు కాబట్టి వారు ఆయన్ను తరువాతి టార్గెట్ చేస్తారు. తదనంతరం కేరళ సిఎం పినరాయి విజయన్, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేస్తారు అని ఆరోపించారు. ఢిల్లీ మద్యపానం కేసుకు సంబంధించి ఏప్రిల్ 16 కేజ్రీవాల్‌ను సీబీఐ ప్రశ్నించింది. అప్పటి నుంచి అప్పటినుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న చాలామందినేతలు అరెస్టుఅయ్యారు

### వారం - వర్జ్యం

తేది : 02-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
పంచమి రా.9.52, మృగశిర ఉ.7.54,
వ.మ.1.28-3.10,
దు.ఉ.9.56-10.42
2) మ.2.31-3.17
శుభసమయం ఉ.5.30-5.50, స్వాతి కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి. వస్తు లాభం.

**వృషభం :** సంఘంలో గౌరవం లభిస్తుంది. పలుకుబడి పెరుగుతుంది. వాహన సౌఖ్యం.

**మిథునం :** కాంట్రాక్టులు దక్కుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** నూతన విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు

**తుల :** ముఖ్య నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు పొందుతారు. సభలలో పాల్గొంటారు.

**ధనుస్సు :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మకరం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తీరి ఊరట చెందుతారు. వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం :** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. రాజకీయ ప్రచారాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కేర్, హైదరాబాద్

# ఎందరో త్యాగాల ఫలితం ఎపి ఆవిర్భావం

## స్వాతంత్ర్యయోధులు, సాహితీవేత్తలకు పుట్టినిల్లు ఎపి: గవర్నర్ నజీర్


వైఎస్సార్ సాఫల్య అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న గవర్నర్ జస్టిస్ నజీర్

**విజయవాడ, నవంబరు1, ప్రభాతవార్త ప్రతినిధి:** త్యాగధనులు, స్వాతంత్ర్య సమరయోధులు, సాహిత్యవేత్తలు, కళాకారులకు ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అనేకమంది కళాకారులు ఉన్నారన్నారు. ఎన్నో కళలు ఉన్నాయన్నారు. జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు తదితరుల త్యాగాలు మరువలేని వన్నారు. మధురమైన తెలుగు భాష కలిగిన ఆంధ్రప్రదేశ్ ప్రజల సంస్కృతి, సంప్రదాయం ఎంతో విశిష్టత కలిగినవన్నారు. వైఎస్సార్ జీవన సాఫల్య, వైఎస్సార్ సాఫల్య అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ఎల్లలు దాటాయన్నారు. ఆయా శతాబ్దాల్లో తెలుగు రాజులు సాగించిన వీరోచిత పాలన, పరాయిదేశాల వారిని ఎదుర్కొన్న ఘటనలు మరువలేనివన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేసారన్నారు.

వారి త్యాగాలకు తగినట్లుగా, వారు ఆశించిన రీతిగా ప్రభుత్వం రాష్ట్రాభ్యున్నతికి కృషి జరుగుతుందన్నారు. రాష్ట్రావతరణకు సుదీర్ఘకాలం అమరణ దీక్షను చేసి అశువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అమరత్వం స్ఫూర్తిదాయమన్నారు. వైద్య వృత్తిని చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విశేష కృషిచేసారన్నారు. ఆయన వ్యవసాయం, విద్యారంగాల అభ్యున్నతికి చేపట్టి అమలుచేసిన కార్యచరణ ఎన్నటికి మరువలేనిదన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అత్యవసరవైద్యసేవల కార్యక్రమం మరువలేనివన్నారు. ఆయన జలయజ్ఞం కార్యక్రమంద్వారా సాగునీటి వనరుల ఏర్పాటుకు అంకితభావంతో కృషి చేసారన్నారు. ఆయన పేరిట వివిధ రంగాల్లో అసమాన సేవలు అందించిన వారికి పురస్కారాలను, నగదు బహుమతిని అందించడం అభినందనీయమన్నారు. ఈ అవార్డులు అందుకున్న వారందరికి అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఆయా రంగాల్లో ఎంతో కాలం నుంచి గుర్తింపు పొందని వివిధ రంగాలకు చెందిన విశిష్ట వ్యక్తులను ప్రభుత్వం ఇప్పుడు గుర్తించడం అభినందనీయమన్నారు.

రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ వేదికపై నుంచి వైఎస్సార్ జీవన సాఫల్య, సాఫల్య అవార్డులను పొందిన వారికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అవా ర్డులను అందజేసారు. రాష్ట్రంలో విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల్లో అనేక సంస్కరణలను చేపట్టినట్లు తెలిపారు, రాష్ట్రంలో పాలనా సౌలభ్యంకోసం 26 జిల్లాలు చేసామన్నారు. 76 రెవెన్యూడివిజన్‌లు 108 పోలీస్ సబ్‌డివిజన్లు ఏర్పాటు చేసారు. గవర్నర్ ప్రసంగానికి ముందు సభావేదికపై నున్న అమరజీవులు పొట్టి శ్రీరాములు, వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు. రాజ్‌భవన్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ కార్యక్రమాల్లోను గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాముల చిత్రపటానికి నివాళిని అర్పించారు.

# తిరుమల సమాచారం



## తాతయ్యగుంట గంగమ్మకు పురందేశ్వరి సారె

**తిరుపతి,నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి బుధవారం ఉదయం తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు సారేను సమర్పించారు. లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమితులైనఆమె తొలిసారిగా బుధవారం తిరుపతికి చేరుకున్నారు.

తిరుపతి పుణ్యక్షేత్ర నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు పసుపు, కుంకుమ, పట్టుచీర, పూలు, పండ్లు, గాజులు తీసుకుని సారేను భక్తితో తలపై పెట్టుకుని ఆలయం వద్దకు విచ్చేశారు. బిజెపి తిరుపతి జిల్లా నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, పొనగంటి భాస్కర్, తొండమ నాటి సుబ్రమణ్యంరెడ్డి , ఆలయ వర్గాలు స్వాగతం పలికాయి. అనంతరం సారేనె తలపై పెట్టుకుని గంగమ్మ ఆలయంలోనికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. ఆలయ వర్గాలు గంగమ్మదర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సిఐడి చీఫ్, ఎజిపై హైకోర్టులో పిటిషన్

### విచారణ వచ్చే వారానికి వాయిదా



**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సిఐడి చీఫ్ సంజయ్, అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డిపై చర్యలకు ఆదేశించాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. స్కిల్ స్కామ్ కేసు దర్యాప్తులో ఉండగా ప్రెస్‌మీట్లు పెట్టారంటూ తెలుగుదేశం సానుభూతి పరునిగా ఉన్న ఒక స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు సత్యనారాయణ ఎపి హైకోర్టులో పిటిషన్ వేసారు. ప్రెస్‌మీట్లు పేరుతో ప్రజాధనం దుర్వినియోగంచేసారని ఆయన తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. ఆర్టీఐ ద్వారా వివరాలు అడిగినా ఇవ్వట్లేదని తెలిపారు. కోర్టు అనుమతితో మరో సారి ఆర్టీఐ ద్వారా వివరాలు అడగాలని, ప్రజాధనం ఎంతవృధా అయిందో తెలపాలని హైకోర్టు ఆదేశించింది. అనంతర తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం వచ్చే వారానికి వాయిదా వేసింది. చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో చోటు చేసుకున్న పరిణామాలపై సిఐడి చీఫ్ సంజయ్, ఎజి పొన్నవోలు సుధాకరరెడ్డి జాతీయ మీడియాకు ఢిల్లీలో ప్రెస్‌మీట్ పెట్టి వివరించారు. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ అంశంపై సిఐడి ఎపి హైకోర్టులో కౌంటరు దాఖలు చేయాల్సి వుందని సమాచారం!

## చాలా సంతోషంగా ఉంది

### - రాఘవేంద్రరావు ట్వీట్

**అమరావతి, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** కొన్ని కోట్ల మంది గుడ్ విషెస్, ప్రేయర్స్‌తో బయటకు వచ్చినందుకు సంతోషంగాఉందంటూ ప్రముఖ సినీ దర్శకుడు కె.రాఘవేంద్రరావు టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నుద్దేశించి బుధవారం ట్వీట్ చేశారు. భగవంతుడు మీకు మంచి ఆరోగ్యం, ఆయుష్షు ఇవ్వాలని కోరుకుంటూ నూతన ఉత్సాహంతో మీతో కలిసి అడుగు ముందుకు వేయటానికి సిద్ధంగా ఉన్నామంటూ రాఘవేంద్రరావు ట్వీట్ చేసిన పోస్టులో పేర్కొన్నారు.

## పద్మావతి అమ్మవారికి మంత్రి చెల్లుబోయిన తులాభారం



**తిరుపతి, నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికి బుధవారం సాయంత్రం రాష్ట్ర సమాచార పౌరసంబంధాల, వెనుకబడిన తరగతుల శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తులాభారం మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం తిరుచానూరుకు చేరుకున్న మంత్రి అమ్మవారి ఆలయం వద్ద టిటిడి ఆలయ ఎఇఒ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తులాభారం మొక్కులు తీర్చుకున్నారు. మంత్రితో బాటు తిరుపతి జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి కృష్ణయ్యఉన్నారు. అనంతరం తిరుమలకు వెళ్లారు.

## పురాతన మండపాలను తొలగిస్తే ఊరుకోం

### పురావస్తుశాఖ అనుమతి తప్పదంటున్న పురందేశ్వరి

**తిరుపతి, నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కొన్నివందల సంవత్సరాలనాటి పురాతన మండపాలను ఇష్టానుసారంగా తొలగిస్తోందని, పురావస్తుశాఖ అనుమతిలేకుండా తొలగించడం మంచిదికాదని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ధ్వజమెత్తారు. ఇప్పటికే టిటిడి పురాతన నిర్మాణాలను తొలగించిందని మండిపడ్డారు. గతంలో తిరుమలలోని పార్వేటి మండపాన్ని తొలగించి యధావిధిగా నిర్మిస్తామని చెప్పారని, ఆ తరువాత ఇష్టానుసారంగా నిర్మించారని విమర్శించారు.

ఇప్పుడు అలిపిరిలో మండపాన్ని తొలగిస్తామని చెబుతున్నారని, 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న మంటపాలను తొలగించాలంటే కేంద్రపురావస్తుశాఖ అనుమతి, పర్యవేక్షణ తప్పనిసరి అని చెప్పారు. అలిపిరి మంటపాన్ని 500 సంవత్సరాల క్రిందటే నిర్మించారని, దాన్ని ఏమిచేయాలన్నా పురావస్తు శాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే బిజెపి చూస్తూ ఊరుకోదని, ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు. బుధవారం ఉదయం రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలుగా తొలిసారి అలిపిరి వద్ద మండపాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అనంతరం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరయ్యారు.

## బెయిలు షరతుల ఉల్లంఘనపై రేపు హైకోర్టు తీర్పు

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు మధ్యంత బెయిల్ షరతులు ఉల్లంఘించారన్న అంశంపై సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ :హైకోర్టులో బుధవారం విచారణ ముగిసింది. నేడు ఈ అంశంపై వాదోపవాదాలు విన్న ఏపీ హైకోర్టు ఈ అంశంపై శుక్రవారం(ఈ నెల3న) తీర్పు వెలువరించనున్నట్లు తెలిపింది. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో హైకోర్టు విధించిన షరతులను అనుసరించి చంద్రబాబు మీడియాతో మాట్లాడటంపై సిఐడి హైకోర్టు న్యాయమూర్తి ఎదుట అభ్యంతరం తెలిపింది. ఇందుకు సంబంధించి సిఐడి న్యాయవాదులు కోర్టుకు వీడియో క్లిపింగ్‌లు అప్పగించారు. కోర్టు ఆర్డర్ ఉన్నా మీడియాతో మాట్లాడారని ధర్మాసనం దృష్టికి తీసుకుని వచ్చారు. ర్యాలీలు నిర్వహించవద్దని కోర్టు ఆదేశాలున్నా, రాజమహేంద్రవరం నుంచి 13గంటల పాటు ర్యాలీగా విజయవాడ వచ్చారని కోర్టుకు తెలిపారు. అయితే చంద్రబాబుకు మాట్లాడే పౌరహక్కు ఉందని ఆయన తరపు న్యాయవాదుల వాదించారు. సిఐడి చెబుతున్న షరతులు ఆయన హక్కులుగా హరించేవిగా ఉన్నాయన్నారు.

## బ్రహ్మోత్సవాల తరువాత రికార్డుస్థాయిలో హుండీ ఆదాయం

### నిన్న ఒక్కరోజే రూ.5.19 కోట్ల రాబడి

### అక్టోబరు నెల హుండీకి రూ.108.62కోట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలుజరిగినా ఆరోజులకంటేఅధికంగా మంగళవారం ఒక్కరోజు హుండీ ఆదాయం 5.19కోట్లు రూపాయలు లభించింది. బ్రహ్మోత్సవాలు జరిగిన సెప్టెంబరు 18నుండి 26వతేదీ వరకు, తిరిగి అక్టోబర్ 15నుండి 23వతేదీ వరకు కూడా రోజువారీగా ఇంత అధికమొత్తంలో హుండీ ఆదాయం 4కోట్లు రూపాయలు దాటలేదు. అక్టోబరు చివరిరోజు భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీ కానుకల లెక్కింపు 5.19కోట్లు రూపాయలు రికార్డు స్థాయిలో చేకూరింది. కాగా అక్టోబరు నెలలో 108.62 కోట్ల రూపాయలు హుండీ ద్వారా ఆదాయం లభించింది. నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగిన తొమ్మిదిరోజులు ఆదాయం 26.61కోట్లురూపాయలు లభించింది. ఇక అక్టోబరు నెలలో ప్రతిరోజూ సరాసరి 4కోట్లు రూపాయల వరకు హుండీకి ఆదాయం చేకూరగా 31వతేదీ రోజు 5.19కోట్లు రూపాయలు లభించడం విశేషం.

శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న సామాన్యభక్తుల సంఖ్యకు రెట్టింపుగా, స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డు సృష్టిస్తోంది. 2023నూతన సంవత్సరంలో టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం గడచిన ఆరునెలలుగా అత్యధికంగా రెట్టింపవుతోంది. కోట్లాది మంది హిందు భక్తులు దేశవిదేశాల్లో స్థిరపడి వున్నవాళ్లంతా ఏడుకొండలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని, కులదైవాన్ని దర్శించుకోవడం అర్థమవుతుంది. అక్టోబర్ నెలలో 21,12, 273మంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకోగా కానుకలద్వారా హుండీకి ఆదాయం 108.62కోట్లు రూపాయలు లభించడం ప్రత్యేకత. అక్టోబర్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలుపరిశీలిస్తే 31వతేదీ హుండీ ఆదాయం 5.19కోట్లు రూపాయలు, అక్టోబర్ 3వతేదీ హుండీ ద్వారా 4.77కోట్లు రూపాయలు, 1వతేదీ 4.67కోట్లు, 12న 4.28కోట్లు, 7న 4.80కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక మిగిలిన రోజుల్లో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయల వరకు ఆదాయం చేకూరింది.

## శివయ్య సన్నిధిలో సంకటహార చతుర్ధశి పూజలు

### అంజంజి వినాయకునికి హోమాలు, అభిషేకాలు


అంజంజి వినాయకుని ఆలయం వద్ద హోమాల్లో పాల్గొన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, నవంబరు 1 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒక్కొక్క దేవునికి ఒక్కొక్క రోజు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిమాన్వితుడైన అంజంజి వినాయకుని ఆలయం వద్ద ప్రతి నెల సంకటహార చతుర్ధశి పూజలసందర్భంగా ప్రత్యేకంగా హోమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆలయంలో 'సంకటహార చతుర్ధశి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ఎదురుగా భారీ ఎత్తున హోమాలు ఏర్పాటు చేసారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలో సంకట హార చతుర్ధశిపూజల్ని ఆలయంవరకు నిర్వహించే వారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత భక్తులమనోభావాలకు అనుగుణంగా పలు పూజలు, సేవలను ఆర్జిత సేవలకు ప్రకటించి భక్తులు పూజలు జరుపుకునే అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో ప్రతి నెల నిర్వహించే సంకటహార చతుర్ధశిని ఆర్జిత సేవగా ప్రకటించి భక్తులకు భాగస్వామ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంజంజివినాయక ఆలయం ప్రసిద్ది చెందినది. శ్రీకాళహస్తిని సుమారు 35 సంవత్సరాల పాటు పరిపాలించిన పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో మొదటి పూజలు నిర్వహించిన తరువాత ప్రచారం చేపట్టేవారు. ఈ నేపథ్యంలో ఈ ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం వచ్చింది. ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత సంకట హార చతుర్ధశి పూజలను ఆర్జిత సేవగానే కాకుండాభారీ ఎత్తున హోమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పూజల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తో పాటు సభ్యులు రమాప్రభ, శ్రీదేవి ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి, అర్చకులు గోవిందశర్మ, సురేష్‌శర్మ, భాస్కర్ ముదిరాజ్, వెంకటసుబ్బయ్య, ఆలయాధికారులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులతోనే గత ఎన్నికల్లో విజయంసాధించా

### మొక్కులు తీర్చుకునేందుకు స్వామివారి దర్శనం

### తెలంగాణ మాజీ స్పీకర్ పోచారం



**తిరుమల, నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతోనే గత ఎన్నికల్లో విజయం సాధించానని, మళ్లీ ఇప్పుడు ఎన్నికల్లో స్వామి వారి ఆశీస్సులకోసం వచ్చానని తెలంగాణా అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి విశ్వాసం వెలిబుచ్చారు. కుటుంబంతో కలసి మొక్కులు తీర్చుకోవడంతో ఆనందంగా ఉన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి మహిమాన్వితమైన దేవుడని, ఆయన అనుగ్రహం, కరుణాకటాక్షాలు ఉంటే ఎంతటి కష్టమైనా తొలగిపోతుందన్నారు. తరచుగా స్వామివారి దర్శనానికి వస్తుంటానని, ఇప్పుడు కూడా మొక్కులు తీర్చుకునేందుకు కుటుంబంతో వచ్చానని తెలిపారు. స్వామివారి చెంత రాజకీయాలు గురించి మాట్లాడబోనని పోచారం స్పష్టం చేశారు.

బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రేపు డయల్ యువర్ ఇఒ

**తిరుమల, నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, వసతి, తదితర వాటిపై కలిగిన అనుభవాలు, మెరుగు పరచాల్సిన అంశంపై సూచనలు చేసేందుకు నిర్వహించే "డయల్ యువర్‌ఇఒ"కార్యక్రమం శుక్రవారం 3వతేదీ ఉదయం జరగనుంది.

## మద్యం సొమ్ము ఖజానాకా! తాడేపల్లికా?

### టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిమాండ్



**అమరావతి, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి కుట్రతో, కక్షసాధింపుతో చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారని, ఆ కేసుని నిరూపించలేక, ఇటుప్రజల్లో, అటు న్యాయస్థానంలో తీవ్రంగా అవమానపడ్డారని టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశిరావు పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై బయటకు వస్తారని ముందే పసిగట్టిన జగన్, టిడిపి అధినేతపై మొన్నటికి మొన్న హడావుడిగా మరో తప్పుడు కేసు నమోదుచేశారని ఆయన పేర్కొన్నారు.

బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఎమ్మెల్యే సాంబశివరావు మీడియాతో మాట్లాడారు.. రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మిస్తూ వైఎస్సార్సీ నేతలు, మంత్రులతో మద్యం వ్యాపారం చేయిస్తూ, ఆడబిడ్డల మానప్రాణాలను తన మద్యం మాఫియాతో బలిచేస్తున్న జగన్‌రెడ్డి సిగ్గులేకుండా చంద్రబాబుపై తాజా మద్యం కేసు పెట్టించారన్నారు.. జగన్ ఏరికోరి తెలంగాణ బ్యాచ్‌కుచెందిన ఐఆర్‌టిఎస్ అధికారి వాసుదేవ రెడ్డిని ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ ఎండిగా, డిస్టిలరీస్, కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది చంద్రబాబుపై కేసుపెట్టటానికే అని విమర్శించారు. చంద్రబాబును ఏదోవిధంగా పలుచన చేయాలనే వాసుదేవరెడ్డి స్టేట్‌మెంట్ ఆధారంగా జగన్‌రెడ్డి టిడిపి అధినేతపై తప్పుడు కేసుపెట్టించారని దుయ్యబట్టారు.. మద్యాన్ని రాష్ట్రంలో లేకుండా చేస్తామని ఎన్నికల ముందు చెప్పిన జగన్‌రెడ్డి నేడు అదే మద్యంపైవచ్చే ఆదాయంతో ప్రభుత్వాన్ని నడిపే దుస్థితికి వచ్చారన్నారు. అలాంటి వ్యక్తి మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పుచేశారని చెప్పటం వాసుదేవరెడ్డి లాంటి తప్పుడు వ్యక్తి మాటల ఆధారంగా చంద్రబాబుపై కేసుపెట్టటం నిజంగా హాస్యాస్పదం అన్నారు.

నాలుగేళ్లలో కల్తీమద్యం అమ్మకాలతో రూ.24వేల కోట్లను దిగమింగిన జగన్‌రెడ్డి నేడు మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పుచేశారని అనటం సిగ్గుచేటన్నారు. టిడిపి ప్రభుత్వంలో అమలైన మద్యం పాలసీ అటు ప్రభుత్వానికి, ఇటు వినియోగదారులకు మేలుచేసిందే తప్ప ఎక్కడా అవకతవకలకు అవకాశమివ్వలేదన్నారు.

కాగా నేడు మద్యం అమ్మకాలపై వచ్చే సొమ్ములో ఖజానాకు చేరుతున్నది ఎంతో, తాడేపల్లికి చేరుతున్న ఎంతోతేలాలంటే తక్షణమే జగన్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో సంప్రదించి సిబిఐ విచారణ కోరాలని ఎమ్మెల్యే సాంబశివరావు డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండర్-కం-వేలం ప్రకటన
నెం. 11/TO/2023-24 తేది: 28.10.2023
పనిపేరు: రాజమహేంద్రవరం (R&B) డివిజన్ ప్రాంగణంలోని LMV జీప్-AP37E4300 నిరుపయోగ వాహనం ఎక్కడ ఉన్నదో అలా విధంగా టెండర్-కం-వేలం నిర్వహణ. టెండర్ షెడ్యూల్స్ జారీ తేదీ మరియు స్వీకరణ : 04.11.2023 నుండి ఉ.10.30గం. నుండి 22.11.2023 మ.12.00గం. తదుపరి వివరాలు దిగువ సంతకందారుని నుండి పొందవచ్చును. ఫోన్ నం. 9676912928.
సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), రాజమహేంద్రవరం.
DIPR.No. 11456/CL/Advt/1/1/2022-23 తేదీ: 01.11.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
సంఖ్య:196/2022-టి.ఒ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేదీ:27.10.2023
తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం తూర్పుగోదావరి డివిజను పరిధిలో గల ప్రభుత్వ కలప డిపో, రాజమహేంద్రవరం నందు 2023-24 సం॥నకు సంబంధించిన పనులను ది.01.11.2023 నుండి 31.03.2024 వరకు చేయుటకు ఇ-టెండర్లు కోరబడుచున్నవి. పనుల విలువ: రూ.3,26,617/-. టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 03.11.2023, ఉ.10గం. నుండి. ఇతర వివరాలను https://tender.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్: 08832462120.
సం/-. జిల్లా అటవీశాఖాధికారి, తూర్పుగోదావరి డివిజను, రాజమహేంద్రవరం.
DIPR.No.11466/CL/Advt/1/1/2022-23 తేదీ: 01.11.2023

వార్త

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.

- థామస్ కార్లైల్

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ధైర్యాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా,మరెన్నిఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బనైనా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే మానవజీవన పోరాటంలో విశ్వాసం అనేది ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతిని దేశంలో అన్నంపెట్టే రైతన్నలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ఒకరు కాదు, ఇద్దరు కాదు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఆత్మాహుతులైపోతున్నారు. ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడం లేదు. రైతుల సంక్షేమమే పాలకుల ధ్యేయమని ఎంతగా చెప్తున్నా, మరెన్ని కార్యక్రమాలు చేపడుతున్నా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు కొంతవరకు ఊరట కలిగించినా కరెంటుకష్టాలు దాదాపు తొలగించినా ఇవేమీ రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతున్నాయి. అంతకుముందు కూడా రైతులకు సంబంధించి ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పరికరాలు,తదితర ముడిపదార్థాలు సబ్సిడీ రేట్లకు అందించే కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. స్ప్రింకర్లు, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాల కింద వందల, వేల కోట్లల్లో సబ్సిడీ ఇచ్చారు. అయినా రైతు ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింత దిగజారిపోతున్నది. రోజురోజుకు రైతులు అప్పుల సుడిగుండంలో దిగబడిపోతున్నారు. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు వ్యవసాయంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. మానవ ప్రేరేపిత చర్యల వల్ల పర్యావరణ విధ్వంసం చోటుచేసుకోవడంతో ఆ పరిణామాలు మానవాళిపై పడుతున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ రంగం కోలుకోలేకుండాపోతున్నది. ఈ యేడాది నాలుగు నెలలు వర్షాలు పడితే కుండపోత, కుంభవృష్టి, లేదంటే అనావృష్టి అన్నట్లుగా సాగింది. అదనులో పడాల్సిన వర్షాలు కురియకపోవడంతో రైతులుపడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. తెలంగాణ రాష్ట్రంలో జూన్ నుంచి సెప్టెంబరు వరకు 734 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, పదిశాతం అధికంగానే కురిసినా ఎనిమిది జిల్లాల్లో లోటు వర్షపాతమే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ముఖ్యంగా ఈ యేడాది సముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకున్న క్రమంలో నైరుతి రుతుపవనాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేశారు. అసలు నైరుతిరుతుపవనాలు రావడమే ఆలస్యమైందని చెప్పొచ్చు. జూన్ మొదటివారం వరకు రావాల్సిన నైరుతిరుతుపవనాలు మూడోవారానికి కాని విస్తరించలేదు. ఇక జులైలో గోదావరి పరివాహక ప్రాంతంలో భారీగా వర్షాలు ముంచెత్తాయి. చెరువులు, కుంటలు, మధ్యతరహా ప్రాజెక్టులన్నీ నీటితో కళకళలాడాయి. ఇంకొకవైపు కృష్ణాపరివాహక ప్రాంతంలో వానలు లేక వెలవెలపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో కరవు పరిస్థితులు నెలకొన్నట్టు వార్తలు అందుతున్నాయి. ఏదిఏమైనా ప్రభుత్వ విధానాల ఆచరణలో జరుగుతున్న అవకతవకలకు ప్రకృతి సహకరించకపోవడంతో రైతుల బతుకులు ఛిద్రమవుతున్నాయనేది కాదనలేని వాస్తవం. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా గిట్టుబాటు కావడం లేదు. పెరిగిన పెట్టుబడి ధరలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు పొంతన లేకుండాపోతున్నది. ఈ యేడాది ఖర్చులు మరింతగా పెరిగిపోయాయి. కూలీల రేట్లు, ఎరువుల ధరలు అందుకోలేనంతగా పెరిగాయి. దీంతో నష్టాలుభరించ చలేక రైతుల్లో నిరాశానిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. ఈ కనీస మద్దతు ధర ఏ ప్రాతిపదికపై నిర్ణయిస్తారో ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకానీ నిగూఢ రహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధరను నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయ ఉత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్ సింగ్ కమిటీ అధికా రికంగా ప్రకటించింది. పూర్వాపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫార్సు మేరకు వ్యవసాయ ఉత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అను గుణంగా డాక్టర్ సేన్ కమిటీ సూచనల మేరకు 'వ్యవసాయ ఉత్పత్తుల వ్యయాల ధరల కమిషన్' ను ఏర్పాటు చేశారు. మద్దతు ధరను నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే. ఏదిఏమైనా ఈ విధానం అమలులో ఉన్న లోపాల కారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. ఒకపక్క అభివృద్ధిచెందిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు లెక్కకు మించిన ప్రోత్సాహకాలతో ఆయా దేశాల రైతులు ఉత్పత్తుల్లో మునిగి తేలుతుంటే మన దేశంలో ప్రోత్సాహకాల కొరత, కాలం చెల్లిన వంగడాలు, పాత పద్ధతులతో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.



సత్యసాయి బాబా

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

# ఎన్నికలపై ప్రజల ధోరణిలో మార్పురావాలి

**ఎన్నికల ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలైనా సక్రమంగా విజయవంతంగా పనిచేయాలంటే దేశంలో స్థిరమైన పౌరసమాజం ఒక అంకుశం మాదిరిగా నిరంతరం పని చేయవలసి ఉంది. కానీ ఇప్పటికే ఏర్పడి, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పౌరసమాజ వ్యవస్థ కార్యకలాపాలు అటు ప్రభుత్వానికి, ఇటు దేశ పౌరులకూ దిక్సూచిగా పనిచేయడానికి వీలైన వాతావరణం ప్రస్తుత పాలనా వ్యవస్థలో మృగ్యమైపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, పౌరహక్కుల రక్షణ కోసం రాజ్యాంగం లిఖితపూర్వకంగా హామీపడింది.**



డా.జి.వి. వెన్నెల

ప్రజలు అందించిన అధికారాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటూ ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే వారి పక్షాన గొంతెత్తాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉంది.పౌరసమాజం అంటే ప్రజలే. స్వాతంత్ర్యం ముందు నుంచీ పౌర సమాజం తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ప్రజలందరూ మెరుగైన పౌర సమాజం ధ్యేయంగా ప్రగతిశీలవైపు మళ్లేలా చేయడం ప్రధాన లక్ష్యంగా పౌర సమాజం పనిచేయాలి. రాజ్యాంగం పౌరులందరికీ కల్పించిన మానవ హక్కులు పని హక్కు, జీవించేహక్కు వంటి వాటి విషయంలో ప్రభుత్వాలు ఉల్లంఘనలకు పాల్పడకుండా చూసే వ్యవస్థ పౌరసమాజం, బడుగు, బలహీనవర్గాల ప్రయోజనాలు వెన్నుదన్నుగా నిలవడం, దగాపడిన ప్రజలకు అండగా ఉండటం, వీరి హక్కులను కాపాడడం కూడా పౌరసమాజం లక్ష్యంగా ఉంటుంది. ప్రగతిశీల సమాజం కోసం ప్రజా సంఘాలు, భావ సారూప్యత కలిగిన పౌర సంఘాలు భుజం, భుజం కలిపి నడవాలి. పౌర సమాజంలో అన్నివర్గాల ప్రజలు చెరోవైపు నిలుస్తున్నారు. అధికారంలోని వారు హక్కులను కాలరాయడం, పత్రికా స్వేచ్ఛపై దాడిచేసి భావస్వేచ్ఛను బజారుకీడుస్తున్నాయి. ప్రభుత్వం దాడి కన్నా ప్రమాదకరమైన ధోరణి పెట్టుబడిదారీ వ్యవస్థకు పొంచి ఉన్నది. అదే పౌర సమాజాన్ని శాసిస్తోంది. మెజారిటీ ప్రజల భావాలను, మైనారిటీగా ఉన్న పెట్టుబడిదారులు శాసించే స్థాయికి చేరింది. దేశంలో ఎదుగుతున్న పౌర సమాజాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలూ, వ్యూహాలూ శరవేగంగా అమలులోకి వస్తున్నాయన్న గుర్తింపు నేటి అవసరం. ప్రజా బాహుళ్యానికి చెందిన సర్వ విభాగాలను ఈ స్పృహ ఆచరించవలసిన సమయమిది. అసలు పౌర సమాజం నిరంతరం జాగరూకమై ఉండవలసిన అవసరం ఉంది. ప్రజలు ప్రశ్నించే అవకాశాన్ని ఇవ్వకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారంగానే ఉద్యమకారులపై కేసులు బనాయించి ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నది. ప్రభుత్వం చెబుతున్నదే అభివృద్ధి అని, కాదని ధిక్కరిస్తే ఆగ్రహానికి గురి కావాల్సిందేననే తీరుగా పాలకులున్నారు. ప్రజల పక్షాన నిలబడి, పాలకులు స్వీయ లబ్ధికోసం చేసే పనులను ప్రజలు సమూహంగా ప్రశ్నించాలి.దేశంలో సమస్యలు పెరిగాయి. ప్రజలను తట్టిలేపాల్సిన సమయం వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. వైరుధ్యాలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం విద్య,వైద్యం, వ్యవసాయం, ఉపాధి, దేశ సమగ్రత, మహిళా సాధికారత, పర్యావరణం అన్నీ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్‌ల ప్రయోజనాలకు దేశాన్ని తాకట్టుపెట్టారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యోగం లేక నిరుద్యోగులు, సంపాదన లేక చిరువ్యాపారస్తులు, గిట్టుబాటు కాని వ్యవసాయంతో రైతులు ఎదుగుబొదుగూ లేని కార్మికులు, నాణ్యత లేని విద్యావ్యవస్థతో విద్యార్థులు, భరోసా లేని అసంఘటిత రంగ వృత్తిదారులు, అధిక పన్నుల విధానాలతో నిండా మునిగిన చేనేతలు ఇలా అన్నిరంగాలలో దారిద్ర్యం తాండవిస్తుంది. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ప్రాంప్ట రిపేయిమెంట్ ఇన్సెంటివ్, పంట నష్టం ఇవ్వరు కానీ బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లు రైటాఫ్ చేస్తారు. నోట్ల రద్దుతో ప్రజలను బజారుకీడ్చిన ఘనత మనది. జిఎస్టీతో అన్ని రంగాల ప్రజలను క్షోభకు గురిచేశారు.



ఇడి, సిబిఐ, ఎన్నికల కమిషన్ అన్నీ చెప్పుచేతల్లో పెట్టుకుని ఎమోషనల్ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారు. ఎన్నికల ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తో స్ట్రాటజిస్ట్‌లతో, పోల్ మేనేజ్‌మెంట్, ఎలక్షన్ ఇంజినీరింగ్, సోషియల్ ఇంజినీరింగ్‌తోపాటు డబ్బు, మద్యం విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఎవరికి ఎంత ఇచ్చారని ప్రజలతో చెప్పిస్తున్నారు. ప్రజాస్వామ్యం పరిహసించే విధంగా వీటిని పదేపదే ప్రసారం చేస్తూ ప్రజలు రాజకీయాలంటే ఈసడించుకునే విధంగా తయారవుతున్నారు. మరోవైపు పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదు. నమోదు చేసుకున్నవారు కేవలం నలభై లేదా యాభై శాతం మందిలి ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఒకప్పుడు కేవలం సంపన్న వర్గాలు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేసేవారు. ఇప్పుడు అన్ని వర్గాలు కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసి తమ కులస్తుడిని బరిలో దింపాలని చూస్తున్నారు. ప్రభుత్వాలు పత్రికలు, మీడియా తమ చెప్పుచేతల్లో ఉండాలని కోరుకుంటాయి. వాటి లక్ష్యాలు వేరు. ప్రజలు దీన్ని గుర్తించాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో పౌరసమాజం, పత్రికలు కలిసి పని చేయాలి. కులవివక్ష, మతోన్మాదం, విలువల విధ్వంసం, దళితులపై హింస జరుగుతున్నది.వీటిని వెలికి తీసి ప్రజాక్షేత్రంలో నిలబెట్టాల్సిన బాధ్యత పౌరసమాజంపై ఉన్నది. సోషల్ మీడియాలో ప్రజల పాత్రపెరగాలి. అబద్ధాలు, అభూత కల్పనలు, అవాస్తవాలు, అశ్లీలత, అహింస, కల్పిత వార్తాల ద్వారా సమాజంలో చీలికలు తెస్తారు. ఎన్నికల ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలైనా సక్రమంగా విజయవంతంగా పనిచేయాలంటే దేశంలో స్థిరమైన పౌరసమాజం ఒక అంకుశం మాదిరిగా నిరంతరం పని చేయవలసి ఉంది. కానీ ఇప్పటికే ఏర్పడి, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పౌరసమాజ వ్యవస్థ కార్యకలాపాలు అటు ప్రభుత్వానికి, ఇటు దేశ పౌరులకూ దిక్సూచిగా పనిచేయడానికి వీలైన వాతావరణం ప్రస్తుత పాలనా వ్యవస్థలో మృగ్యమైపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, పౌరహక్కుల రక్షణ కోసం రాజ్యాంగం లిఖితపూర్వకంగా హామీపడింది. అయితే వాక్, సభా స్వాతంత్ర్యానికి భంగం కలిగించే రీతిలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకుల నోటి నుంచి ప్రకటనలు వెలువడుతున్నాయి.ఈ ధోరణిని నాయకులు ఆచరణలో ప్రదర్శిస్తున్నారు.ఈ ధోరణులకు ముకుతాడు వేయాల్సిన బాధ్యత పౌరసమాజ వ్యవస్థదే.అధికార, అనధికార, పాలక, ప్రతిపక్షాల నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు పారదర్శకంగా, జవాబుదారీతనంతో నడుచుకునే విధంగా చేయడంలో కూడా పౌరసమాజ వ్యవస్థదే కీలకపాత్ర. పౌర సమాజ సంఘాలు, పత్రికలు, మేధావులు అభ్యుదయాన్ని కాంక్షించాలి. కానీ నేటి పరిస్థితి, పాలకవర్గాల ధోరణులు దీన్ని మరో కోణంలో వాడుకుంటున్నాయి. ప్రజలను కులం,మతం, ప్రాంతం రొంపిలోకి దింపి పబ్బం గడుపుకుంటున్నారు.ఇది ప్రమాదకర ధోరణి. ప్రజలలో చైతన్యం తీసుకురాకుండా సివిల్‌సొసైటీ నేడు వివిధ స్థాయిల్లో అదిరింపులు, బెదిరింపులు ఎదుర్కొంటోంది. దేశం నలుమూలల్లో ప్రభుత్వస్థాయిలో రహస్యంగా దజన్లకొద్దీ సామాజిక కార్యకర్తలను, మానవ హక్కుల పరిరక్షణా సంస్థల నాయకుల్ని, సివిల్ సొసైటీ కార్యకర్తల్ని (డాక్టర్ పన్సారే, ప్రొఫెసర్ కల్బుర్గీ, దభోల్కర్, గౌరీ లంకేష్, స్టాన్‌స్వామి)హతమార్చిన హంతకుల ఆచూకీ తెలియకుండా జాగ్రత్తపడ్డాయి.ఇంతకుముందెన్నడూ లేనంత స్థాయిలో పాలక శక్తులు పౌరజీవనంలో ప్రతికోణంలోనూ ప్రజల ఆహార అలవాట్లు, మత విశ్వాసాలలో, వస్త్రధారణలో జోక్యం చేసుకునే విధానానికి తెరలేపి, సెక్యులర్ వ్యవస్థ మౌలిక ప్రయోజనాలనే దెబ్బతీస్తున్నాయని గ్రహించాలి. ఈ విషయంలో స్వామి వివేకానంద, పండిత మదన్‌మోహన్ మాలవీయ సమతుల్యమైన ధోరణి ప్రస్తుతపాలనా విధానాలకు విరుద్ధంగా ఉందనిచెప్పాలి. పౌర ప్రజాసంఘాలమధ్య కలిసిపోదాం కలుపుకుపోదాం అన్నధోరణిఉండాలి. భావస్వరూప్యత కలిగిన వ్యక్తులు,సంఘాలు,సంస్థలు,పార్టీలు ఏకతాటిపైకిరావాలి. ●

(రచయిత: కంటోన్మెంట్ అభ్యర్థి)

# ప్రపంచశాంతి ఉంటేనే మానవ మనుగడ

డా.కోలాహలం రామ్ కిశోర్

యుద్ధం అనేది మానవ నాగరిక చరిత్రలో వినాశకరమైనది. అనేకుల జీవితాలలో ఎవరూ తీర్చలేని విషాదాన్ని నింపే విపత్తు. ఇరుపక్షాల మధ్య లేదా బహుపక్షాల మధ్య తలెత్తే సమస్యలను ప్రశాంతంగా సహేతుకంగా ఆలోచించి, విజ్ఞతతో, కొంత త్యాగాలతో పట్టువిడుపులతో వ్యవహరిస్తే ఎలాంటి సమస్యకైనా సాధ్యమైనంత తక్కువ నష్టాలతో పరిష్కారాలు వెతకవచ్చు. కానీ మానవ స్వార్థపూరిత అతి ఆశ, అంతా తనకే చెందాలనే ఇరుకు మనస్తత్వం, బలమైన సైనిక శక్తి, వినాశనకరమైన ఆయుధాలతో, అహంకారం పెరిగి చిన్న విషయాలు కూడా యుద్ధాలు తలెత్తడానికి మూలకారణాలవుతాయి. మనం ప్రశాంతంగా జీవిస్తూ, ఆర్థికంగా వస్తుసంచాయన్ని పెంచుకుంటూ సంపన్నం అవుతున్నప్పుడు ప్రపంచంలో ఏదో మూల స్వార్థపూరిత, అసూయాశక్తుల నుండి యుద్ధ భయం వెంటాడుతూనే ఉంటుంది.ఫలితంగా యుద్ధాల నేపథ్యంలో జరిగేది, ఒరిగేది మాన, ప్రాణాల హననం. సంపద విధ్వంసం, బాధిత కుటుంబాల విషాదం.విజేతల మోముపై అహంకార వికటాట్టహాసం తప్ప మరొకటి కనిపించదు.బాధిత కుటుంబాలలో తీరని దుఃఖాల జాడను వదలివేస్తుంది. ఈ కథనంలో యుద్ధాల మూల కారణాలను అన్వేషణ చేస్తే వ్యక్తులు, సమాజాలు, దేశాలపై మరీ ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర సంక్షోభాలు సంభవిస్తాయి. ప్రాదేశిక వైరుధ్యాలు చాలా కాలంగా యుద్ధాలకు ఆజ్యం పోస్తున్నాయి. భూమిపై లభించే వనరులతోపాటు, భూగర్భంలో లభించే వనరులు, వ్యూహాత్మక స్థానాల కోసం అన్వేషణ,దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచుతుంది.కాశ్మీర్ ప్రాంతంపై భారత్, పాకిస్థాన్ మధ్యజాతుల ఆధిపత్య ధోరణుల వల్ల తలెత్తే ఘర్షణలే ఇందుకు ఉదాహరణ. అలాగే పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య ఆయిల్ రాజకీయాలు,జెరుసలేంపై ఆధిపత్యం కోసం సంఘర్షణ కొనసాగుతుంది. రాజకీయ లేదా మత విశ్వాసాల వంటివి కూడా సైద్ధాంతిక అసమానతలు తరచుగా సంఘర్షణకు దారితీస్తాయి. యునైటెడ్ స్టేట్స్, సోవియట్ యూనియన్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ఒక ప్రధాన చారిత్రక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.విరుద్ధమైన రాజకీయసిద్ధాంతాల,ఆచరణల సంఘర్షణే దీనికి ప్రధాన కారణం. ఆర్థిక అసమానతల వల్ల కీలకమైన వనరులను పొందేందుకు లేదా ఆర్థిక ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు దేశాలను యుద్ధ క్షేత్రంలోకి నెట్టివేస్తాయి.ఉదాహరణకు 20వ శతాబ్దంలో పైకి ఎన్నికారణాలను, కారకాలను పేర్కొన్నప్పటికీ జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు, చాలా వరకు ఆర్థిక వైరుధ్యాల వల్లే సంభవించాయి. జాతీయవాదం, కొన్ని అంశాలలో ఏకీకృతం అయితే, ఇతర దేశాల పట్ల శత్రుత్వాన్ని కూడా పెంచుతుంది. యుద్ధం అత్యంత విషాదకరమైన పరిణామం. మానవ ప్రాణాలను కోల్పోవడం, సైనికులు, పౌరులు ఒకే విధంగా బాధపడతారు. అమాయకుల జీవితాలు తరచుగా ఎదురు కాల్పుల్లో చిక్కుకుంటాయి. వందల వేల మంది ప్రాణాలను బలిగొన్న సిరియా అంతర్యుద్ధం, వియత్నాం యుద్ధం, కొరియా యుద్ధం, రష్యా ఉక్రెయిన్, పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రపంచం దీనినే చూపిస్తుంది. యుద్ధాలు భయంకరమైన ఆర్థిక పరిణామాలను కలిగి ఉంటాయి. అవి అన్ని రకాల వనరులను హరించివేస్తాయి. విద్య,వైద్య వాణిజ్య వ్యాపారానికి సంకెళ్లను వేస్తాయి. అభివృద్ధికి తిరోగమన మార్గాన్ని కలిగిస్తాయి. యుద్ధాల వల్ల ఆర్థిక నష్టం, విలువైన మానవ వనరుల నష్టం, ప్రపంచ ఉన్నత నాగరికతా వ్యవస్థలపై చూపే ప్రభావం కొన్నిసార్లు అంచనాలకు కూడా అందదు. యుద్ధాలు తరచుగా రాజకీయ అస్థిరతకు దారితీస్తుంది. దేశాలను పునర్నిర్మించడం సవాలుగా మారుతుంది. ఈ రోజు ప్రపంచ శాంతి అత్యవసరం. దేశాల మధ్య ద్వంద్వ యుద్ధాలు ప్రపంచ యుద్ధాలుగా రూపొందకుండా చూడాల్సిన బాధ్యత అంతర్జాతీయ సంస్థలపై, ఐక్యరాజ్య సంస్థలపై, రాజకీయ దేశాధినేతలపై ముఖ్యంగా ప్రపంచ పౌరుల ప్రజాభిప్రాయవేదికలపై, మీడియా సంస్థలపై ఎక్కువగా ఉంది. ●

# ప్రజావాక్కు



## బాలలతో భిక్షాటన

మానవ జీవితంలో వైవాహికబంధం ఎంతో ప్రాముఖ్యతగలది. అందులో సంతానాన్ని కలిగి ఉండడం చాలా సంతోషకరం. పిల్లలసౌభాగ్యం అందరిలో కొందరికి ఉండకపోవచ్చు.ఇందులో పేద, ధనికఅనే తేడా ఉండదు.అయితే పేద, మధ్యతరగతిలోని కొందరు వాళ్ల పిల్లలను భిక్షాటన చేయిస్తున్నారు. అందుకు ప్రసిద్ధ దేవాలయాలు, రద్దీ ప్రాంతాలు, రోడ్లు ఎంచుకుంటున్నారు.ఆ చిన్నారులకు స్వాతంత్ర్య సమరయోధుల, దేవతా మూర్తుల రూపాల్లో వేషధారణ చేస్తున్నారు. ఇక్కడ నాలుగు నుంచి పది ఏళ్లలోపు బాలలు ఉండడం బాధాకర విషయం. తల్లిదండ్రులకు పనిపాట, చేతకాక రోడ్లపై చిన్నారులను నిల్చోబెట్టి అడుక్కునేలా చేస్తున్నారు. పండుగలు, పర్వదినాలు, బ్రహ్మోత్సవాల సమయాల్లో ఇదికన్పిస్తుంది.తాజాగా ఇలాంటి దృశ్యమే విజయవాడలో కనకదుర్గా ఆలయానికెళ్లే దారిలో కెనాల్ రోడ్డులో కన్పించింది. ఇలా చేయడం వల్ల పిల్లల శ్వాసకోశ,ధ్వని,వాయుకాలుష్య, ఇతరవ్యాధులబారినపడే ప్రమాదం ఉంది. ఇటువంటి వాటిని స్థానిక పోలీసులు, సామాజిక కార్యకర్తలు సర్కారు దృష్టికి తీసుకెళ్లాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## వ్యసనాలకు గురవుతున్న యువత

సృష్టిలో తెలివైన వాడు మానవుడు. కానీ వ్యసనాల బారిన పడి కష్టాలు కొనితెచ్చుకుంటున్నాడు. పొగతాగడం, మద్యం, డ్రగ్స్ ఒక్కటేమిటి అన్ని చెడు అలవాట్లకు బానిసై జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నాడు. స్నేహితులతో పార్టీ పేరుతో సరదాగా ప్రారంభించి క్రమేణా నెలకొకసారి, వారానికి ఒకసారి తరువాత ప్రతిరోజూ మద్యం తీసుకొని కుటుంబం, సంఘంలో చులకన అవుతూచివరికి సమాజానికి పట్టిన చీడపురుగులవుతున్నాడు. మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తూ అందరికి ఆదర్శంగా జీవించాలి.

-ఆర్ వెంకటేష్ చరణ్, బెంగళూరు

## పెరుగుతున్న వాహనాల తనిఖీలు

ఎన్నికలసమయంలో పోలీసుసిబ్బంది డబ్బు,మద్యం అక్రమ రవాణా నివారించడానికి గాను అనేక చోట్ల వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుంది.ఇదినిత్యం కొనసాగాలి. దీనివల్ల అక్రమరవాణా నివారించవచ్చు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు, వాహన లైసెన్స్, ట్రాన్స్‌పోర్ట్ నిబంధనలు పాటించనివారికి జరిమానా విధించాలి. ఎన్నికల సమయంలోనేకాకుండా ట్రాన్స్‌పోర్ట్‌అధికారులు వాహనాల తనిఖీలను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## ఏదీ ప్రయాణీకుల భద్రత?

ఈ మధ్య తరచుగా రైల్వేప్రమాదాలు జరగడంతో ఎంతో మంది ప్రయాణికులుప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.ప్రమాదాలుమానవ తప్పిదమా లేక సాంకేతిక లోప నిర్లక్ష్యమా? వందే భారత్ లాంటి అత్యంత ఆధునిక రైళ్ల ప్రవేశపెట్టిన సంతోషం తరచు జరిగే రైల్వే ప్రమాదాలతో ఆవిరైపోతుంది. ప్రమాదాలు జరగకుండా అట్టహాసంగా చెప్పుకున్న కవచ్ ఎందుకు అన్ని రైళ్లకు వినియోగానికి తీసుకురాలేదో అర్థంకాదు.రైల్వేశాఖ వారు చాలా వరకు రాయితీలు ఆపివేయడంతో ఆదాయం పెంచుకున్నారు. మరి భద్రత గురించి తీవ్ర చర్యలు తీసుకోవడం లేదు. తరచు ప్రమాదాలు జరగడంతో కారణం ఎక్కడ ఉందో సరిగ్గా తెలుసుకొని తిరిగిజరగకుండా చూసే ఎలాంటిప్రయత్నాలు లేవు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్య ఎందుకు లేదు? అధికారుల్లో సాంకేతిక పరిజ్ఞానం లేదా? రైల్వేశాఖను పూర్తి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే ప్రమాదాలతో ఇంకా ఎంతో మంది ప్రయాణికులు ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

## ప్రకృతి వ్యవసాయమే మేలు

ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఏ.ఓ) అందించిన పక్కా సమాచారం ప్రకారం ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహారంలో ఉన్నపోషకాలలో మూడింట ఒకవంతుకన్నా తక్కువ పోషకాలు మాత్రమే రసాయన వ్యవసాయంలో పండించిన ఆహారంలో ఉంటాయని పలు పరిశోధనల్లో తేలింది.ఎందుకంటే రసాయన వ్యవసాయం చేసేభూముల్లో మట్టిగట్టిపడిపోతుండటం, భూమి బండబారిపోతుండడంతోపంట మొక్కలవేర్లు కేవలం10 నుంచి 20సెంటీమీటర్ల వరకే చొచ్చుకు వెళ్ల గలుగుతుండడంతో పోషకాలవిలువ, లభ్యత కూడా ఆ మేరకు తగ్గిపోతున్నది. అదే ప్రకృతి వ్యవసాయ భూముల్లో పంటల వేర్లు రెండు మీటర్ల వరకు చొచ్చుకు వెళ్లడం వలన ఆ మేరకు పోషకాల సాంద్రత తోపాటుఉత్పాదకత కూడా పెరుగుతుంది. ఓల్డ్‌ఈజ్ గోల్డ్ అన్న తరహాలోప్రకృతి వ్యవసాయానికి జై కొట్టాలి.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## నాయకుల తీరు మారాలి!

నాయకులు అనేవారు సామాన్య, పేద ప్రజానీకానికి పెన్నిధిగా నిలవాలి గాని వారి పాలిట శాపంగా మారకూడదు. ఈరోజు మీరు అనుభవించే పదవులు, మంది మార్బలాలు శాశ్వతంకాదు. పదవిలో ఉన్నప్పుడే న్యాయబద్ధమైనపాలన ప్రజలకు అందిస్తే రేపు పదవిలో లేనప్పుడు కూడా వారు మిమ్మల్ని ఎంతో గౌరవిస్తారు.

-ఎన్. రామకృష్ణ, నెల్లూరుజిల్లా

# నానాటికి పత్రికా స్వేచ్ఛ నీటిమాటేనా?



రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియారంగానికి కష్టకాలం దాపురించింది. మీడియాకు స్వేచ్ఛ, జర్నలిస్టులకు రక్షణ ఎండమావులే అవుతున్నాయి. గత కొన్నేళ్లలో ప్రపంచంలోని పలు దేశాలలో దాదాపు వెయ్యిమంది జర్నలిస్టులు విధి నిర్వహణలో హత్యకు గురయ్యారు. మనదేశంలోనూ హత్యలకు, చిత్రహింసలకు, దాడులకు గురవుతున్న సంఘటనలు లేకపోలేదు.మే 3వ తేదీ ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం, నవంబరు 2న జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం. నవంబరు 16న భారత పత్రికా దినం. ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితుల్లో మార్పు రాకపోవడం విచారకరం. జర్నలిస్టుల రక్షణకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. నవంబరు 2వ తేదీ దినం విషయానికి వస్తే అంతర్జాతీయ భావ ప్రకటనా స్వేచ్ఛ పరస్పర మార్పిడి (ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఎక్చేంజ్-ఐఎఫ్ఇఎక్స్)అనే ఒక ప్రపంచ పౌర సంస్థల యంత్రాంగం ప్రతి యేడాది నవంబరు 2న జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం 2011లో నిర్ణయించింది. ఆ తేదీని ఎందుకు ఎంచుకున్నారంటే 2009 నవంబరు 23న ఫిలిప్పీన్స్‌లోని మాగుయిండానా ప్రాంత గవర్నర్ ఎన్నికల్లో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరితోపాటు, వార్తా సేకరణకై పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కూడా వెళ్లారు. వారి వాహన శ్రేణిపై విరుచుకుపడిన సాయుధముఠా, వారందరినీ అభ్యర్థి మద్దతు దారులుగా భావించి కిడ్నాప్ చేసి కాల్చిచంపింది. ఈ దారుణకాండలో 58 మంది మరణించగా వారిలో 34 మంది జర్నలిస్టులే ఉన్నారు. 2013లో ఐఎఫ్ఇఎక్స్ సభ్యులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కోరుకునే పౌర సమాజ కార్యకర్తల వినతి, పరిస్థితి తీవ్రత మేరకు 2013 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి నవంబరు రెండవ తేదీని జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం పాటించాలని నిర్ణయించింది. అదే సంవత్సరం నవంబరు రెండున మాలీ దేశంలో వార్తల సేకరణకు వెళ్లిన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టులు ఘిస్‌లైన్ డ్యూపాంట్, క్లాడె వెర్లోన్‌లను హత్య చేశారు. అప్పటి నుంచి జర్నలిస్టుల మీద నేరాలు చేసిన వారెవరినీ వదలవద్దంటూ ఐఎఫ్ఇఎక్స్ సంస్థ ప్రతి యేటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. యేటా ఆ రోజు ఐరాస సభ్య దేశాలు తమ దేశాలలోని జర్నలిస్టుల కేసులను సమీక్షించాలని, దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని నివేదికలు ప్రకటించాలని యునెస్కో సభ్యదేశాలకు లేఖలు రాయటమే కాకుండా ప్రతిసంవత్సరం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు ఉండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి. రెండవ తరగతి బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామి కార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆ గీత చెరిగిపోయింది. ప్రజల కోసం ప్రజల సమస్యల మీద కేంద్రీ




కరణ లేదు. ఎవరు అధికారంలో ఉంటే వారి భజన చేస్తూ లాభార్జనే ప్రధాన వ్యాపకంగా మారింది.అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరుకులుగా మార్చివేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను పణంగా పెట్టారు.ప్రస్తుతం అధిక సంఖ్యాకపత్రికలు, ఛానళ్ల లాభాల కోసం నడుస్తున్నవే. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యంకావడం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తమకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపారసంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ ఉండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంటనేం లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడిదారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండాపోతోంది. సంపాదన అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ముకోవడానికి ఏమాత్రం వెనుకాడటం లేదు. ఈకారణంగానే గతంలో,ప్రస్తుతం ఎవరు అధికారంలో ఉన్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నించేవారు. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు, తద్వారా వాటిమూతకు ప్రయత్నాలు జరగడం నిత్యకృత్యమే. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవడం గతంలో జరుగుతున్నదే. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించడంతో పత్రికాస్వేచ్ఛ హరించుకుపోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నాయన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్షిప్ విధించింది. ఇప్పుడు అవే పార్టీలు వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపుతున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాకపోవడం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయడమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపివేయడం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డుకుంటున్నాయి. మనదేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసేలోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు ఉంటోంది.అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడుతున్నాయి. ఏది నిజమో, ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడవేసేందుకు,నిజాన్నికూడా ఒక పట్టాన నమ్మకుండా చేసే కుట్ర దీనిలో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్నసూత్రంతో పనిచేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. మనదేశంలో 1956లో ఏర్పాటుచేసిన తొలిప్రెస్ కమిషన్ సిఫార్సులమేరకు 1966 నవంబరు 16న ప్రెస్‌కౌన్సిల్ ఏర్పడింది. ఆరోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతియేటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా ఉండాలనేలక్ష్యాన్ని ప్రకటించారు.ఆచరణలో స్వేచ్ఛను హరించేవారిని,అడ్డగోలుగా వ్యవహరించే మీడియాసంస్థలనూ సరైన దారిలో పెట్టడంలో ప్రెస్‌కౌన్సిల్ చేష్టలుడిగి ఉంది. ఘటనలపై విచారణలు జరపడం, సిఫార్సులు చేయడం,సుభాషితాలు చెప్పడంతప్ప దానికి ఎలాంటి అధికారాలు లేవు.దేశంలో ప్రెస్‌కౌన్సిల్ నేడు ఏమీచేయలేని స్థితిలో ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# మరాఠా కోటా ఇచ్చేందుకు మా ప్రభుత్వం సుముఖంగా ఉంది

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే

**ముంబయి, నవంబరు1:** మరాఠా సామాజిక వర్గానికి రిజర్వేషన్లు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అనుకూలమేనని, ఆ రాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండేచెప్పారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులు కొందరుగత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఃలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కోటా కోసం నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న కార్యకర్త మనోజ్ జరంగే పాటిల్ తన దీక్షను విరమించాలని ఈ సందర్భంగా నేతలు ఓ తీర్మానం చేశారు. దానిపై సిఎం ఏక్‌నాథ్‌శిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపి చీఫ్ శరద్ పవార్, శివసేన యూబిటి నేత ఉద్ధవ్ ఠాక్రే తరఫున హాజరైన అనిల్ పరాబ్‌లు సంతకాలుపెట్టారు. చట్టపరంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రభుత్వానికి కొంత సమయం కావాలని, అంతవరకు మరాఠా సామాజికవర్గం నేతలు సంయమనం పాటించాలని శిండే అన్నారు. ఈ విషయంపై జరంగే కూడా ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. అంతకుముందు జరంగే మీడియాతో మాట్లాడుతూ తమకు ప్రత్యేకంగా కోటా ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని, కుంబీ కులంలో చేర్చితే సరిపోతుందని చెప్పారు. మరాఠాలు కుంబీ కులానికి చెందిన వారని, ఆ కులం ఒబిసి కేటగిరీ కిందకి వస్తుందని వ్యాఖ్యా నించారు. రిజర్వేషన్లఅంశాన్ని పరిష్కరించేందుకు షిండే ప్రభుత్వం ఓ విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ లక్షల మంది ధృవపత్రాలను పరిశీ లించింది. వారిలో కేవలం 11,530 మంది మాత్రమే కుంబీలుగా ధృవపత్రాలు కలిగి ఉన్నారని ఆ కమిటీ నివేదిక పేర్కొంది. మరాఠా కోటా ఆందోళనల నేపథ్యంలో మహారాష్ట్ర వ్యాప్తంగా కొన్ని రోజులుగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు వాటిలోకి దూరి పరిస్థితిని మరింత జటిలం చేయవద్దని సిఎం షిండే సూచించారు. అల్లర్ల కారణంగా మరాట్వాడా ప్రాంతంలోని అయిదు జిల్లాల్లో ఇప్పటికే ఆర్టీసి బస్సు సర్వీసులను నిలిపివేశారు. ఆందోళనకారులు ఇద్దరు ఎమ్మెల్యేల నివాసాలకు నిప్పు పెట్టిన నేపథ్యంలో బీడ్‌లో కర్ఫ్యూ విధించి వ్యక్తులు గుమిగూడటాన్ని అధికారులు నిషేధించారు. ఇదిలా ఉండగా మరాఠా సామాజిక వర్గ ప్రజలకు అధికారులు కొత్తగా కుంబీ కుల ధృవీకరణ పత్రాలను అందచేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో వారు ఒబిసి ప్రయోజనాలు పొందే అవకాశం లభించినట్లయింది.

# కొన్ని దశాబ్దాలుగా చేయలేని పనులు 9 యేళ్లలో చేశాం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబర్1:** కొన్ని దశాబ్దాలుగా పనులను భారత్- బంగ్లాదేశ్‌లు గత 9 ఏళ్లలో చేశాయని మోడీ అన్నారు. ఇరుదేశాల మధ్య సహకారం కొత్త శిఖరాలకు చేరుకుందని తెలిపారు. భారత్ సహకారంతో బంగ్లాదేశ్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ బుధవారం బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో కలిసి పర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. 'భారత్-బంగ్లాదేశ్ మధ్య సహకారం విజయవంతమైంది. కొన్ని దశాబ్దాలుగా చేయాలనేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను గత 9 ఏళ్లలో ఇరు దేశాలు కలిసి చేశాయి. ఇది ఎంతో సంతోషించదగిన విషయమ్ణ అని ప్రధాని అన్నారు. భారత్ సహకారంతో బంగ్లాదేశ్ పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో అఖౌరా అగర్తలా క్రాస్ బోర్డర్ రైల్ లింక్, ఖుల్నా-మొంగ్లా పోర్ట్ రైలు లైన్, మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. అఖౌరా -అగర్తలా క్రాస్ బోర్డర్ రైలై లింక్ ప్రాజెక్ట్ పొడవు 12.24 కి.మీ. భారత్‌లో 6.78 కి.మీ. బంగ్లాదేవ్‌లో 5.46 కి.మీ. మేర దీని నిర్మాణం జరిగింది. భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కోసం రూ. 392 కోట్లు ఖర్చు చేసింది. ఖుల్నా- మొంగ్లా పోర్ట్ రైలు లైన్ నరపాజెక్ట్ వ్యయం388.92 మిలియన్ డాలర్లు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఖుల్నా రైల్వే నెట్‌వర్క్‌ను బంగ్లాదేశ్‌లో రెండో అతిపెద్ద ఓడరేవు మొంగ్లా వరకు పొడిగించారు. దీని పొడవు65 కి.మీ. ఇక మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా బంగ్లాదేశ్‌లోని ఖుల్నా డివిజన్‌లో ఉన్న రామ్‌పాల్ వద్ద 1320 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవర్‌ప్లాంట్‌ను నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను బంగ్లాదేశ్ ఇండియా ఫ్రెండ్‌షిప్ పవర్ కంపెనీ లిమిటెడ్ (బిఐఎఫ్‌పిసిఎల్) చేపట్టింది.

# అమెరికాలో పంది గుండె అమర్చిన మరో వ్యక్తి మృతి

**వాషింగ్టన్,నవంబర్1:** అమెరికాలో పంది గుండె అమర్చిన మరో వ్యక్తి కన్నుమూశాడు. ఫౌసెట్(58) కు సెప్టెంబరు 20న జన్యుపరంగా మార్పులు చేసిన



పంది గుండెను వైద్యులు శస్త్రచికిత్స చేసి అమర్చారు. 40 రోజల తర్వాత ఆ గుండె వైఫల్యం చెందడంతో లారెన్సన్ మృతిచెందినట్లు యూనివర్సిటీ ఆఫ్ మేరీ ల్యాండ్ స్కూల్ ఆఫ్ మెడిసన్ వెల్లడించింది. తొలుత నెల రోజుల పాటుఅది మెరుగ్గానే పనిచేసిందని ఆ తరువాత నుంచి క్షీణించడం మొదలైందని పేర్కొంది. లారెన్స్ పౌసెట్ శస్త్ర చికిత్స పూర్తయిన తరువాత అతడి ఆరోగ్యం కుదుటపడినట్లు కనిపించింది. ఫిజియో థెరపిలో పాల్గొన్నాడు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ భార్యతోకార్డ్ ఆడేవాడు. ఇటీవల అతని గుండె వైఫల్య సంకేతాలు చూపించింది. వైద్యులు తీవ్రంగా శ్రమించినా లారెన్స్ అక్టోబరు 30న తుది శ్వాస విడిచాడని ఆయనకు చికిత్స చేసి ఆస్పత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. జంతువుల అవయవాలు మార్పే ప్రక్రియ వైద్య పరిభాషలోజెనో ట్రాన్స ప్లాంటేష్ అంటారు. అవయవాలు తక్కువగా అందుబాటులోఉన్న నేపథ్యంలో ఈ మార్గాన్ని ఎంచుకుంటారు. ఈ శస్త్రచికిత్స జరిగినప్పు మానవుల్లో రోగనిరోధక శక్తి కారకాలు కొత్తగా అమర్చిన జంతుఅవయాలపై దాడి చేస్తుంటాయి. అయితే శాస్త్రవేత్తలు జన్యుపరమైన మార్పు చేసి అమరుస్తారు అయినా ఫలిచండంలేదు. గతేడాది డేవిడ్ బెనన్నట్ (57) అనేవ్యక్తి కి పంది గుండెను అమర్చారు అతడు సుమారు రెండు నెలలు మాత్రమే జీవించాడు.

# రచయిత్రి నందిని దాస్‌కు బ్రిటిష్ అకాడమి బుక్ ప్రైజ్

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత్‌లో జన్మించిన రచయిత్రి నందినిదాస్‌కు అరుదైన గౌరవం లభించింది. గ్లోబల్ కల్చరల్ అండర్‌స్టాండింగ్‌లో ప్రతిష్టాత్మక బ్రిటిష్ అకాడమి బుక్ ప్రైజ్ 2023ను ఆమె గెలుచుకున్నారు. కోర్టింగ్ ఇండియా, ఇంగ్లండ్, మొఘల్ ఇండియా అండ్ ఆర్జిన్స్ ఆఫ్‌యూరప్ అనే పుస్తకానికి గాను ప్రముఖ అంతర్జాతీయ నాన్‌ఫిక్షన్ ప్రైజ్ ఆమెకు దక్కింది. అవార్డు కింద 25,000 జిబిపి విలువైన బహుమతి నందినిదాస్‌కు అందచేయనున్నారు. లండన్‌లో బ్రిటిష్ అకాడమిలో జరిగిన వేడుకలో ఈ యేడాది విజేతను వెల్లడించారు. నందినిదాస్ బ్రిటన్‌లో విద్యావేత్తగా పేరొం దారు. యూని వర్సిటీ ఆఫ్ ఆక్స్ ఫర్డ్‌లో ఇంగ్లీష్ ఫ్యాకల్టీలో పనిచే స్తున్న



నందిని 17 వశతాబ్దం ప్రారంభంలో భారత దేశంలోకి తొలి ఆంగ్ల రాయబారి సర్ థామస్ రో రాక నుంచి మొఘల్, బ్రిటిష్ సామ్రాజ్యం యొక్క మూలాలపై నూతన దృక్పథాన్ని ఆవిష్క రించడానికి ప్రయత్నించింది. భారత, బ్రిటిష్ రాజకీయ ప్రముఖులు, అధికారులు, వ్యాపారుల సమకాలీన మూలాలను ఉపయోగించడం ద్వారా ఆమె కథకు అసమానమైన తీక్షణతను ఆపాదించిందని ప్రైజ్ జ్యూరీ ఛైర్ ప్రొఫెసర్ చార్లెస్ ట్రిప్ పేర్కొన్నారు.

# అయోధ్యలో రాముడికి 8 అడుగుల బంగారు సింహాసనం

**అయోధ్య, నవంబరు 1:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శిల్పకారులు ఆలయానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. వచ్చే యేడాది జనవరి 22న ఆలయంలో దేవతామూర్తులను ప్రతిష్టించనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ్ ట్రస్ట్ తెలిపింది. ఈ నేపథ్యంలో రామ మందిరానికి సంబంధించి మరో ఆసక్తికర విషయాన్ని ట్రస్టు సభ్యుడు అనిల్ మిశ్రా వెల్లడించారు. గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహాన్ని బంగారు పూత పూసిన ఎనిమిది అడుగుల ఎత్తు, నాలుగు అడుగుల వెడల్పుతో ఉన్న పాలరాతి సింహాసనంపై ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ సింహాసనానికి రాజస్థాన్‌లో శిల్పకారులు తుది మెరుగులు దిద్దుతున్నారని, డిసెంబరు 15 నాటికి ఇది అయోధ్యకు చేరుకుంటుందన్నారు.

# శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ దాడి

## జర్నలిస్టు కుటుంబంలో 19 మంది దుర్మరణం

**జెరూసలేం, నవంబరు 1:** హమాస్ నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేయడమే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం ఓవైపు వైమానిక దాడులతో విరుచుకుపడుతూనే భూతల పోరు సాగిస్తోంది. ఈ క్రమంలోనే గాజా శివార్లలోని జబాలియాలో శరణార్థ శిబిరం ఉన్న అపార్ట్‌మెంటుపై బాంబు దాడి జరిగింది. కాగా ఈ ఘటనలో ప్రముఖ మీడియా సంస్థ అల్‌జజీరాకు చెందిన ఓ జర్నలిస్టు 19 మంది కుటుంబసభ్యులను కోల్పోయినట్లుతెలుస్తోంది. ఈ మేరకు అల్‌జజీరా తమ కథనంలో వెల్లడించింది. గాజా బ్యూరోలో బ్రాడ్‌కాస్ట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న మహ్మద్ అబు అల్ ఖుమ్‌సన్ కుటుంబంలో 19



మంది శరణార్థ శిబిరంలో ప్రాణాలు కోల్పోయారని ఆ కథనం పేర్కొంది. ఖుమ్‌సన్ తండ్రి, సోదరుడు, ఇద్దరు సోదరీమణులు, ఎనిమిది మంది మేనళ్లులు, మేనకోడళ్లు, ఇతర కుటుంబసభ్యులు ఈ దాడిలో మరణించినట్లు తెలిపింది. ఇది ఇజ్రాయెల్ దళాలు జరిపిన 'మారణహోమం' అంటూ అల్‌జజీరా ఈ ఘనటను తీవ్రంగా ఖండించింది. కాగా ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఈ మీడియా సంస్థకు చెందిన మరో జర్నలిస్ట్ తన భార్యాపిల్లలను కోల్పోయిన విషయం విదితమే. ఈ శరణార్థ శిబిరంపై జరిగిన దాడిలో 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో హమాస్ కమాండర్ ఇబ్రహీమ్ బియారీ కూడా మరణించినట్లు ఇజ్రాయెల్ మిలిటరీ అధికార ప్రతినిధి వెల్లడించారు. అక్టోబరు 7 నాటి హమాస్ దాడిలో బియారీ కీలక పాత్ర పోషించినట్లు పేర్కొంది. అయితే ఈ వార్తలను హమాస్ తోసిపుచ్చింది. ఆ శిబిరంలో తమ నేతలెవరూ లేరని పేర్కొంది. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడి తర్వాత, గాజాలోని హమాస్ నెట్‌వర్క్‌పై ఐడిఎఫ్ విరుచుకుపడింది. ఈ యుద్ధం ఆరంభం నుంచి ఇప్పటి వరకు గాజా స్ట్రిప్‌లో హమాస్‌కు చెందిన 11వేలకుపైగా లక్ష్యాలపై తాము దాడుల చేశామని ఇజ్రాయెల్ ఆర్మీ వెల్లడించింది. మరోవైపు గాజాలో ఇజ్రాయెల్ భూతల దాడులు విస్తరిస్తోంది. ఈ క్రమంలో జరిగిన ఘర్షణల్ల 9 మంది సైనికులు మరణించినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. మరో ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడినట్లు పేర్కొంది. దీంతో ఈ యుద్ధంలో ఇప్పటి వరకు ఇజ్రాయెల్ వైపు 326 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు.

### ఇజ్రాయెల్‌తో సంబంధాలను తెంచుకున్న బొలీవియా!

ఇజ్రాయెల్‌తో వివిధ దేశాల దౌత్య సంబంధాలను, హమాస్‌తో యుద్ధం తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. తాజాగా బొలీవియా దేశం ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకుంది. మరో రెండు లాటిన్ అమెరికా దేశాలు కూడా తమ రాయబారులను వెనక్కి పిలిపించాయి. 'ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకోవాలని బొలీవియా నిర్ణయించుకొంది. ఇజ్రాయెల్ సైన్యం గాజాలో దూకుడుగా చేస్తున్న సైనిక చర్యను ఖండిస్తూ ఈ నిర్ణయం తీసుకొన్నాం' అని ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఫ్రెడ్డీ మమానీ ప్రకటించారు. అంతేకాకుండా గాజా పట్టీకి మానవతా సాయాన్ని పంపిస్తామని బొలీవియా మినిస్టర్ ఆఫ్ ప్రెసిడెన్సీ మారియా నెలా ప్రకటించారు. తక్షణమే ఇజ్రాయెల్ దాడులను ఆపేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ దాడుల్లో వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కొలంబియా, చిలీ కూడా గాజాలో ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ తమ రాయబారులను వెనక్కి పిలిపిస్తున్నట్లు ప్రకటించాయి. చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ట్విట్టర్‌లో స్పందిస్తూ, ఇజ్రాయెల్ పాల్పడుతున్న అంతర్జాతీయ మానవ హక్కుల ఉల్లంఘనలను ఏమాత్రం సహించలేమన్నారు. వామపక్ష ప్రభుత్వాలున్న లాటిన్ అమెరికా దేశాలు మొదటి నుంచి పాలస్తీనా పట్ల సానుభూతితో ఉన్నాయి. మరోవైపు మంగళవారం చైనాకు చెందిన అలీబాబా, బైదు కంపెనీలు తమ ఆన్‌లైన్ డిజిటల్ ప్రపంచ పటాల్లో మార్పులు చేశాయి. అయితే కొత్తగా అందుబాటులోకి తెచ్చిన మ్యాప్‌ల్లో ఇజ్రాయెల్ పేరును వెల్లడించకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ మ్యాప్‌లలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ సరిహద్దులు, పాలస్తీనా భూభాగాలను పేర్కొన్న ఈ సంస్థలు, ఇజ్రాయెల్ మ్యాప్ వద్ద ఆ దేం పేరును మాత్రం పేర్కొనలేదు. ఈ విషయాన్ని తొలుత అమెరికాకు చెందిన వాల్‌స్ట్రీట్ జర్నల్ గుర్తించింది. అయితే గాజాలో దాడులను చైనా వ్యతిరేకిస్తున్న వేళ ఈ మ్యాప్‌లు బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది.

### ఇజ్రాయెల్ - హమాస్ పోరు తర్వాత తొలిసారి బైడెన్-జిన్‌పింగ్ భేటీ!

అమెరికా, చైనా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు



కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ఈ నెలాఖరులో అగ్రరాజ్య అధినేత జో బైడెన్ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశం కానున్నారు. ఈ భేటీని అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ధ్రువీకరించింది. కాగా ఇజ్రాయెల్-హమాస్ పోరు నేపథ్యంలో ఈ దేశాధినేతల భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. నవంబరు చివర్లో శాన్‌ఫ్రాన్సిస్కో వేదికగా ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సదస్సులో భాగంగానే బైడెన్, జిన్‌పింగ్ భేటీ జరగనున్నట్లు శ్వేతసౌధం మీడియా కార్యదర్శి జీన్ పెర్రీ వెల్లడించారు. 'జిన్‌పింగ్‌తో భేటీ కోసం తాను ఎదురుచూస్తున్నట్లు బైడెన్ తెలిపార' అని పెర్రీ పేర్కొన్నారు. అయితే వీరిద్దరి మధ్య ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం అంశం చర్చకు వస్తుందా? లేదా అన్నదానిపై వైట్‌హౌస్ స్పష్టతనివ్వలేదు. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా పూర్తి మద్దతు ప్రకటిస్తున్న విషయం విదితమే. ఇటీవల బైడెన్ టెల్ అవీవ్‌కు వెళ్లి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సమావేశమయ్యారు. మరోవైపు డ్రాగన్ పాలస్తీనీయులకు మద్దతుగా వ్యాఖ్యలుచేసింది. 'ఇజ్రాయెల్‌కు తమ దేశాన్ని రక్షించుకునే హక్కు ఉంది. కానీ అది అంతర్జాతీయ మానవతా చట్టాల పరిధికి లోబడి మాత్రమే ఉండాలి' చైనా ఇజ్రాయెల్‌కు సూచించింది. అంతేకాకుండా పాలస్తీనాను స్వతంత్ర దేశంగా మార్చడమే ఈ యుద్ధానికి ఏకైక పరిష్కారమని ఇటీవల చైనా పునరుద్ఘాటించింది. మరోవైపు శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగే అపెక్ సదస్సుకు భారత్ ప్రధాని నరేంద్ర మోడీని కూడా బైడెన్ ఆహ్వానించారు. అయితే ఈ సదస్సుకు మోడీ స్థానంలో కేబినెట్ స్థాయి మంత్రి హాజరయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.



### గాజా.. ఇది వేలాది మంది చిన్నారుల శ్మశాన వాటిక

ఇజ్రాయెల్ జరుపుతోన్న దాడుల్లో గాజాలో రోజుకు సరాసరి420 మంది చిన్నారులు మరణిస్తే లేదా గాయాలపాలవుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇజ్రాయెల్- హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధం రోజురోజుకి భీకరంగా మారుతోంది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న ప్రతి దాడుల్లో నిత్యం వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. యుద్ధం మొదలైన పక్షం రోజుల్లోనే ఇరువైపుల మరణాల సంఖ్య 10వేలు దాటినట్లు అంచనా గాజాలోనే ఈ సంఖ్య 8వేలు దాటింది. ఈ భీకర పోరులో అభం శుభం తెలియని చిన్నారులు బలవుతుండటం యావత్ ప్రపంచాన్ని కలచివేస్తోంది. రోజుకు సరాసరి 420 మంది చిన్నారు మరణించడమో, గాయాల పాలవుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇలా వేలమంది చిన్నారుల మరణంతో గాజ్జా చిన్నారుల శ్మశాన వాటికగా మారిందని ఐరాస చిన్నారు విభాగం యునిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ యుద్ధంలో పక్షం రోజుల్లోనే చిన్నారు మరణాలు సంఖ్య పదులు, వందలలోన మొదలై వేల సంఖ్యకు చేరుకోవటం ఆందోళనకరం ఇప్పటి వరకు 3450 మందికి పైగ ఆ చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. సరాసరి రోజుకు 420 మంది ప్రాణాలు కోల్పోవడం/గాయపడటం భయంకరమైన విషయం ఈ సంఖ్య క్రమంగా పెరగడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. గాజా.. వేలమంది చిన్నారుల శ్మశాన వాటికగా మారింది. ప్రతి ఒక్కరికీ ఆదో ప్రత్యక్షనరకమని గాజలో చిన్నారు పరిస్థితి, మరణాలపై ఆందోళ వ్యక్తం చేస్తూ యునిసెఫ్ ఓ ప్రకటన విడుదల చేసింది. బాంబులు, మోర్టార్లకంటే ఎక్కువగా గాయలతో, మంచి నీళ్ల కోసం ఇక్కడి చిన్నారులు తీవ్ర ముప్పు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. గాజాలో 10 లక్షల కంటే ఎక్కువ మంది చిన్నారు. నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో సాధారణంగా వినియోగించే మంచినీటిలో 5శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉంది. చిన్నారు మరణాలు, ముఖ్యంగా గుక్కెడు నీటికోసం చంటిపిల్ల ఆరాటం పెను ముప్పుగా మారింది. డీహైడ్రేషన్‌తోనూ పిల్లలు చనిపోయే ప్రమాదం పొంచివుంది. గాయాలపాలవుతున్న చిన్నారుల విషయానికొస్తే.. ఇప్పటివరకు 6300 మంది పిల్లలు తీవ్రంగా గాయపడానదరు. ఓవైపు గాయాలు, మరోవైపు మానసిక భయాలు వారిని వెంటాడుతున్నాయి. సుమారు 8 లక్షలకు పైగా చిన్నారులకు ఆరోగ్యరక్షణ అవసరం. వారి భవిష్యత్తు మరో పీడలకు అని యనిసెఫ్ వెల్లడించి. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు మరిణించిన వారిలో 70శాతం మంది చిన్నారులు, మహిళలే ఉన్నట్లు తెలిపింది.

### గాజాలోని విదేశీయులకు ఊరట.. రఫా సరిహద్దు క్రాసింగ్ తెరిచిన ఈజిప్టు

ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో గాజా నగరం మురుభూమిని తలపిస్తోంది. ఇప్పటి వరకు
ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో గాజాలో 8,525 మంది మృతి చెందినట్లు హమాస్ ఆధీనంలోని ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే గాజాలోని రఫా సరిహద్దు క్రాసింగ్‌ను ఈజిప్ట్ తెరిచింది. దీంతో విదేశీ పాస్‌పోర్టు కలిగిన వ్యక్తులు ఈ సరిహద్దు ఉగండా ఈజిపన్టలోకి ప్రవేశిస్తున్నారు. మరోవైపు బాంబు దాడుల్లో గాయపడి, అత్యవసర చికిత్స అవసరమైన 81 మంది గాజా వాసులకు తమ దేవంలో చికిత్స అందించనున్నట్లు ఈజిప్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. అంబులెన్స్‌ల ద్వారా వారిని తీసుకొచ్చినట్లు వెల్లడించింది. గాజాలో 44 దేశాలకు చెందిన వారు నివస్తున్నట్లు సమాచారం. వీరిలో ఐక్యర్యాసమితి సహా 28 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఉన్నారు. గాజాపై ఇజ్రాయే దాడులు ప్రారంభమైన నాటి నుంచే రఫా సరిహద్దు క్రాసింగ్ తెరవడం ఇది రెండోసారి కొద్ది రోజులక్రితం మానవతా సాయం కింద ఆమెరికా అందించే సామాగ్రిని గాజాకు తరలించేందుకు ఈ సరిహద్దులను తెరిచారు. గాజాలో పరిస్థిలు రోజు రోజుకు దిగజారుతున్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న విదేశీ పౌరులు, ఇతర దేశాల పౌరసత్వం కలిగినవారు సురక్షితం ప్రాంతాలకు వెళ్లేందుకు వీలుగా రఫా సరిహుద్ద కాంగ్రెస్‌ను ఈజిప్ట్ తెరిచినట్లు అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు గాజాలో కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. గత ఐదు రోజుల్లో గాజాలో ఇది రెండో అతిపెద్ద అంతరాయమని మానవతా సాయం అందించే సంస్థలు తెలిపాయి. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో తమ సహాయక చర్యలకు ఇవి తీవ్ర అంతరాయం కలిగిస్తాయని మానవతా సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. గాజాలోపౌరులకు మానవతా సాయం కింద బుధవారం సహాయక సామానగ్రి అత్యవసరాలో కూడిన 200 ట్రక్కులు ఈజిప్ట్‌నుంచి గాజాకు చేరుకున్నాయి.

# జడ్జికి మరణశిక్ష విధించండి

## కోర్టును ఆశ్రయించిన వ్యక్తి

## అతడికి 6 నెలలు జైలుశిక్ష విధించిన కోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 1:**తన పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయమూర్తికి మరణశిక్ష విధించాలని కోరుతూ ఒక వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. పరిశీలించిన ధర్మాసనం, న్యాయమూర్తిని కించపరచడంతో పాటు కోర్టు ధిక్కారానికి పాల్పడినందుకు ఆ వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ.2,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే మరో ఏడు రోజులు జైల్లో ఉంచాలని ఆదేశించింది. పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌కు చెందిన నరేష్ శర్మ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్‌దాఖలుచేశారు. తనతోపాటు భారత ప్రజలపై తీవ్ర నేరాలకు పాల్పడిన కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ, ముంబై, బెంగళూరు పోలీసులు, సర్‌దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్, కేంద్ర మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌లపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేశాడు. కాగా, ఢిల్లీ హైకోర్టు సింగిల్ జడ్జి ఈ పిటిషన్‌ను కొట్టివేయడంతో పాటు ఆ వ్యక్తికి జరిమానా విధించారు. ఈ నేపథ్యంలో అతడు డివిజన్ బెంచ్‌కు అపీల్ చేశాడు. తనకు పరువు నష్టం కలిగించడంతో పాటు దేశద్రోహ నిర్ణయం తీసుకున్న ఆ న్యాయమూర్తికి మరణశిక్ష విధించాలని పిటిషన్‌లో కోరాడు. ఆ మహిళాజడ్జిపై పోలీస్ కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశాడు. మరోవైపు ఈ పిటిషన్‌ను పరిశీలించిన ద్విసభ్య ధర్మాసనం అపీల్ చేసిన వ్యక్తికి ఆగస్ట్‌లో షోకాజ్‌నోటీస్ జారీ చేసింది. హైకోర్టు మహిళా న్యాయమూర్తిపై నిరాధార ఆరోపణలు చేయడంతోపాటు ఆమెను దెయ్యంతో పోల్చినందుకు అతడిపై కోర్టు ధిక్కార చర్యలు ఎందుకు తీసుకోకూడదు అని ఆ నోటీస్‌లో ప్రశ్నించారు. ఐఐటి కాన్పూర్, ముంబైతోపాటు అమెరికాలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ చదివిన అపీల్‌దారుడు నరేష్ శర్మకు భారత రాజ్యాంగం, భారత చట్టాలపై గౌరవం లేకపోవడంపై జస్టిస్ సురేష్ కుమార్ కైట్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దిగజార్చడం, అనాగరిక పద్ధతిలో పిటిషన్ దాఖలు చేయడంపై మండిపడింది. అంతేగాక సిట్టింగ్ జడ్జిని కించపరిచే పదజాలం వాడినందుకు, కోర్టు ధిక్కారానికి పాల్పడినందుకు ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం నరేష్ శర్మకు ఆరు నెలలు జైలు శిక్ష , రూ.2,000 జరిమానా విధించింది. ఆ జరిమానా చెల్లించకపోతే మరో ఏడు రోజుల జైలులో ఉంచాలని అక్టోబర్ 31న తీర్పు ఇచ్చింది.



# డబ్ల్యుహెచ్‌వోలో బంగ్లా ప్రధాని కుమార్తెకు కీలక పదవి

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ప్రపంచ ఆరోగ్య సంస్థలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కుమార్తె సైమావాజెద్ కీలక పదవి చేపట్టనున్నారు. డబ్ల్యుహెచ్‌వో ఆగ్నేయ ఆసియా ప్రాంత తదుపరి రీజినల్ డైరెక్టర్‌గా వాజెద్ నామినేట్ అయ్యారు. ఈ మేరకు బుధవారం జరిగిన డబ్ల్యుహెచ్‌వో రీజినల్ కమిటీ 67వసమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవికి సైమా వాజెద్‌తో పాటు డబ్ల్యుహెచ్‌వో సీనియర్ అధికారి డా.శంభుప్రసాద్ ఆచార్య కూడా పోటీపడ్డారు. ఆయనను నేపాల్ ప్రతిపాదించింది. ఈక్రమంలోనే ఢిల్లీలో బుధవారం జరిగిన రీజినల్ కమిటీ సమావేశంలో దీనిపై ఓటింగ్ చేపట్టారు. ఇందులో వాజెద్‌కు అనుకూలంగా 8 ఓట్లు వచ్చాయి. ఆచార్యకు రెండు ఓట్లు వచ్చాయి. దీంతో వాజెద్‌ను నామినేట్ చేస్తున్నట్లు కమిటీ తీర్మానించింది. వచ్చే ఏడాది జనవరి 22,27 మధ్య జెనీవాలో జరిగే 154వ డబ్ల్యుహెచ్‌వో ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో ఆమె ఎన్నికను ఆమోదించనున్నారు. 2024 ఫిబ్రవరి 1 నుంచి వాజెద్ రీజినల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తమ ప్రకటనలో వెల్లడించింది. అయిదేళ్లపాటు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. తన ఎంపికపై సైమా వాజెద్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆమె ఆటిజం, న్యూరోడెవలప్‌మెంట్ డిజార్డర్ వంటి వ్యాధులపై బంగ్లా జాతీయ అడ్వైజరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఈ రీజినల్ కమిటీలో బంగ్లాదేశ్, నేపాల్‌తోపాటు భారత్, భూటాన్, ఉత్తరకొరియా, ఇండోనేషియా, మాల్దీవులు, మయన్మార్, శ్రీలంక, థాయ్‌లాండ్, తైమోర్ లెస్తే సభ్య దేశాలుగా ఉన్నాయి.

# భారత నావికాదళం బ్రహ్మోస్ క్షిపణి పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ, నవంబరు 1:** బంగాళాఖాతంలోని యుద్ధనౌక నుంచి సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్‌ను భారత నావికాదళం బుధవారం విజయవంతంగా పరీక్షించింది. కార్యాచరణ సంసిద్ధత కోసం జరిపిన టెస్ట్ ఫైరింగ్ సకాలంలో లక్ష్యాన్ని విజయవంతంగా చేరుకుంది. ఇండియన్ నేవీకి చెందిన తూర్పు కమాండ్‌లోని బంగాళా ఖాతంలో ఫైరింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఆర్‌క్లాస్ డిస్ట్రాయిర్ షిప్, దాని ఆయుధాలు పూర్తిగా దేశీయంగా తయారై ఆత్మనిర్భర్ భారత్‌కు, సముద్రంలో భారతనేవీ ఫైర్ పవర్‌కు సంకేతంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా చైనా పిఎల్ఏ నేవీనుంచి ఎదురయ్యే ప్రతికూలతలతో సహా అన్ని సవాళ్లను ఇవి సమర్ధవంతంగా ఎదుర్కొనున్నాయి. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఉన్నతాధికారుల సమాచారం ప్రకారం, భారత్, రష్యాసంయుక్త వెంచర్‌గా సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఉత్పత్తి చేస్తున్నాయి. వీటిని జలాంతర్గాములు, నౌకలు, విమానాలు, ల్యాండ్ ప్లాట్‌ఫాం నుంచి 2.8 మ్యాక్ వేగంతో, దాదాపు మూడు రెట్ల ధ్వని



వేగంతో ప్రయోగించవచ్చు. పిలిఫ్పీన్స్‌కు కూడా భారత్ ఎగుమతి చేస్తోంది.

# నేటి నుంచి కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలు.

## -ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు.

**ఆత్రేయపురం, నవంబర్ 1( ప్రభాత వార్త )**

కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఈ నెల 10 వరకు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈ ఓ ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఆయన బుధవారం ఆలయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం సుమారు 50 వేల మందికి పైగా భక్తులు, యాత్రికులు విచ్చేస్తున్నందున బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆగమ శాస్త్ర ప్రకారం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నేటి రాత్రి స్వామివారికి శేష వాహన సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 3న హంస వాహన సేవ, 4న హనుమద్ వాహన సేవ , 5న సింహ వాహన సేవ, 6న గరుడ వాహన సేవ, 7న సూర్యప్రభ, చ %శీ% ద్రప్రభ వాహన సేవలు, 8న గజవాహన సేవ, 9న అశ్వవాహన సేవ, 10న ఏకాంత సేవతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చి ర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అలాగే ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవి దేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్య కుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కే శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, సెనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ పర్యవేక్షకులు, శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ అర్చకులు ఉత్సవాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.



# జాతీయ స్థాయి అందాల పోటీల్లో విన్నర్ గా నిలిచిన నిహారిక

**మామిడికుదురు.నవంబర్01 ప్రభాతవార్త.**




మోంటీ ప్రొడక్షన్ ఆధర్యంలో రాయల్ ప్యాలెస్ రోటరీ క్లబ్ సహకారంతో విశాఖపట్నంలో జరిగిన జాతీయస్థాయి అందాల పోటీల్లో దేశవ్యాప్తంగా అనేకమంది హాజరు కాగా గార్జియస్ ఆఫ్ మిస్టీన్ ఇండియా 2023 విన్నర్ గా తెలగారెడ్డి నిహారిక నిలిచింది.డా.బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడి కుదురు మండలం లోని పాశర్లపూడిలంక నిహారిక స్వగ్రామం. ప్రస్తుతం విశాఖపట్నం లో ఉంటూ ఆకాష్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది.నిహారిక కూచిపూడి లో దేశంలో అనేక ప్రదర్శనలు ఇచ్చి మిస్ ఉత్తరాంధ్ర, బ్రైడ్స్ ఆఫ్ ఇండియా రన్నర్ గా నిలిచింది.

# అమరజీవి పొట్టి శ్రీరాములకు తెలుగువారందరూ ఋణపడి ఉండాలి

## - ఒమ్మి రఘురామ్



**జగ్గంపేట నవంబర్ 1 ప్రభాతవార్త**

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యులు, ఆంధ్రరాష్ట్ర అవతరణ కు ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగుభాష మాట్లాడేవారంతా ఋణపడి ఉండాలని ప్రముఖ విద్యా వేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. బుధవారం స్థానిక గ్రామ సచివాలయం 1 లో పంచాయితీ కార్యదర్శి గణేషుబాబు ఆధ్వర్యంలోను, జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వసంతకుమార్ అధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ప్రతీ ఏడాది నవంబరు 1వ తేదీన జరుపుకుంటామని,ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్‌గా మారిందని, దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన నిజమైన రోజని, ఆ రోజునే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటూ వచ్చామన్నారు. అయితే, 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌గా రెండు రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత గత చంద్రబాబు ప్రభుత్వం సంప్రదాయంగా వస్తున్న అవతరణ దినోత్సవాన్ని నిర్వహించలేదన్నారు. అయితే, ఏపీలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరజీవి త్యాగాన్ని గుర్తించి, మళ్లీ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారన్నారు.

# తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడిన త్యాగమూర్తి శ్రీ పొట్టిశ్రీరాములు

## .జిల్లా కలెక్టరు డా. మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడటం కోసం తెలుగు ప్రజలకు ఒక రాష్ట్రం ఉండాలానే లక్ష్యంలో దీక్షను చేపట్టి ప్రాణాలను అర్పించిన త్యాగమూర్తి అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు అని వారిని స్మరించుకోవడం మన కారవ్యమని పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్, జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత అన్నారు.

బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టరు డా. కే.మాధవీలత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలక్టరేట్ స్పందన హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎం పి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు రెండు నెలల పాటు ఉపవాస ఉంటూ దీక్ష చేయగా కేంద్ర ప్రభుత్వం భాషా ప్రయుక్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని, తెలుగు జాతిని పరిరక్షించుకోవడానికి ప్రాణత్యాగం చేసిన మహనీయుడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అందరూ కృషిచేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ డా. కె.మాధవీలత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకులు పొట్టి శ్రీరాములు అని స్మరించారు. భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన మహనీయుడు ఆయన అని కీర్తించారు. తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ఒక రాష్ట్రంగా ఏర్పాటు ఉద్దేశ్యంతో శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రతి కార్యక్రమంలో మనకు స్వాతంత్ర్యాన్ని ఇచ్చిన స్వాతంత్ర్య సమరయోధులు గురించి, తెలుగు రాష్ట్రం కొరకు పోరాడిన మహానుభావులను స్మరించుకుంటామన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా అధికారులందరూ ప్రజలకు మంచి సత్ఫలితాలను ఇచ్చే విధంగా సేవాకార్యక్రమాలను చేయాలన్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా నేడు భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ కు ఒక ప్రత్యేక స్థానంలో ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా నేడు నూతనంగా ఏర్పడిన తూర్పుగోదావరి జిల్లాను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. త్యాగధనుల స్ఫూర్తితో అధికారులు ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదామన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అలాంటి నాయకులను ఈ తరం ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని యువతరానికి పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరు మాధవీలత ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

ఈ సందర్భంగా ఫీచర్ కిట్స్ చిన్నారులు ఆంధ్రా వైభవాన్ని వివరిస్తూ కమలాలయ దేవి అంటూ గేయ గీతంలో





చేసిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సాంస్కృతి ప్రదర్శన చేసిన చిన్నారులకు యంపి. కలెక్టరు, ఎస్పీ, కమీషనరు, జేసీ చేతుల మీదుగా శాలువాను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ పి. జగదీష్, జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్, మున్సిపల్ కమీషనర్ క్. దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్, డి ఆర్ ఓ జి. నరసింహులు, డీ సీ సీ బి చైర్మన్ ఆకుల వీర్రాజు, మాజీ రూడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామినాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు యం.భానుప్రకాష్ రెడ్డి, పి. సువర్ణ, డియంహెచ్ఓ డా. కె.వేంకటేశ్వరరావు, డిసిహెచ్ఒ డా. ఎమ్. సనత్ కుమారి, సీపీఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు, పశు సంవర్ధక శాఖ అధికారి ఎస్ జీ టి సత్యగోవిందం, డ్వామా పి.జగదాంబ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కె. విజయ కుమారి,డి ఈఓ ఎస్. అబ్రహం, డి ఎల్ డిఓలు పి. వీణాదేవి,శాంతా మని, సివిల్ సప్లై జిల్లామేనేజరు ఏ. కుమార్, డీఎస్ఓఎస్ ఈ పి ఆర్ ఎ బి వి ప్రసాద్, ఎస్ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ డి. బాల శంకర రావు పలువురు జిల్లా శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తాం...

## - మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, - జనసేన పీఏసీ సభ్యులు పంతం నానాజీ

**కాకినాడ రూరల్ ,కరప నవంబర్ 1(ప్రభాతవార్త):**

రాష్ట్రంలో దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామనికాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి, జనసేన పీఏసీ సభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం కొంగోడు గ్రామంలో తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి కార్యాచరణలో భాగంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో జనసేన పీఏసీ సభ్యులు పంతం నానాజీ పాల్గొని టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరాచక పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిన వైసీపీని ఇంటికి పంపడమే ప్రధాన ఎజెండాగా ఎన్నికలకు వెళ్లాలని తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు నిర్ణయించారన్నారు. అందుకుగాను ఎటువంటి భేషజాలకు పోకుండా, అరమరికలు లేకుండా పనిచేయాలని, పొత్తులో భాగంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే టికెట్ ఎవరికిచ్చినా కలిసి కట్టుగా పనిచేసేందుకు కార్యవర్గం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి కార్యకర్త కూడా వైసీపీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోవు ఎన్నికల్లో జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. అనంతరం టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలుపరిచే సంక్షేమ పథకాలను వివరించారు. టిడిపి సీనియర్ నాయకులు వనుం నారాయణరావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, జనసేన కాకినాడ రూరల్ ఇన్‌ఛార్జి పంతం నానాజీలకు గజమాలవేసి ఘన స్వాగతం పలికారు.

సర్పవరం గ్రామంలో ఇంటింటికి జనసేన, తెలుగుదేశం ఉమ్మడి ప్రచారం

మండలంలోని సర్పవరం గ్రామంలో బుధవారం జనసేన పార్టీ నాయకులు పుల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో



తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ పట్టా ప్రకాష్ గౌడ్ టీడీపీ నాయకులు కోటగిరి మహేంద్ర బాబు, ఆట్ల గోవింద రాజు, పంపన కన్నారావు, పులపకూర శుభ మహేష్, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, బొజ్జ భవాని సాంబశివరావు, యనమదల వెంకటలక్ష్మి దొరబాబు, గుత్తుల లక్ష్మి, పలివెల గాయత్రి, నాగం బాబులు, వై సుకుమార్, దొమ్మేటి వెంకటరమణ, ఎలగా లోవరాజు, వెంకీ వీరబాబు కొమిరిశెట్టి నరసింగరావు,గొల్లపల్లి బుజ్జి జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బండారు మురళి, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ నక్క గోవింద్, జనసేన పార్టీ నాయకులు తాటికాయలు వీరబాబు, కోన వీరభద్రరావు, సిరంగు శ్రీనివాసరావు, వీరంరెడ్డి ముత్యాలరావు, ఎర్రంశెట్టి ప్రసాద్, సుందర సత్తిబాబు, దౌవులూరి వీర వెంకట సత్యనారాయణ మరియు భారీ ఎత్తున టీడీపీ, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శానిటేషన్ పై , ఆస్తి మదింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిధిలోని ధవళేశ్వరం తదితర గ్రామాల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, గ్రామాల్లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ నేపథ్యంలో పరిశుభ్రత పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. గ్రామాల ఆర్థిక అభివృద్ధి కోసం గృహాలకు, వ్యాపార కూడలకి అసెస్మెంట్ అంచనా వేసి వెయ్యల్సి ఉందన్నారు. చాలా ఇళ్ళు, వాపార సముదాయాలు ఉన్నా వాటికి ఆస్తి పన్ను విధించడం జరగక పోవడం గుర్తించడం జరిగిందన్నారు. అంచనా వేసిన గృహాలకు, వ్యాపార సముదయాలు కలిగిన గృహాలకు ఒకే రకమైన పన్నులు వసూలు చేస్తున్న ఘటనల నేపథ్యంలో వాటిని క్రమబద్ధీకరణ చెయ్యాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పై విషయాలలో ఆలక్ష్యం వహిస్తే అటువంటి వారి పై క్రమ శిక్షణ తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో ఇప్పటికే క్షేత్ర స్థాయి లో పంచాయతీ ల పనితీరు పై సమగ్ర నివేదికను రూపొందించడం జరిగిందన్నారు. ట్రై సైకిల్స్ మరమ్మత్తులు పూర్తి చేయాలి, లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, అడ్వర్టైజ్మెంట్ కలెక్షన్ పన్నుల విషయంలో పారదర్శకంగా పన్నుల విధింపు చేపట్టాలి. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు పి. సువర్ణ, ఎమ్.భాను ప్రకాష్, డిపివో జేవి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపురం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వాములకు బిక్ష ఏర్పాట్లు

**కాకినాడ రూరల్,నవంబర్ 1(ప్రభాతవార్త):**

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో వేంచేసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద జనసేన పార్టీ నాయకులు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో గంగుమళ్ల నాగు గురుస్వామి ఆశీస్సులతో ప్రతిరోజు సుమారు 600 మంది స్వాములకు బిక్ష ఏర్పాట్లు చేశారు. గత పది సంవత్సరాల నుండి నిర్విరామంగా స్వాములకు మధ్యాహ్నం బిక్ష అందిస్తున్నామన్నారు. కార్తీక మాసం చివరి రోజు వరకు అన్న ప్రసాదాన్ని వితరణ చేయడం జరుగుతుందని మాదారపు సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మాదారపు తాతాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదానం కమిటీ సభ్యులు తలాటం సత్యనారాయణ, జొన్నలగడ్డ మురళి, బత్తుల గణపతి, మోటుపల్లి శ్రీను, కోలా నాని, కాకి ప్రసాద్ ,చోడిశెట్టి శివ, యేసు సోమేశ్వరరావు, సత్తిబాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు

**కాకినాడ రూరల్,నవంబర్ 1(ప్రభాతవార్త):**

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అమరజీవి అని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. రమణయ్యపేట ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎంతో కృషి చేశారని, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు మూలపురుషుడు పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం అభివృద్ధి అందించడమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ , యాళ్ళ సుబ్బారావు, తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, వైసీపీ నాయకులు గంజా సత్యనారాయణ, సారధి తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ నాలో సెమిస్టర్ ఫలితాల్లో దీప్తి ప్రభంజనం

**మామిడికుదురు.నవంబర్01 ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నూతనంగా ప్రవేశపెట్టిన ఆంగ్లమధ్యమం విద్యా విధానంలో తొలి బ్యాచ్ కు చెందిన నాల్గో సెమిస్టరు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.వి.వి.సత్యనారాయణ చెప్పారు. రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ విద్యాలయం మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో తమ విద్యార్థులు కోనసీమలోనే అగ్ర స్థానంలో నిలిచారన్నారు. అంతేకాకుండా బీఎస్సీ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు ఉమ్మడి తూర్పు గోదావరిలోనే అత్యుత్తమంగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు. నేటి సాంకేతిక రంగలో ఎలక్ట్రానిక్స్ లో ప్రాధాన్యత సంతరించుకున్న మైక్రో ప్రాసెసర్, మైక్రో కంట్రోలర్ విభాగంలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో పాటుగా 10/10 గ్రేడ్ సాధించారని వివరించారు. బీఎస్సీ (బీజెడ్సీ) విభాగానికి చెందిన గుబ్బల మౌనిక 9.9 గ్రేడ్ పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. బీఎస్సీ (ఎంపీసీఎస్) విభాగానికి చెందిన విద్యార్థినిలు నార్ని వందన లీలా దుర్గ,గూటం దివ్య 9.8 గ్రేడ్ పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. అలాగే బీఎస్సీ ఎంపీసీఎస్ విద్యార్థులు కడలి రాజశ్రీ,మొల్లేటి తేజస్వి,నిషాత్ ఫాతిమా,చెల్లుబోయిన హారిక 9.7 గ్రేడ్ పాయింట్లతో తృతీయ స్థానం పొందారన్నారు.ఎలక్ట్రానిక్స్ విభాగం నుంచి తిరుమాని నాని 9.6 గ్రేడ్ తో,బీకామ్ నుంచి బొలిశెట్టి సుజాత 9.5 గ్రేడ్ తో, బీబీఏ నుంచి సీహెచ్. దివ్య శ్రీ 9.5 గ్రేడ్ తో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. వీరుతో పాటుగా మరో 37 మంది 9గ్రేడ్ పాయింట్లు దాటి మార్కులు పొందారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులకు కూడా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సబ్జెక్ట విభాగాధిపతులు మోకా రంగారావు, వాసంశెట్టి నాగరాజు, కోడూరి వెంకటేష్, యాలంగి రవికుమార్, డాక్టర్ వై.వి.ఎస్.ప్రసాద్, బి.సృజన, ఎన్.పూర్ణశ్రీ, రాధ, వనిమిశెట్టి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎస్వీ కాలేజిలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

**అమలాపురం టౌన్, నవంబర్ 01 ప్రభాతవార్త.**

స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల నందు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు పొట్టి శ్రీరాములు చిత్ర పటాన్ని కి పూల మాలలతో నివాళు ర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ పలం కారణంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.అర్.ఎన్ నరసింహారావు, ప్రిన్సిపాల్ మనోహర్, వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్, ఎండీ కె. శ్రావణ్ దిలీప్, యాలంగి వరప్రసాద్, కవి సామ్రాట్ సంసోన్, చోడే జాన్ పాల్, సూర్యకుమారి, పార్వతి, అనూరాధ,బి. శ్రీనివాస్,వెంకటేష్,నాగరాజు, వాణి, స్నేహిత,సునీల్,సత్య, కవిత,దివ్య తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ గ్యారెంటీ,ఇది బాబు గ్యారెంటీ.

**మామిడికుదురు. నవంబర్01 ప్రభాతవార్త.**

పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని పాసర్లపూడి,పెదపట్నం, అప్పనపల్లి,లూటుకుర్రు గ్రామాలలో బుధవారం భవిషత్ గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.దీనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ మద్దాల పెద్దకాపు,ఐటీడీపీ అధ్యక్షురాలు చుట్టుగుల్ల దుర్గావతి, చుట్టుగుల్ల కిషోర్,మల్లాడి విష్ణు, గంధం భాస్కర్రావు, కొల్లు ఏడుకొండలు, పడాల త్రిమూర్తులు,పాసర్లపూడి నాగేశ్వరరావు,మార్లపూడి దొరబాబు,పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.. సర్పంచి శాంతకుమారి..

**అంబాజీపేట, నవంబర్ 1, ప్రభాతవార్త..**



పరిశుభ్రతను పాటించి, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి అన్నారు. మాచవరం దొమ్మేటివారిపాలెంలో పారిశుద్ధ్య పనులనుబుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగాసర్పంచి శాంత కుమారి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో విష జ్వరాలతో పాటు, డెంగ్యూ జ్వరాలు అధికంగా వ్యాపిస్తు న్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలో బ్లీచింగ్ ను చల్లి, దోమల మందును పిచికారి చేస్తున్నారని, పంచాయతీ పరిధిలో ఏర్పడిన 'చెత్త' సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తు న్నామని, దీనిలో భాగంగా మండల, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. త్వరలోనే 'చెత్త' సమస్యకు పరిష్కార మార్గం దొరుకుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ్య పనులు చేపట్టకపోతే రిలే నిరాహార దీక్ష చేపడతాం..

**అంబాజీపేట, నవంబర్ 1, ప్రభాతవార్త..**



చెత్త కుప్పలతో, వీధుల్లో పారుతున్న మురుగు నీటితో కంపుకొడుతూ దర్శనమిస్తున్న మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోతే రిలే నిరాహార దీక్ష చేపడతామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెల్లి వెంకటరమణ హెచ్చరించారు. గుట్టలుగా పేరుకుపోయిన చెత్తపై వాలిన దోమల కాటుతో గ్రామ ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నామాచవరం పంచాయతీ పాలకవర్గం, గ్రామ,మండల అధికారులు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్‌పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇటీవల అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందనలో గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని వినతి పత్రంఇచ్చినా నేటికి పట్టించుకోలేదని వెంకటరమణ స్థానికవిలేకర్లకు బుధవారం తెలిపారు. గ్రామంలో ప్రధాన రహదారులపై చెత్త పేరుకుపోయిందని, డ్రైనేజీల్లో మురుగు నీరు పారక పోవడంతో రహదారుల పైకి వస్తుందన్నారు. తక్షణమే పంచాయతీఅధికారులు, పాలకవర్గం స్పందించి కొండల్లా పేరుకుపోయిన చెత్తనుతొలగించేందకు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఈ నెల 3న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యాలయం ఎదట రిలే నిరాహార దీక్ష చేస్తామని వెంకటరమణ తెలిపారు.

# ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగిన వ్యతిరేకవర్గం

**రౌతులపూడి, నవంబర్ 1 ( ప్రభాతవార్త ):**



ప్రతిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పాలనపై ఆయన వ్యతిరేక వర్గం నిప్పులు చెరిగారు. బుధవారం మండలంలోని లచ్చిరెడ్డి పాలెంలో సర్పంచ్ చిట్రా రవణమ్మ అధ్య క్షతన వారు ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ఏలేశ్వరం, రౌతులపూడి ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి, గంటిమళ్ల రాజ్యలక్ష్మి, అన్నవరం ట్రస్ట్ మాజీ మెంబర్ వాసిరెడ్డి జమీలు, పోలుపర్తి తాతాజీ, కొప్పుల బాబ్జి, అలమండ నాగేంద్ర, అర్జున్ రావు తదితరులు ఎమ్మెల్యే పై విరుచుకు పడ్డారు. పార్టీ కోసం పని చేసి, అదే పార్టీలో గెలిచిన వారిని పక్కన పెట్టి ఎమ్మెల్యే అనుచరులకు పగ్గాలు ఇచ్చి పెత్తనం చేయించడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. సొంత పార్టీ వ్యక్తులపై కక్ష సాధింపు చేసే ఈ ఎమ్మెల్యే మనకు అవసరమా అని వారు సభికులను అడిగారు. రాబోయే ఎన్నికల్లో సీటు ఇవ్వకపోతే మొట్టమొదటిగా పార్టీ మారే వ్యక్తి మీరేనన్నారు. వరుపుల సుబ్బారావు అండదండలతో అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే అయ్యారు. మీలాగే పదవులు పొందిన అందరికీ సమన్యాయం ఇవ్వాలి. అధికారం అంతా మీ చేతుల్లో పెట్టుకుని చలాయిస్తున్నారు. నియోజవర్గంలో అభివృద్ధికి, సామాజిక సేవకు బ్రాండ్ అంబాసిడర్ వరుపుల సుబ్బారావు అని పలువురు కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే పాలనకు చరమగీతం పాడడానికే ఈ సమావేశాలు నిర్వహించినట్లు వారంతా పేర్కొన్నారు.

# త్వరలో మత్స్యకారుల ఖాతాలో డబ్బులు జమవుతాయి ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం నవంబర్1, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానంలోని మత్స్యకారులకు త్వరలోనే వేట నిషేధ నష్టపరిహారం ఖాతాలో డబ్బులు జమవుతాయని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. పుదుచ్చేరి విమోచన దినోత్సవం సందర్భంగా యానం విచ్చేసిన ప్రజా పనుల శాఖ మంత్రి లక్ష్మీనారాయణ దగ్గరకు యానంలోని మత్స్యకార గ్రామాల పెద్దలను స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తీసుకుని వెళ్లారు. మత్స్యకారులకు ఓ ఎన్ జి సి నష్టపరిహారం త్వరగా రాక మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే గొల్లపల్లి సమస్యను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈనెల ఆఖరుకు గాని డిసెంబర్ మొదటి వారంలో గాని నష్టపరిహార డబ్బులు ఖాతాలో జమవుతాయని తెలిపారు.



# కంటి వెలుగు శిబిరంలో గందరగోళం..

## మూగబోయిన ఇసీజీ...

**అమలాపురం రూరల్, నవంబర్ 1 (ప్రభాతవార్త) :**

అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి హైస్కూల్లో బుధవారం జరిగిన సమనస గ్రామానికి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ప్రజల గుండె నాడి చూసే ఇసీజీ పరికరం మూగబోయింది. దాంతో ఇసీజీ తీయించుకునేందుకు వచ్చిన గుండె సంబంధిత రోగులు చేసేదేమీ లేక వెనుదిరిగారు. ఇసీజీ గది వద్దకు వచ్చే రోగులకు సమాధానం చెప్పేందుకు కూడా అక్కడ వైద్య సిబ్బంది కరువయ్యారు. దాంతో ఇసీజీకి కేటాయించిన గది వెలవెల బోయింది. అదేవిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ప్రజా ధారణ పొందుతున్న జగనన్న కంటి వెలుగు శిబిరంలో గందరగోళం చోటుచేసుకుంది. కంటి పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే రోగులను క్రమ పద్ధతిలో పంపించకుండా పలువురు సిబ్బంది వారికి నచ్చిన వారిని ముందుగా పంపించడంతో గందరగోళం ఏర్పడింది. ఒకరిపై మరొకరు కేకలు వేసుకోవడంతో కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చరిష్మా చేసేదేమీ లేక బయటికి వచ్చేసారు. ఈ విషయం తెలుసుకున్న టీం లీడర్ గా వ్యవహరిస్తున్న ఈఓపీఆర్డీ మల్లిఖార్జునరావు జోక్యం చేసుకున్నారు. ఆయన స్వయంగా రంగంలోకి దిగారు. రోగులు క్రమ పద్ధతిలో వెళ్లేలా చర్యలు తీసుకోవడంతో గందరగోళం కాస్త సర్దుమణిగింది. దాంతో డాక్టర్ చరిష్మా యధావిధిగా కంటి వైద్య పరీక్షలు చేశారు. తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ళ రమేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్, ఎంపీటీసీ ఉడుము రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు మొసలి స్పర్జన్ రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య విభాగాలను డాక్టర్ శ్రీకాంత్ పరిశీలించారు. కంటి వెలుగు శిబిరంలో ఒకే డాక్టర్ వైద్య పరీక్షలు చేయడం కష్టం సాధ్యంగా మారడంతో అదనంగా మరో కంటి వైద్య డాక్టర్ ను ఏర్పాటు చేసేలా డాక్టర్ శ్రీకాంత్ చొరవ తీసుకున్నారు. దాంతో ఇద్దరు డాక్టర్లు రోగులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. ఐసీడీఎస్ అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికహారం స్టాల్స్ ను ప్రజా ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతం చేశారు. శ్రీమంతం విశిష్టతను ఈఓపీఆర్డీ మల్లిఖార్జునరావు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిళ్ళపల్లి పణికుమార్ ,కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# పాన్ షాప్ యజమానికి వర్తక సంఘం 54వేలు ఆర్థిక సాయం

**యానం నవంబర్ 1, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం లోని పాన్ షాప్ యజమానికి యానం వర్తక సంఘం, లిక్కర్ అసోసియేషన్ 54,000 ఆర్థిక సాయం అందించారు. నవంబర్ 18వ తేదీన పాత బస్టాండ్ లోని పాన్ షాప్ యజమాని కాకి నాగేశ్వరరావు ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇల్లు ఇంట్లో ఉన్న వస్తువులు కాలి బూడిద అయ్యాయి. తోటి వ్యాపారస్తుని ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో వెంటనే స్పందించిన యానం వర్తక సంఘం ప్రెసిడెంట్ మాజేటి సత్యభాస్కర్, నల్ల వెంకన్న ఆర్థిక సహాయాన్ని కాకి నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపగంటి గోపాలకృష్ణ, గాజుల బాబి, అద్దేపల్లి కృష్ణ, కాపగంటి జయ బాబు, తాజుద్దీన్ ,బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు బెయిలు

## -ధర్మానికి దక్కిన తొలి విజయం

## -మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు

**గండేపల్లి నవంబర్ 1 (ప్రభాతవార్త)**

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులో గత 52 రోజులుగా నిర్బంధంలో ఉండి మధ్యంతర బెయిల్ వచ్చిన సందర్భంగా గండేపల్లి మండలం సింగారం పాలెం గ్రామంలో అర్ధరాత్రి వరకు మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు.కేక్ కట్ చేసి , మిఠాయిలు పంచుతూ సంబరాలు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పోతుల మోహనరావు మాట్లాడుతూ ఎటువంటి తప్పు చేయని టిడిపి అధినేత చంద్రబాబుపై ఆధారాలు లేకుండా తప్పుడు కేసు పెట్టి 52 రోజులపాటు జైల్లో ఉంచి సైకో సీఎం జగన్మోహన్ రెడ్డి పైశాచికానందం పొందారని, అయితే న్యాయం గెలిచి న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరైన నేపథ్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ వస్తుందన్న ఉద్దేశంతో హడావుడిగా ఆయనపై మరో తప్పుడు కేసు బనాయించారని మోహన్ రావు ధ్వజమెత్తారు. చంద్రబాబుపై పెట్టిన ఏ అక్రమ కేసు నిలబడదని, ఆయనను ఇక ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజాక్షేత్రంలో చంద్రబాబు ఉంటే తాను చిత్తుగా ఓడిపోతానన్న భయంతో సైకో సీఎం జగన్ ఆయనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆయన ఆరోగ్య రీత్యా, ఆయన వయసు రీత్యా కూడా న్యాయస్థానాలు ఆలోచించి బెయిల్ ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కలసి రేపు రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని ఇక్కడ జ్యోతుల నెహ్రూ ఘన విజయం సాధించి ఈ రాష్ట్రాన్ని, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో అవినీతి వ్యతిరేక సదస్సు

**గండేపల్లి నవంబర్ 1 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వేమగిరి వారు సంయుక్తంగా నిర్వహించిన అవినీతి వ్యతేరేక సదస్సు నిర్వహించారు.ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ టి వి ఎస్ కుమార్ అద్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అందరు దేశాభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేయాలి అని అవినీతి రహిత నవసమాజ నిర్మాణానికి పాటుపడాలి అని పిలుపునిచ్చారు. సమావేశానికి ముఖ్య అదితిగా హాజరయిన పవర్ గ్రిడ్ డి జీ ఎం వి.సత్యవర్ధన్ మాట్లాడుతూ జాతినిర్మాణం లో నేటి యువతరం ఎంతో కీలకం అని అటువంటి యువతరంతోనే అవినీతి లంచగొండితనం వంటి సామాజిక రుగ్మతల లేని భారతావని సాధ్యం అని తెలియచేసారు. సమావేశంలో అవినీతికి నో చెప్పండి –దేశాభివృద్ధికి కట్టుబడి ఉండండి అనే అంశంపై విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసాలు పలువురిని ఆకట్టుకొన్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు అందరు అవినీతి రహిత సమాజానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ పూనారు. ఈ సమావేశంలో పవర్ గ్రిడ్ ఇంజనీర్ ఎ ఎస్ ఎన్ మూర్తి, ఆదిత్య కళాశాల డీన్ ఎ వి మాధవ రావు , ప్లేసెమెంట్ ఆఫీసర్ కె.పవన్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.




# ఘనంగా పుదుచ్చేరి విమోచన దినోత్సవం వేడుకలు

**యానం నవంబర్ 1, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జివింసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో జాతీయ జెండాను పుదుచ్చేరి ప్రజా పనుల శాఖ మంత్రి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం యానం అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం శాంతి కపోతలను పైకి ఎగరవేసి, మువ్వన్నెల బెలూన్లను గాలిలోకి వదలరు. అనంతరం పోలీసులు నుండి గౌరవ వందనం స్వీకరించారు.యానాం పోలీస్, ఇండియన్ రిజర్వ్ బెటాలియన్, హోంగార్డ్స్, ఎస్ టి పిపి జూనియర్ కాలేజ్, శ్రీ సాయి జూనియర్ కాలేజ్ విద్యార్థులు వివిధ స్కూల్ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు. మార్చి ఫస్ట్ నిర్వహించిన వారిలో యానం పోలీస్ శాఖ ప్రథమ బహుమతి,ద్వితీయ బహుమతి ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ లభించింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రథమ బహుమతి యానం బాల భవన్ కి ,ద్వితీయ బహుమతి యానం పబ్లిక్ స్కూల్ కి,తృతీయ బహుమతి యానం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కి లభించింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ , పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఎం కృష్ణారావు ,ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి, ఎస్పీ రఘునాయాగం, మున్సిపల్ కమిషనర్ అరుణ్ ప్రకాశం, ప్రజా పనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీర సెల్వం, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.





# 25 వార్డులో జగనన్న సురక్ష

**అమలాపురం టౌన్, నవంబర్ 01 ప్రభాతవార్త.**

ఏపి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం కోసం మంచి వైద్యం అందించాలానే ఉద్దేశ్యం తో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం అమలాపురం 25 వార్డులో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ రావు విచ్చేసి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనానికి చేరువగా మెరుగైన వైద్యం కోసం జగనన్న సురక్ష మంచి ఫలితాలను ఇస్తోందని అన్నారు. ఈ వైద్య బృందం పాల్గొని పేషంట్లలకు తగు పరీక్షలు జరిపి, వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి,వైస్ చైర్మన్ నాని రాజు, వార్డు కౌన్సిలర్ దొంగ నాగ సుధారాణి, కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర, కమిషనర్ విజపి నాయుడు, నాయకులు రెడ్డి సత్య నారాయణ, దొంగ చిన్నా తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తుకు గ్యారంటీ ఇది బాబు షూరిటీ -టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి నవంబర్ 1 (ప్రభాతవార్త):**

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, మండల ప్రధాన కార్యదర్శిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 45 రోజులపాటు బాబు షూరికి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పర్యటించి అనంతరం రచ్చబండ ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహించుకుని పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన భవిష్యత్తు గ్యారెంటీ ఇది బాబు గ్యారంటీ పత్రాన్ని పూర్తిచేయాలని తెలియజేశారు. టిడిపి అధినేత చంద్రబాబు రాష్ట్ర ప్రజలపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని త్రి కరణ శుద్ధితో ప్రమాణం చేసి 2024 ఎన్నికల్లో టిడిపి అధికారులకు వచ్చాక భవిష్యత్తు గ్యారంటీ లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా నిబంధనలు లేకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి అంకితం అవుతానని ప్రతిజ్ఞ చేసి సంతకం పెట్టి ఇచ్చిన ప్రమాణ పత్రాన్ని ప్రతి ఇంటింటికి తీసుకెళ్లి ఆ ఇంట్లోని సభ్యుల వివరాలు పూర్తిచేసి టెలిగ్రామ్ బాట్ అప్డేట్ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, క్లస్ట ఇన్చార్జిలు నాలుగు మండలాల ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



# అవినీతి నిర్మూలనపై అవగాహన

**గండేపల్లి నవంబర్ 1 (ప్రభాతవార్త)**




అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే కృషి చేయాలని పవర్ గ్రిడ్ సంస్థ డిజీఎం సత్య వర్ధన్ పిలుపునిచ్చారు. సూరంపాలెం పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో అవినీతి అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులకు "అవినీతి వద్దు దేశానికి కట్టుబడి ఉండండి" అనే అంశంపై వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిడిపి చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే ఎలా ఫిర్యాదు చేయాలో అవగాహన కల్పించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు ఈ చట్టం వలన గోప్యంగా ఉంచుతారని తెలిపారు. అవినీతి రహిత సమాజంగా తీర్చిదిద్ది దేశ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.టి.వి.ఎస్. కుమార్, పవన్ పవర్ గ్రిడ్ అధికారులు ఏ హెచ్ వి కుమార్, జె. కోటేశ్వరరావు ఏ ఎస్ ఎన్ మూర్తి పాల్గొన్నారు.

# దేవాదులకు ఘన సత్కారం

**అమలాపురం టౌన్, నవంబర్ 01 ప్రభాతవార్త.**

అమలాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, చేతివృత్తుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల "వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా " రాష్ట్ర అధ్యక్షులు పదవి స్వీకరించిన దేవాదుల సూర్యనారాయణ మూర్తి గారిని సంఘ సభ్యులు సత్కరించినారు, ఉన్నతమైనరాజకీయ ప్రవేశంతో రాజకీయంగా ఎదగాలని, ప్రజల యొక్క సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలనిసభ్యులు కోరారు.భవన నిర్మాణ కార్మికుల, చేతి వృత్తిదారుల ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి న్యాయం చేకూరుస్తామని, "వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా" న్యాయం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల తెలిపారు .ప్రతి ఒక్కరు కూడా రాజకీయ చైతన్యం కావాలని కోరారు.రాష్ట్ర పదవి ఇచ్చిన జాతీయ కన్వీనర్ కు రాయ బండి పాండురంగ చారి గారికి సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. సంఘ ప్రధాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకర్, మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ కరీముల్లా బాబా, దంగేటి రామకృష్ణ, పారెళ్ళ లక్ష్మణరావు, ఇసుక పట్ల బ్రహ్మాజీ, కొనుకు వెంకటేశ్వరరావు, రొక్కాల వెంకటేశ్వరరావు, మొల్లేటి అప్పాజీ, సా నబోయిన సుబ్రహ్మణ్యం, ఈటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు



# ఏలూరులో భవిష్యత్తు కి గ్యారంటీ ప్రచారం

**శంఖవరం నవంబరు 1 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ భవిష్యత్ కి గ్యారంటే బాబు ష్యూరిటీ పేరిట విడుదల చేసిన మ్యానిఫెస్టో ప్రచారంలో భాగంగా నేడు ప్రత్తిపాడు మండలం ఏలూరు లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది... కార్యక్రమం లో భాగంగా గ్రామం లో కరపత్రాలు పంపిణీ చేస్తూ తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టో ప్రచారం చేయడం జరిగింది.... ఇంటింటికి వెళ్లి భవిష్యత్ గ్యారంటీ బాబు ష్యూరిటీ పేరిట టెలిగ్రామ్ బాట్ లో పథకాలు నమోదు చేసి మరియు హామీ పత్రాలు నింపి పంపిణీ చేయడం జరిగింది.... అనంతరం గ్రామంలో ప్రజా వేదిక నిర్వహిం చడం జరిగింది...ప్రజా వేదిక లో సత్య ప్రభ రాజా మాట్లాడుతూ మ్యానిఫెస్టో లోని అంశాలు వివరించారు....జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకి స్వస్తి పలికేందుకు ప్రజలు అంతా ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారు అన్నారు...త్వరలోనే తెలుగుదేశం పార్టీ, జనసేన ల కలయిక లో టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తోంది అని,ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుంది అన్నారు...కార్యక్రమం లో టీడీపీ శ్రేణులు, జనసైనికులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు



# నాఫెడ్ కేంద్రంలో కొబ్బరి కొనుగోలు ప్రారంభం.. ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు..

**అంబాజీపేట, నవంబర్ 1, ప్రభాతవార్త..**

ప్రభుత్వ ఆదేశాల మేరకు నాఫెడ్, ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో కొబ్బరి కొనుగోలు ప్రారంభించామని, కొంతమంది రైతులు తీసుకొచ్చిన ఎండుకొబ్బరిని కేంద్రం వద్ద బుధవారం కొనుగోలు చేశామని ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు.సుధాకరరావు తెలిపారు.ఈ సందర్భంగా సుధాకరరావు మాట్లాడుతూ నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంలోకొబ్బరిని విక్రయించే రైతుల వివరాలను ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్బీకేల్లో రిజిస్ట్రేషన్చేయించుకోవాలన్నారు. ఆర్బీకేల్లో నమోదు చేసుకున్న రైతుల నుండి మాత్రమేకొబ్బరిని కొనుగోలు చేస్తామన్నారు. తయారైన కొబ్బరి రైతుల వద్ద సిద్ధంగా ఉంటేఆయా గ్రామాల్లో ఉన్న ఆర్బీకేల్లో రైతు పేరున రిజిస్ట్రేషన్ చేయించుకుంటే సీఎం యాప్ద్వారా రైతులతో కొబ్బరి వివరాలు ఆన్లైన్లో నమోదు అవుతాయన్నారు. వివిధగ్రామాల్లో 25 మంది కొబ్బరి రైతులు ఆర్బీకేల్లో నమోదు చేయించుకున్నారని వారి వద్దనుండి త్వరలో కొబ్బరిని కొనుగోలు చేయనున్నామన్నారు. కొబ్బరిని తయారు చేసేరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొబ్బరి తేమ శాతం, దుమ్ముదూళి తదితర అంశాలను రైతులు పాటించాల్సిఉందన్నారు. మిల్లింగ్ కోప్రాకు రూ.10,860, బాల్ కోప్రాకు రూ.11,750 మద్దతుధరగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.కొబ్బరిని కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాచవరం-3 రైతు భరోసా కేంద్రం విహెచ్ఏ గుత్తుల కుమారి, రైతులు ముత్యాల జమ్మీల్, ఉప్పుగంటి భాస్కరరావు, అరిగెల సూరిబాబు, మేడేపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# పోరాటంతోనే కార్మికుల హక్కులు సాధనకు సాధ్యం

## -భవన నిర్మాణ కార్మికుల యూనియన్ భవనం ప్రారంభోత్సవం

**గండేపల్లి నవంబర్ 1 (ప్రభాతవార్త):**

పోరాటంతోనే కార్మికుల హక్కులు సాధన సాధ్యమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు అన్నారు బుధవారం మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మికుల సంఘ భవనం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు .సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్. ఈ.చంద్రావతి భవనం ప్రారంభోత్సవం ఎంపీటీసీ మద్దిపట్ల రామకృష్ణ చేతుల మీదగా నిర్వహించారు అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్రం ప్రభుత్వం ఎంతో అన్యాయం చేసిందని మాకు రావాల్సిన నిధులు పక్కదారి పట్టించి అన్యాయం చేసింది అన్నారు అదేవిధంగా సంబంధిత వస్తువులు అధిక ధరల వల్ల పనులు లేక నాన అవస్థలు పడిన పరిస్థితులు కార్మికులకు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు ఏదేమైనప్పటికీ భవన నిర్మాణ కార్మికులు ఒక తాటిపై నిలబడి పోరాటం చేస్తే తప్పక మనకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు దానికి నిదర్శనం గండేపల్లి గ్రామంలో నిర్మించడం అని అన్నారు మండలంలో జాతీయ రహదారి పక్కన ఆహ్లాదకరమైన వాతావరణంలో సిఐటియు బిల్డింగ్ నిర్మించడం పట్ల జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు హర్షం వ్యక్తం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాసరెడ్డి,న.మహేష్, ధర్మరాజు,.పి.చిన్నారావు స్.అప్పారావు, కె.లక్ష్మణ్ ,జయరాజ్ .ప్రసాద్, అంగన్వాడీ ఆశాల నుండి రాజేశ్వరి.లలిత.మురారి . మల్లేపల్లి. బిల్డింగ్ యూనియన్ నాయకులు. సూర్యనారాయణ, శ్రీను తదితరులు ఉన్నారు



# గోడి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నీలిమ సస్పెన్షన్

**అమలాపురం,నవంబరు 1,ప్రభాతవార్త**

డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ కె.నీలిమను కలెక్టర్ ఆదేశాలపై సస్పెండ్ చేశారు.ఆమె విద్యార్థినుల పట్ల విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు అధికారులు దర్యాప్తులో తేలడంతోసస్పెండ్ చేసినట్టు సాంఘిక సంక్షేమ జిల్లా కో-ఆర్డినేటర్ రాజకుమారి ధ్రువీకరించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ కిరణ్మయికి బాధ్యతలు అప్పగించినట్టు ఆమె తెలిపారు.ఇటీవల ఎంపీడీవో బీఎస్ఎస్ కృష్ణమోహన్తో పాటు వివిధ విభాగాల అధికారులు గురుకుల కళాశాలలో సమస్యలపై విచారణచేసి పంపిన నివేదికల ఆధారంగా కలెక్టర్ ఆదేశాలతో ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేశారు.

# ఘన నివాళులు

**అమలాపురం,నవంబరు 1,ప్రభాతవార్త.**

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు,జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పొట్టి శ్రీరాములు సర్కులర్ బజార్లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు యె%శీ%దూరి వేంకట్రామయ్య, వంకాయలు కాశీ,కార్యదర్శి నంబూరి సత్యనారాయణమూర్తి, కోశాధికారి తటవర్తి బంగారం తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సర్క్యులర్ బజార్లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.జంపన సుమన్ వర్మ,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జివిఎస్ మల్లిబాబు,క్లబ్ సెక్రటరీ చిక్కాల సతీష్,కోశాధికారి తాడి వెంకట సురేష్ కుమార్,కాళ్లకూరి, రవణం వేణుగోపాలరావు ఇందులో తదితరులు పాల్గొన్నారు



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అక్క కోసం బాలుడి కిడ్నాప్..
## ఒక్క రోజులోనే కేసును ఛేదించిన పోలీసులు


కిడ్నాప్‌కు గురైన బాలుడిని తల్లికి అప్పగించిన పోలీసులు

**వికారాబాద్,నవంబర్ 1, ప్రభాతవార్త:** యేండ్లు గడిచిన తన అక్కకు సంతానం కలుగలేదని, ఓ పసిబాలుడిని కిడ్నాప్ చేసి మరో అమ్మకు కడుపు కోతను మిగిల్చి అక్క కళ్ళల్లో ఆనందం చూడాలనుకున్నాడు ఓ దుండగుడు. ఈ సంఘటన వికారాబాద్ పోలీస్‌స్టే షన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన టేకు దుర్గమ్మ గత కొన్ని రోజులుగా బతుకుదెరువు నిమిత్తం వికారాబాద్‌కు వచ్చింది. పట్టణంలోని గరీబ్‌నగర్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకుని నివాసం ఉంటుంది. దుర్గమ్మ కు ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితమే భర్త చనిపోయారు. దీంతో ఇద్దరు పిల్లలతో కలిసి పట్టణంలో నివాసం ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. మంగళవారం రాత్రి సమయంలో పక్క ఇంటిలో అద్దెకు ఉంటున్న గణేష్ అనే వ్యక్తి దుర్గమ్మ చిన్నా కుమారుడైన 14 నెలల వయస్సు ఉన్న ఈశ్వర్‌ను కిడ్నాప్ చేసి షాదనగర్ నియోజకవర్గం చింతల గూడలోని తన అక్కకు బాలుడిని ఇచ్చాడు. ఈ విషయం ఏమి తెలియని దుర్గమ్మ తన బాలుడిని ఎవరో కిడ్నాప్‌చేశారని వికారాబాద్ పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే సీఐ టంగుటూరి శ్రీను స్పందించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. కిడ్నాప్‌కు సంబంధించిన దృశ్యాలను సీసీ కెమెరాల్లో పరిశీలించగా, గణేష్ బాలుడిని కిడ్నాప్ చేసినట్లు నిర్ధారించి నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయట పడింది. బాలుడిని తన అక్క కోసమే కిడ్నాప్ చేశానని నిందితుడు తెలిపాడు. తన అక్కకు వివాహం జరిగి 12 సంవత్సరాలు గడిచినా.. సంతానం కలుగకపోవడంతో బాలుడిని పెంచు కుంటుందనే ఉద్దేశంతో కిడ్నాప్ చేశానట్లు నింది తుడు గణేష్ ఒప్పుకున్నాడు. దీంతో బాలుడిని సురక్షితంగా తల్లి దుర్గమ్మకు అప్పగించి నింది తుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.

### సిసిఎస్‌కు చిక్కిన ఘరానా మోసగాళ్లు..
# అధిక వడ్డీ పేరుతో రూ. 530 కోట్ల దోపిడీ

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త:** అధిక వడ్డీకి ఆశపడకూడదని పోలీసులు ఎంత చెబుతున్నా మోసగాళ్ల మోసాలు కొనసాగుతూనే వుండగా ఇదే సమయంలో అ మాయకులు నిండా మునుగుతూనే వున్నారు. మాదాపూర్ కేంద్రంగా ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేసిన ఎపికి చెందిన ఇద్దరు కేడీలు తెలుగు రాష్ట్రాలకు చెందిన 200 మంది అమాయకుల నుంచి అక్షరాల 530 కోట్ల రూపాయలను దండుకుని బిచాణా ఎత్తేశారు. దీనిపై మాదాపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కాగా ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి రెండు కిలోల బంగారు నగలను నాలుగు లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. విజయవాడకు చెందిన గుదే రాంబాబు (48), భీమవరం ప్రాంతానికి చెందిన పెన్మెత్స కృష్ణంరాజు (42)లు కొన్నేళ్ల క్రితం విజయవాడలో చాక్లెట్ డిస్ట్రిబ్యూటర్స్ బిజినెస్ మొదలుపెట్టి కొంత లాభాలు గడించారు. దీని తరువాత వున్నట్లుండి హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఫాస్ట్ మూవింగ్ కన్స్యూ మర్ గూడ్స్ పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేశారు. తమ సంస్థ ద్వారా వినియోగదారులకు అవసరం అయ్యే వస్తువులను తక్కువ సమయంలో రవాణా చేస్తామని, తక్కువ ధరలకు అందుబాటులో వుండేలా చూస్తామని నమ్మించారు. దీంతో ఈ కంపెనిని స్థానికులతో పాటు గుదే రాంబాబు , పెన్మెత్స కృష్ణంరాజుల స్నేహితులు, బం ధువులు 200 మంది వరకు గుడ్డిగా నమ్మారు. అనంతరం వీరి నుంచి గుదే రాంబాబు, పెన్మెత్స కృష్ణం రాజులు 530 కోట్ల రూపాయలను నెలకు ఆరు శాతం వడ్డీ ఇచ్చే విధంగా వసూలు చేశారు. ఇదంతా పెట్టుబడి కింద వసూలు చేశారు. కొంతకాలం ఈ వడ్డీ చెల్లించిన గుదే రాంబాబు , పెన్మెత్స కృష్ణంరాజులు ఆ తరువాత తమ వద్ద డబ్బులు పెట్టుబడిగా పెట్టిన వారు డబ్బుల కోసం ఒత్తిడి చేయగా వడ్డీ మరింత పెంచారు. ఇలా ఈ వడ్డీ నెలకు 13 శాతం వరకు చెల్లిస్తూ పోయారు. ఈ వడ్డీ అ ంతా పెట్టుబడులుగా పెట్టిన వారికి సంబంధించిన డబ్బుల నుంచే చెల్లించారు. ఇదే సమయంలో వీరి వ్యాపారం దివాలా తీయడంతో ఇటీవలే బిచాణా ఎత్తేశారు. దీం తో బాధితుల ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. ఇదే సమయంలో గుదే రాంబాబు, పెన్మెత్స కృష్ణంరాజులపై గత ంలో వున్న చీటింగ్ కేసులపై విచారణ చేబట్టిన సిసిఎస్ పోలీసులు ఇద్దరిని మంగళవారంహైదరాబాద్‌లో రహస్యంగా వుండగా పట్టుకున్నారు. వీరి వద్ద రెండు కిలోల బంగారు నగలతో పాటు నాలుగు లక్షల రూపాయల నగదు జప్తు చేశారు. కాగా గుదే రాంబాబు , పెన్మెత్స కృష్ణంరాజుల మోసాలపై ఆరా తీయగా వీరిద్దరు బాధితుల వద్ద నుంచి 530 కోట్ల రూపాయలు వసూలు చేయగా వడ్డీ, అధిక వడ్డీ కింద వారికే తిరిగి 427 కోట్ల రూపాయలు ఇచ్చేశారు. దీంతో పాటు కార్యాలయ నిర్వహణ, ఉద్యోగుల జీతాల కోసం 50 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇద్దరు నిందితులు తలా 20 కోట్ల రూపాయలు సొంతానికి వాడుకున్నారు. దీంతో పాటు కమీషన్ రూ పంలో డిస్ట్రిబ్యూటర్లు, వ్యాపారులకు 12 కోట్ల రూపాయలు చెల్లించారు. నిందితులను రిమాండుకు తరలించారు. ఈ సమావేశంలో సిసిఎస్ డిసిపి శిల్పవల్లి, ఎసిసి ఉమా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.


సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసిన మోసగాళ్ల వద్ద జప్తు చేసిన బంగారు నగలను మీడియాకు చూపుతున్న జాయింట్ సిపి గజారావు భూపాల్. చిత్రంలో డిసిపి శిల్పవల్లి కూడా ఉన్నారు.

# కాళేశ్వరంలో బయటపడుతున్న నిర్మాణ లోపాలు
## బిజెపి అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్

**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో నిర్మాణ లోపాలు బయటపడుతున్నాయని బిజెపి అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అన్నారం దగ్గరున్న సరస్వతి బ్యారేజీలో బుంగలు పడ్డాయన్నారు. ఒక లక్షా కోటి రూపాయల ప్రజాధనం వృధా అయిందన్నారు. వర్షాలు పడితే చాలు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన లోపాలు బయటపడుతూనే ఉన్నాయన్నారు. 28,38వ నెంబరు దగ్గర పిల్లర్ల వద్ద బుంగలు పడినట్లు తెలిసిందన్నారు. నీటి ఒత్తిడి ఎక్కువైతే ప్రమాదం పొంచి ఉందనే సమాచారం ఉందన్నారు. స్థానిక ఇంజనీర్సు అక్కడికి వెళ్లి సంచులు వేసి పూడ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బుధవారం ఒక్క రోజు 2357 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారన్నారు. ఇప్పటికే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయినట్లు చూశాం. ఈ డ్యామేజ్ ఎలా జరుగుతున్నాయని, డిజైన్ లోపమా? ఇంకా ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. అన్నారం బ్యారేజీ 11.5లక్షల ఎకరాల సాగు లక్ష్యంతో ప్రారంభించారని అయితే గతంలో భారీ వర్షాలకు మోటార్లన్ని వరద నీటిలో మునిగిపోయాయయన్నారు. రిపేర్ ఖర్చు భరిసున్నారు అన్నది విషయం కాదన్నారు. డిజైన్స్ ఇచ్చిన ఇంజనీర్ ఎవరు అన్నదానిపై ప్రజలు సమాధానం చెప్పాలన్నారు. ఎందకు నాణ్యమైన నిర్మాణం చేపట్టలేదన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న 30 రోజుల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన సమాధానం చెప్పేందుకు ఎదురు చూస్తున్నామన్నారు.

# మైనార్టీ డిక్లరేషన్ ప్రియాంక,రాహుల్‌చే త్వరలో ఆవిష్కరణ



మైనార్టీ సబ్‌ప్లాన్ రూ.5వేల కోట్లతో ఏర్పాటు

ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ మోసం చేసిన కెసిఆర్

మైనార్టీలకు ఉచిత విద్యుత్

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీ

**హైదరాబాద్,నవంబర్ 1,ప్రభాతవార్త:** మైనార్టీ డిక్లరేషన్ ప్రియాంక, రాహుల్ చేత త్వరలో విడుదల చేయిస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీ అన్నారు. మైనార్టీ సబ్ ప్లాన్ రూ.5వేల కోట్లతో ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామని ఆయన వివరించారు.బుధవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ కలిపిస్తామని కెసిఆర్ హామి ఇచ్చి అమలు చేయలేదు అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో రాజశేఖర్‌రెడ్డి కల్పించిన 4శాతం రిజర్వేషన్ కారణంగా లక్ష మంది విద్యార్థులు లబ్దిపొందారని ఆయన వివరించారు. దీనివల్ల 936 మంది మైనార్టీ విద్యార్థులు తెలంగాణ నుంచి, 400 మంది ఎపి విద్యార్థులు ఎంబిబిఎస్ చదువుతున్నారని ఆయన తెలిపారు. దేశం మొత్తంలో 400 మంది మైనార్టీ కమ్యూనిటీ నుంచి డాక్టర్ చదివితే ఉమ్మడి ఎపి నుంచి 15వందల మంది డాక్టర్ కోర్సు చదువుతున్నారని తెలిపారు. ఇస్లామిక్ కల్చరల్ సెంటర్స్, మైనార్టీలకు ఇల్లు అన్నారు. ఏ ఒక్కటి కాలేదు. కాంగ్రెస్ మైనార్టీలకు 55 ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తే ఇపుడు ఆరు మాత్రమే ఉన్నాయి. మైనార్టీలకు కెసిఆర్ చేసింది శూన్యం. మైనార్టీ నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి ఆర్థికసహాయంకోసం ఇప్పటికి రెండుసార్లు దరఖాస్తులు స్వీకరించారనికానీ ఏ సహాయం అందించలేదు.రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్, ప్రియాంక యూత్ డిక్లరేషన్, సోని యాగాంధీ, మల్లికార్జున్ ఆరు గ్యారెంటీలు విడుదలచేశారు అని గుర్తు చేశారు. ముస్లింలు స్థలంవున్నవారికి ఐదులక్షల రూపాయలు ఇస్తాం. మైనార్టీలకు 200వందల యూనిట్లు అదనంగా ఉచితంగా సరఫరాచేస్తాం సిఈసి ఎక్కడ పోటీ చేయాలని చెబితేఅక్కడపోటీ చేస్తాను, నాలుగుశాతం ముస్లిం రిజర్వేషన్‌కు ప్రొటెక్షన్ కల్పిస్తాం అని షబ్బీర్ అన్నారు.

# రూ.90కి చేరిన ఉల్లిగడ్డ
## ఇంకా పెరిగే అవకాశం

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** సామాన్యులకు ఉల్లి కన్నీళ్లు తెప్పిస్తోంది. తెలంగాణలో ఉల్లి గడ్డల ధరలకు అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతోంది. రెండు రోజుల క్రితం కిలో 60 రూపాయలకు చేరిన ఉల్లి ఇప్పుడు 90 రూపాయలకు ఎగబాకింది. రానున్న రోజుల్లో ఇది 100 రూపాయలు దాటిపోతుందని వ్యాపారులు అచనావేస్తున్నారు. నెల రోజుల క్రితం క్వింటాల్ 3 వేల రూపాయల నుండి 3,500 రూపాయల వరకూ ఉండగా, రెండు రోఉల క్రితం 6,000 రూపాయలకు, ప్రస్తుతం 7,800 రూపాయలకు భారీగా పెరిగింది. హైదరాబాద్ మలక్‌పేట్ వ్యవసాయ మార్కెట్‌కు పలు రాష్ట్రాల నుండి రోజుకు 30 వేల బస్తాల ఉల్లి దిగుమతి అవుతుంటుంది. అయితే ఇప్పుడవి భారీగా దిగుమతి తగ్గిపోయింది. ప్రస్తుతం రోజుకు 8 వేల బస్తాలు మాత్రమే దిగుమతి అవుతుందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. గత వారం కేంద్రం ఉల్లిపాయలను విదేశాలకు ఎగుమతి చేసేందుకు అనుమతిచ్చింది. అంతేకాకుండా కనీస ఎగుమతి ధరను కూడా విధించింది. మరోవైపు మహారాష్ట్రలో వర్షపాతం తక్కువగా ఉండటంతో రైతులు పంట వేయలేదని, అందుకే దిగుమతి తగ్గి తెలంగాణలో ధరలు భారీగా పెరిగాయని అధికారులు చెబుతున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది ఆశించిన రీతిలో వర్షాలు కురవకపోవడంతో అక్కడి రైతులు ఉల్లికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేయడం వల్ల అక్కడ నుండి దిగుమతులు తగ్గిపోయాయి.

# రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం
## మద్దతు కంటే మించిన ధరలు

**హైదరాబాద్,నవంబరు1ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తికొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కేంద్రం ప్రకటించిన మద్దతు ధరను మించిన రేట్లకు కొనుగోళ్లు జరుగు తున్నాయి. రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తిధర క్వింటాల్‌కు 7,130 రూపాయల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు కేంద్రం పత్తి మద్దతు ధర క్వింటాల్‌కు 7,020 రూపాయలుగా నిర్ణయించింది. ఈ మద్దతు ధర కన్నా 110 రూపాయలు అధికంగా రావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్కెట్‌కు మొత్తం 5,772 బస్తాల పత్తి వచ్చింది. అత్యధికంగా మొదటి రకం పత్తికి 7,130 రూపాయలు, మధ్య రకానికి 7,100 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేయగా, కనిష్టంగా 5,600 రూపాయల ధర పలికింది. కాగా రాష్టంలో ఈ వానాకాలం సీజనులో 44.77 లక్షల ఎకరాల్లో రైతులు పత్తిని సాగు చేశారు. తద్వారా 40 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అవుతుందని మార్కెటింగ్ శాఖ అంచనా వేసింది. అయితే ప్రైవేటు వ్యాపారులు మాత్రం క్వింటాలు 5,100 రూపాయల నుండి 6,500 రూపాయల వరకూ రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

# అనాధ ఆశ్రమానికి ఎస్‌బిఐ వాహనం




**హైదరాబాద్,నవంబరు 1 ప్రభాతవార్త:** అనాధ ఆశ్ర మానికి ఎస్‌బిఐ వాహనాన్ని విరాళంగా ఇచ్చింది. సామాజిక బాధ్యత కింద రంగారెడ్డి జిల్లా అల్మాస్‌గూడలోని మాతృదేవోభవ ఆశ్రమ నిర్వహాకులకు ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ రాణా అశుతోష్ కుమార్‌సింగ్ చేతుల మీదుగా బుధవారం టాటా వింగర్ వాహనాన్ని అందించారు. ఆశ్రమంలోని అనాధలు, వికలాంగులు, అనారోగ్య బాధితులు తదితరులకు వైద్య సహాయం అందించేందుకు సంబంధిత ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ వాహనాన్ని ఎస్‌బిఐ అందించింది. ఈ సందర్భంగా అశుతోష్ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో ఎస్‌బిఐ అగ్రగామిగా ఉందన్నారు. ఆర్థిక, పర్యావరణ, సామాజిక అంశాలను ఏకీకృతం చేయడం లక్ష్యంగా కలిగి ఉందని తెలిపారు. ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిర్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ తమ సర్కిల్‌లో ఆరోగ్య సంరక్షణ రంగాలను కవర్ చేస్తూ వివిధ సామాజిక బాధ్యతా కార్యకలపాలను చేపట్టిందన్నారు. విద్య,పర్యావరణ సుస్థిరత, పారిశుద్ధ్యం, మహిళల సాధికారిత, సీనియర్ సిటిజన్, నైపుణ్యం, రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, క్రీడలు, సాంకేతికతను ప్రోత్సహించడం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి సంబంధించిన నిధుల వినియోగం ఏటా గణనీయంగా పెరగుతోందని చెప్పారు. ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్లు మంజుశర్మ, దేబాశిష్‌మిత్ర, విద్యా రాజా, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, సర్కిల్‌లోని ఇతర సీనియర్ మేనేజమెంట్ అధికారులు పాల్గొన్నారు.

# మరో 5 సహకార బ్యాంక్‌లకు రిజర్వ్ బ్యాంక్ షాక్

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో నిబంధనల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బ్యాంకులపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ కొరడా ఝుళిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే మరోసారి మరో5సహకార బ్యాంకులకు షాక్ ఇచ్చింది. నియంత్రణ లోపాల కారణంగా నింధనలు ఉల్లంఘించడంతో ఉమా కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, పిజ్ పీపుల్స్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మిజోరాం కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్, బిర్భమ్ డిస్ట్రిక్ట్ సెంట్రల్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌తో పాటు, శిషోరి నాగరిక్ సహకారి బ్యాంక్ లిమిటెడ్ ఈ జాబితాలో ఉన్నాయి. ప్లేస్‌మెంట్ ఆఫ్ డిపాజిట్స్ విత్ అదర్ బ్యాంక్స్ బై ప్రైమరీ కోపరేటివ్ బ్యాంక్స్‌పై రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలనుపాటించక పోవడం, ముఖ్యంగా ఇంటర్ బ్యాంకు కౌంటర్ పార్టీ ఎక్స్‌పోజర్ లిమిటెడ్ నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా ఉమాకోపరేటివ్ బ్యాంకుకు 7 లక్షల రూపాయలు అలాగే పిజ్ పీపుల్స్ సహకార బ్యాంకుపై 2 లక్షల రూపాయల ఫైన్‌వేసింది. కెవైసీ మార్గదర్శకాలు పాటించడంలో విఫలంకావడం, రిస్క్ కేటగిరీలో ఉన్న ఖాతాలపై కూడా క్రమానుగతంగా ఈ బ్యాంకు సమీక్ష నిర్వహించలేదు. ఇక హౌసింగ్ ఫైనాన్స్ నిబంధనల ఉల్లంఘున నేపథ్యంలో మిజోరాం కోపరేటివ్ అపెక్స్ బ్యాంకుకు 2లక్షల జరిమానా విధించింది. అనుమతికి మించిన రుణాలు మంజూరు చేసింది. బిర్భమ్ డిస్ట్రిక్ట్ సహకారబ్యాంకుకు 1.10లక్షల జరిమానా విధించింది. రుణాల మంజూరులో బంధుప్రీతి చూపించడంతో శిషోరి సహకార బ్యాంకుకు లక్ష రూపాయల జరిమానా వేసింది.

# రిలయన్స్‌తో ఎస్‌బిఐ జత సంయుక్తంగా కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** దేశ బ్యాకింగ్ రంగంలో దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మరో ప్రముఖ కార్పొరేట్ సంస్థ రిలయన్స్‌తో జతకట్టింది. ఎస్‌బిఐ కార్డు భాగస్వామ్యంతో రిలయన్స్ రిటైల్ కో బ్రాండెడ్ పేరుతో రిలయన్స్ ఎస్‌బీఐ కార్డ్‌ని తాజాగా ప్రారంభించింది. ఇరు సంస్థలు సంయుక్తంగా రిలయన్స్ ఎస్‌బీఐ ప్రైమ్, రిలయన్స్ ఎస్‌బీఐ కార్డ్ అనే రెండు రకాల కార్డులను ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ కొత్త రకం లైఫ్ స్టైల్ క్రెడిట్ కార్డు ద్వారా వినియోగదారులు భిన్నమైన షాపింగ్ రివార్డులను పొందుతారని ఎస్‌బిఐ, రిలయన్స్ సంస్థలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి.

ఈ క్రెడిట్ కార్డు రిలయన్స్ రిటైల్ ఆధ్వర్యంలోని ఫ్యాషన్, లైఫ్ స్టైల్ నుండి కిరాణా, ఎలక్ట్రానిక్స్ నుండి ఫార్మా వరకూ, ఫర్నిచర్ నుండి ఆభరణాల వరకూ మరెన్నో కొనుగోళ్లు, లావాదేవీలపై రికార్డులు, ప్రయోజనాలు లభిస్తాయని తెలిపాయి.

# ఎన్టీపీసీలో 9697 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్టీపీసీ) రామగుండం ప్రాజెక్టులో అక్టోబరు నెల వరకూ 9697 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్‌ఎఫ్)లో 79.04 శాతం పూర్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనో ఎన్టీపీసీ అధికారులు వీటి వివరాలను వెల్లడించారు. మొత్తం 7 యూనిట్లలో 2010 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ఎన్టీపీసీ రామగుండం తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని 800 మెగావ్లా యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తికి నాలుగు రోజుల క్రితం అంతరాయం కలిగింది. బూడిదవెళ్లే మార్గంలో లీకేజీ కావడంతో సాంకేతిక లోపం తలెత్తినట్లు ఎన్టీపీసీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం లీకేజీకి సంబంధించిన రిపేర్ పనులు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# పర్యావరణ హిత మైనింగ్‌కై కృషి జరగాలి
## మైనింగ్ డేలో మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరక్టర్ ఈశ్వర్

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** అత్యాధునిక సాంకేతికతతో జాతి ప్రయోజనాల కోసం ఖనిజ సంపదను వెలికి తీయడంతో పాటు, పర్యావరణ హిత మైనింగ్ దిశగా మరింత కృషి జరగాలని మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరక్టర్ రంగనాథ్ ఈశ్వర్ వెల్లడించారు. మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చాప్టర్ కార్యాలయంలో బుధవారం ఇండియన్ మైనింగ్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈశ్వర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత్ ఒక అగ్రగామి ఆర్థికవ్యవస్తగా రూపుదిద్దుకుంటోందన్నారు. ఈ నేపథ్యంలో ఖనిజ సంపద వెలికి తీయడం, వాటిని సద్వినియోగం చేయడంలో ఇంజనీర్లు బృహత్తరమైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ఇదే సమయంలో పర్యావరణకు హాని కలిగించకుండా మైనింగ్ ప్రక్రియను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

నేడు పర్యావరణ హిత మైనింగ్ పద్దతులు అందుబాటులోకి వచ్చినందున పర్యావరణానికి, సమీప గ్రామాలకు హాని కలుగని మేలైన పద్దతులను సంబంధిత పరిశ్రమలు పాటించే విధంగా మైనింగ్ ఇంజనీర్లు, మేధావులు మార్గ నిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

గతంతో పోల్చితే నేడు మైనింగ్ ఇంజనీరింగ్‌లో రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని, ఈ దిశగా యువ ఇంజనీర్లను చైతన్యపరచాల్సిన బాధ్యత అసోసియేషన్‌పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎండిసి ఇడి బి సాహు, సెక్రటరీ జనరల్ ఎం నరసయ్య, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎమ్మెస్ వెంకటరామయ్య, హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి ఎల్ కృష్ణ, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎండి పసి యుద్దీన్, రాజగోపాల్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలోను, మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా స్టూడెం ట్స్ చాప్టర్ నేతృత్వంలో మైనింగ్ కళాశాలలోనూ మైనింగ్ డేని ఘనంగా నిర్వహించారు.

# యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌కు అనుమతులివ్వండి
## కేంద్ర పర్యావరణ, అటవీ శాఖకు గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు సత్వరమే అనుమతులు ఇవ్వాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఆదేశాలు జారీ చేసింది. థర్మల్ ప్లాంట్‌కు పర్యావరణ, అటవీ అనుమతులను నెల లోపుగా ఇవ్వాలని కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. పర్యావరణ అనుమతులు ఇవ్వడంలో కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసింది. ఈ జాప్యం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపింది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు విషయమై గతంలో ముంబాయికి చెందిన పర్యావరణ వేత్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపి వీరి అభ్యంతరాలను కొట్టివేసింది. ఈ థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఇప్పటకే 20 వేల కోట్ల రూపాయల మేర వ్యయం చేశామని ఎన్జీటీ దృష్టికి తీసుకొచ్చింది. వీటన్నింటినీ పరిశీలించిన ఎన్జీటీ టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ (టిఓఆర్) ఇవ్వాలని కేంద్ర అటవీ శాఖను ఆదేశించింది. కాగా రాష్ట్రంలోని నల్లగొండ జిల్లాలో 4 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగి, 35 వేల కోట్ల రూపాయలతో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని జవిద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో నిర్మిస్తోంది.

# రాజధానిలో వెల్లువలా పెరుగుతున్న వ్యక్తిగత వాహనాలు

70 లక్షల మార్క్‌ను దాటిన టూ వీలర్స్, ఫోర్ వీలర్స్

నగర శివారు జిల్లాలలో అత్యధికంగా రిజిస్ట్రేషన్

బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై తరువాత స్థానం హైదరాబాద్‌దే

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో వ్యక్తిగత వాహనాలు వెల్లువలా పెరుగుతున్నాయి. పల్లెలు మొదలు నగరాల వరకూ ప్రతీ ఇంట్లో కనీసం ఒకటి లేదు రెండు టూ వీలర్లు ఉండటం ఇప్పుడు సర్వసాధారణంగా మారింది. వ్యక్తిగత వాహనాల సంఖ్యను నియంత్రించడం లక్ష్యంగా ఒక ఇంట్లో ఒక వాహనం కంటే ఎక్కువ ఉంటే వాటి రిజిస్ట్రేషన్‌కు చలాన్ మొత్తంలో చెల్లించాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం భారీగా పెంచింది. అయినప్పటికీ ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, వీధి వ్యాపారులు ఇలా ప్రతీ ఒక్కరు ఏదో ఒక వాహనాన్ని కొనుగోలు చేస్తూనే ఉన్నారు.ఉద్యోగులు త్వరగా ఆఫీసులకు వెళ్లాలన్నా, విద్యార్థులు కాలేజీలకు వెళ్లాలన్నా, వ్యాపారులు తమ అవసరాల నిమిత్తం సరైన సమయంలో గమ్యస్థానానికి చేరుకోవాలన్నా టూ వీలర్ లేదా ఫోర్ వీలర్ తప్పనిసరిగా మారింది. దీనికి తోడు నగరంలోని అన్ని ప్రాంతాలకు ప్రభుత్వ రవాణా వ్యవస్థ అందుబాటులో లేకపోవడం కూడా ప్రజలు వ్యక్తిగత వాహనాల వైపు మొగ్గు చూపడానికి కారణమవుతోంది. దీంతో గత ఆరేళ్లలో రికార్డు స్థాయిలో ఐదు లక్షల కార్లు నగరంలో రిజిస్టర్ అయ్యాయి. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంతో పాటు శివారు జిల్లాలలో ప్రతీ ఏటా వ్యక్తిగత వాహనాలు వేల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. రవాణా శాఖ తాజా గణాంకాల ప్రకారం... హైదరాబాద్, శివారు జిల్లాలలోని వ్యక్తిగత వాహనాల సంఖ్య 70 లక్షల మార్క్‌ను దాటింది. ఈ గణాంకాల మేరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలలో ఇప్పటి వరకు 56.9 లక్షల బైకులు, 14.1 లక్షల ఫోర్ వీలర్‌లు రిజిస్టర్ అయ్యాయి. నగర శివారు జిల్లాలను కలుపుకుంటే గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తంగా 77.4 లక్షల రిజిస్టర్డ్ వాహనాలు ఉన్నాయి. ఇందులో 1.07 లక్షల ఆటో రిక్షాలు, 3.07 లక్షల గూడ్స్ క్యారేజీలు, 90 వేలకు పైగా క్యాబ్‌లు ఉన్నాయి. మరోవైపు, కరోనా తరువాత ఫోర్ వీలర్ల సంఖ్య వేగంగా పెరుగుతోందని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. 2017లో కార్ల సంఖ్య 9.20 లక్షలు ఉండగా, ఆ సంఖ్య 2023లో 14.1 లక్షలకు చేరుకుంది. త్వరలో ఈ సంఖ్య 15 లక్షల మార్క్‌కు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, 2017లో 39.54 లక్షలున్న ద్విచక్ర వాహనాల సంఖ్య ఈ ఏడాది 56.6 లక్షలకు చేరింది. మరోవైపు, దేశంలోని బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల తరువాత ఎక్కువ వాహనాలు ఉన్న నగరాల జాబితాలో హైదరాబాద్ చేరింది. .

# దుర్గమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు

## హుండీ లెక్కింపుల్లో 3వ రోజు ఆదాయం రు.2కోట్ల 78 లక్షలు



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 1, ప్రభాతవార్త' :** బెజవాడ దుర్గమ్మకు దసరా ఉత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు కొనసాగుతోంది. ఈ సందర్భంగా బుధవారం దుర్గమ్మ భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రు.2కోట్ల 78 లక్షల నగదుతో పాటు 265 గ్రాముల బంగారం, 10 కెజిల 700 గ్రాముల వెండి కానుకలరూపంలో లభించినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ ఎస్ రామారావు వెల్లడించారు. మొదటి రోజు ఆదాయం రు.,2కోట్ల 58 లక్షల 64 వేల 740 ల నగదు, 367 గ్రాముల బంగారం, 8 కెజిల 745 గ్రాముల వెండి కానుకలుగా లభించాయని, ఇక రెండవ రోజు లెక్కింపుల్లో రు.3కోట్ల 36 లక్షల 60వేల 500ల నగదుతో పాటు 8 కెజిల 950 గ్రాముల వెండి, 362 గ్రాముల బంగారం కానుకలుగా హుండీల ద్వారా లభించాయన్నారు. 3 రోజుల మొత్తం వెరసి రు.8,73,53,943ల నగదు, 994 గ్రాముల బంగారం, 38కెజిల 695 గ్రాముల వెండి, ఇంకా 351 అమెరికన్ డాలర్లు, 80 కెనడా డాలర్లు, 50 ఆస్ట్రేలియా డాలరు ,, 10 యూరోలు, 7 సింగపూర్ డాలర్లు, 20 న్యూజిలాండ్ డాలర్లు, 1 చైనా యువాన్, 5 మలేషియన్ రింగెట్లు, 300 ఒమన్ బైసాలు, 1 కతార్ రియాలు, 180 యుఎఇ అరబ్ దిర్హామ్‌లు, 6 కువైట్ దీనార్లు ఈ లెక్కింపుల్లో లభించాయన్నారు. దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా సంకటహార చతుర్ది పూజలను బుధవారం అర్చక స్వాములునిర్వహించారు.

సకల సంకటాలను తొలగించే విఘ్నాధిపతికి వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు, నివేదనలు, మంగళహారతులు సమర్పించిన పిదన భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చేశారు.

# రైల్వే సహకార సొసైటీపై మరోసారి ఎర్రజెండా

## - మజ్దూర్ యూనియన్‌పై కార్మికులలో చెక్కు చెదరని విశ్వాసం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 01 ప్రభాతవార్త**రైల్వే కార్మికులకు మజ్దూర్ యూనియన్‌పై ఉన్న నమ్మకం.. విశ్వాసాలే దక్షిణ మధ్య రైల్వే సహకార సొసైటీ పాలక మండలికి జరిగిన సార్వత్రికెన్నికల్లో మజ్దూర్ యూనియన్‌కు అఖండ విజయాన్ని చేకూర్చడంతో సహకార సొసైటీపై మరోసారి అరుణ పతాకం రెపరెపలాడనుంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని అన్ని డివిజన్లలో అక్టోబర్ 11 నుంచి 19 వరకు పోలింగ్ నిర్వహించగా, 25 నుంచి 31 వరకు కౌంటింగ్‌ను నిర్వహించి మంగళవారం రాత్రికి ఎన్నికల తుది ఫలితాలను ఎన్నికల ఫలితాలను అధికారులు వెల్లడించారు. జోన్ వ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించిన మొత్తం 19 నియోజకవర్గాల్లో 210 డెలిగేట్ పదవులకుగాను మజ్దూర్ యూనియన్ అత్యధికంగా 141 స్థానాలు కైవసం చేసకుని 70 శాతం సీట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే ఎంప్లాయిస్ సంఘ్ 62, డెమొక్రటిక్/ఓబిసి ఫ్యానెల్-05, ఇండిపెండెంట్‌లు-02 చొప్పున గెలిచారు. జోన్ వ్యాప్తంగా నిర్వహించిన ఈ ఎన్నికల్లో జోనల్ ప్రధాన కేంద్రంతోపాటు, హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ గుంటూరు, నాందేడ్ డివిజన్లలో, మెట్టుగుడా, లాలాగూడ, రాయనపాడు వర్క్‌షాపులు సహా, జోనల్ శిక్షణ కేంద్రాలు, ఇరిసెట్‌లలో మధ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ సంఘ్‌ల మధ్య పోటీ హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో ఓబిసి, ఎస్సీ/ ఎస్టీ ఉద్యోగుల సంఘాలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల రంగంలో నిలవగా గుంతకల్లు రైల్వే డివిజన్‌లో అయితే మొత్తం 28 డెలిగేట్ పదవులకుగాను 28 స్థానాలు గెలిచి మజ్దూర్ యూనియన్ క్లీన్ స్వీప్ చేసింది. విజయం సాధించిన డెలిగేట్‌ల సంఖ్యాబలం, మేరకు మజ్దూర్ యూనియన్‌కు 12 మంది డైరెక్టర్లను, ఎంప్లాయిస్ సంఘ్‌కు 08 మంది డైరెక్టర్లను, ఎండి, డిప్యూటీ ఎండీలను డెలిగేట్‌లు ఎన్నుకోవాల్సి ఉంది.

# సీమలో తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు నెలాఖరు వరకు రద్దు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 1 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగిస్తున్న పలు రైలు సర్వీసులను ఈనెలాఖరు వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా గుంతకల్లు-చిక్‌జాజూర్- గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైల్లను ఈ నెల 03 శుక్రవారం నుంచి ఈనెల 30 వరకు రద్దు చేశారు. అలాగే తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 07589 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 03 శుక్రవారం నుంచి ఈ నెల 30 వరకు, కదరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07590 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును 04 శనివారం నుంచి డిసెంబర్ 01 వరకు రద్దు .

# జాతీయ జూడో పోటీలకు యశ్వంతి ఎంపిక



**వడమాలపేట, నవంబరు 1 ప్రభాతవార్త:** వడమాలపేట జిల్లా పరిషత్ ఉన్నత విద్యార్థిని యశ్వంతి ఎంపికైనట్లు పీడీ చంద్రశేఖర్‌రాజు తెలిపారు. పాఠశాలల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో అక్టోబరు 28 తేదీ నుంచి 30 తేదీ వరకు ఉమ్మడి అనంతపురం జిల్లా చిగిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి జూడో పోటీలు జరిగాయి. అందులో ఉమ్మడి చిత్తూరు జిల్లా తరపున పాల్గొన్న వడమాలపేట విద్యార్థులు అండర్-14 విభాగంలో 1 బంగారు, 2 రజత పతకాలు, 2 రజత పతకాలు సాధించారు. యశ్వంతి 9వ తరగతి 44 కిలోలు కేటగిరిలో బంగారు పతకాన్ని, భవిత 9వ తరగతి 40 కిలోలు, పూడి శ్రవణ్ కుమార్ 50 కిలోలు విభాగంలో రజత పతకాలను గెలుచుకున్నారు. సాహితి 9వ తరగతి 44 కిలోలు, ధనుష్‌కుమార్ 10వ తరగతి 2 రజత పతకాలను సాధించారు. బంగారు పతకం సాధించిన యశ్వంతి నవంబరు 14నుంచి జమ్మూకాశ్మీర్‌లో జరుగు జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ జూడో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నది.

# న్యాయం గెలిచిందా.. రోగం గెలిచిందా?

## - చంద్రబాబు చికిత్స చేయించుకుని ఆరోగ్యంగా జైలుకు వెళ్లాలని కోరుకుంటున్నా : రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు అయి రిమాండ్‌లో ఉన్న చంద్రబాబుకు కేవలం మెడికల్ గ్రౌండ్స్ కింద కోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చింది. న్యాయం గెలిచింది, అని చె ప్పే తెలుగుదేశం వారిని అడుగుతున్నా.. న్యాయం గెలిచిందా.. రోగం గెలిచిందా..? అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కండీషన్ బెయిల్‌పై విడుదల కావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తూ బాణాసంచాలు కాల్చుకున్నారు. ఇంకా కొందరైతే పొట్టేళ్లు నరకడం, జంతు బలి చేయడం చూస్తే సభ్య సమాజం తలదించుకునేలా హేయమైన చర్యలకు పాల్పడడం చాలా బాధాకరం. 73 ఏళ్ల వయస్సులో అనేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న చంద్రబాబు క్యాంట్రాక్ట్ ఐ సర్జరీ చేసుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు ధ్రువీకరణపత్రం ఇవ్వడంతో 28 రోజుల పాటు బెయిల్ ఇచ్చారు. వయసు రిత్యా అనేక జబ్బులు ఉన్న చంద్రబాబుకు మానవతా దృక్పథంతో కేవలం చికిత్స కోసమే కండీషన్ బెయిల్ ఇచ్చారు. బెయిల్ అంశంలో ఎక్కడా కూడా కేసు పూర్వపరాలు గురించి ప్రస్తావించలేదు. ముందు నుంచి కూడా కోర్టు ఎక్కడా కూడా కేసులో చంద్రబాబు పాత్ర లేదనే విషయాన్ని వెల్లడించలేదు. కోర్టు నమ్మింది కాబట్టే ఆయన్ను అరెస్టు చేశారన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లిన తర్వాత ఆయన ఆదేశాలు అమలు చేస్తూ టిడిపి శ్రేణులు విజిల్స్ వేయడం, తట్టాలు, స్పూన్లతో సౌండ్లు చేయడం, కొవ్వొత్తుల ర్యాలీ చేయడం, కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేయడం తదితర విచిత్రమైన విన్యాసాలను నారా లోకేష్ ఆదేశాలతో చేపట్టారు. 54 రోజులపాటు బలవంతంగా నిరసనలు తెలియజేశారు. ఎన్నడూ రాజకీయాల్లోకి రాని వారు కూడా చంద్రబాబు, లోకేష్ ఆదేశాల మేరకు బయటకు వచిచ ఈ విచిత్ర విన్యాసాలు చేశారు. ఈ విచిత్ర విన్యాసాలకు చెక్ పడిందని, బలవంతపు నిరసనలు చేసే అవసరం లేదని టిడిపి శ్రేణులు సంతోషంగా బాణసంచాలు కాల్చారన్నారు. చంద్రబాబు కండీషన్ బెయిల్‌పై విడుదల కావడంతో అత్యుత్సాహంలో ఆ పార్టీ శ్రేణులు ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో సభ్య సమాజం తలదించుకునేలా పొట్టేళ్లు నరికారన్నారు. చంద్రబాబు చిత్రపటానికి పొట్టేళ్ల రక్తం చిందించారన్నారు. పైగా వాటిని వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారన్నారు. ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడ్డారు.



నిజంగా వారికి చంద్రబాబు మీద ప్రేమ ఉంటే గుడికి వెళ్లి ప్రార్థనలు చేయొచ్చు. అన్న దానాలు చేయొచ్చు, స్వీట్లు పంచుకోవచ్చు, అంతేకాని ఇలా నీచాతినీచంగా వ్యవహరించారు.

మాధవ్ వ్యాఖ్యలు టీడీపీ వారు వక్రీకరించారు..

జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని దీంతో చంద్రబాబు రాజకీయంగా చనిపోతారని ఆయనకు ఉన్న జబ్బుల రీత్యా మృతి చెందుతాడని మాట్లాడి ఉండొచ్చు. అతేకానీ మేమైతే చంద్రబాబు ఇంకో 15 ఏళ్లు అయినా సంపూర్ణంగా బతకాలని కోరుకుంటున్నాం. ఆయన ఉన్నంత వరకు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారు. ప్రజల్ని మోసం చేయడంలో సిద్ధహస్తుడు ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం, చెప్పిన ప్రతిమాట నిలబెట్టుకుంటున్న జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు గెలిపిస్తూ ఉంటారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్న రోజున తెలుగుజాతిని నిట్టనిలువునా చీల్చిన చంద్రబాబు గురించి మాట్లాడుకోవడం దురదృష్టకరమన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకని ప్రజాధనాన్ని దోచుకున్న ఇలాంటి వ్యక్తికి వేసే శిక్షలు భవిష్యత్ రాజకీయ తరాలకు గుణపాఠంగా ఉండాలని కోరుకుంటున్నా మన్నారు. చంద్రబాబు చికిత్స చేయించుకుని ఆరోగ్యంగా జైలుకు వెళ్లాలని కోరుకుంటున్నా మన్నారు.

# రైతే రాజు, రైతు లేని సమాజం నిర్వీర్యం

## కృషి విజ్ఞాన కేంద్రం చైర్మన్ వెంకటరత్నం

**రేణిగుంట, నవంబరు 1 ప్రభాతవార్త:** రైతు దేశానికే కాదు ప్రపంచానికే పాలకుడని, రైతు లేని సమాజం నిర్వీర్యమని రాస్ ప్రధాన కార్యదర్శి కృషి విజ్ఞాన కేంద్రం చైర్మన్ వెంకటరత్నం అన్నారు. రేణిగుంట మండలం చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా పప్పు జాతి పంట మినుముపై అవగాహనతో కూడిన ప్రదర్శనను నిర్వహించారు. అవగాహనసదస్సులో పాల్గొన్న నింద్ర మండలం మంగళగిరి కండ్రిగ, అరగంపేట



గ్రామాలకు చెందిన రైతులకు టీబీజీ 104, ఎల్‌జీబీ 884 రకాల మినుప విత్తనాలు, కలుపు మందులు, జీవన ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించడానికి రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు.

# తెలంగాణలో 106 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులే


## అగ్రస్థానంలో రూ.161 కోట్లతో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే
## అత్యల్పంగా రూ.19 లక్షలతో యాకుత్పురా ఎమ్మెల్యే
## అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిపోర్ట్ వెల్లడి

**హైదరాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త:** తెలం గాణలోని 119 ఎమ్మెల్యేలలో 90 శాతం అంటే 106 మంది కోటీశ్వరులని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిపోర్ట్ (ఎడిఆర్) సంస్థ వెల్లడించింది. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న 101 మంది ఎమ్మెల్యేలలో 93 మంది, ఏడుగురు ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యేలలో 5 గురు, ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో 4 గురు, ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు, అలాగే స్వతంత్ర ఎమ్మెల్యేల సగటు ఆస్తులను డెమోక్రటిక్ రిపోర్ట్ సంస్థ ప్రకటించింది. ఈ రిపోర్టు ఆధారంగా తెలంగాణ సిట్టింగ్ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 13.57 కోట్ల రూపాయలుగా ఉంది. ఇక పార్టీల పరంగా చూస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 14.11 కోట్ల రూపాయలు, ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 10.84 కోట్ల రూపాయలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 4.22 కోట్ల రూపాయలు, ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేల సగటు ఆస్తి అత్యధికంగా 32.61 కోట్ల రూపాయలు, ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేల సగటు ఆస్తి 4.66 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు సంస్థ పేర్కొంది. ఇక అత్యధిక ఆస్తులున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలలో 161 కోట్ల రూపాయలతో నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రిత జనార్ధన్‌రెడ్డి అగ్రస్థానంలో ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో 91 కోట్ల రూపాయలతో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, 91 కోట్ల రూపాయలతో భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్‌రెడ్డి ఉన్నారు.

# వైఎస్సార్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న వైవి.మల్లారెడ్డి

## - సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ

**అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో** నిత్య దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమలో మెట్ట వ్యవసాయంలో రైతులకు మేలు చేయడం కోసం నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్న డాక్టర్ వై.వి.మల్లారెడ్డికి ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కారాన్ని విజయవాడలో బుధవారం అందజేశారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందిస్తున్న వారికి ప్రభుత్వ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో భాగంగా 2023వ సంవత్సరంలో మెట్ట వ్యవసాయ రంగంలో విశేషంగా కృషి చేస్తున ందుకు మల్లారెడ్డి పురస్కారంతో సత్కరించింది, విజయవాడలో ఎ కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలోముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం నీరుకుంట్లపల్లి గ్రామంలో వెంకటరమ్మ, యర్రగండ హరినారాయణరెడ్డి దంపతులకు 1954లో జన్మించిన మల్లారెడ్డి 1974లో ఆర్డిటి సంస్థలో చేరి విన్సెంట్ ఫెర్రర్ ద్వారా ప్రేరక్షణ పొంది మెట్ట రైతుల పురోభివృద్ధికి పాటుపడేందుకు సిద్దమయ్యారు. అతి తక్కువ వయస్సులోనే ఆ సంస్థలో డైరెక్టర్లుగా నియమితులయ్యారు. ఒకవైపు సంస్థ ద్వారా పేద ప్రజలకు మెరుగైన సేవలను అందించే కార్యక్రమాల్లో పాల్గొంటూనే శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్‌లో పిహెచ్‌డి, ఇంగ్లాండ్‌లో ఎంబిఏ పూర్తి చేశారు. ఫుల్బ్రైట్‌స్కాలర్‌గా అమెరికాలో వర్షాభావ వ్యవసాయంపై ఆరు నెలలపాటు పరిశోధనలు చేశారు. 1998లో యాక్షన్ ఫ్రాటర్నా ఎకాలజీ సెంటర్ సంస్థకి డైరెక్టర్‌గా నియమితులు అయ్యిదాని ద్వారా వర్షాభావ ప్రాంతాల్లో మెట్ట వ్యవసాయం, ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పనపై కృషి చేస్తున్నారు. వారు లోతైన అవగాహనతో, సామాజిక స్పృహతో, తన



అనుభవాన్ని రంగరించి సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అనంత ప్రస్థానం అనే పుస్తకము రాసినారు. దానిలో ఉమ్మడి అనంతపురం జిల్లా సామాజిక, ఆర్థిక, భౌగోళిక, రాజకీయ అంశములను నిశితంగా స్పష్టంగా వివరిస్తూ జిల్లా సమగ్రాభివృద్ధికి ఆచరనాత్మకమైన సూచనలు చేశారు. అలాగే ఇతర పరిశోధకులతో కలిసి క్లైం డ్రాట్ రెసిలియన్స్ ఇన్ ఎంట్రీ ఎన్విరాన్‌మెంట్స్ అనే పరిశోధనాత్మక గ్రంథాన్ని కూడా వ్రాసారు. డా.మల్లారెడ్డి నాయకత్వంలో ఎకాలజీ సెంటరు అమలు పరచిన గ్రామీణాభివృద్ది కార్యక్రమాలు సృజనాత్మకంగా పేద రైతులు, రైతు కూలీల ఆధాయ భద్రత కొత్త ఒరవడి కలిగియుండి, చాలా ప్రభుత్వ విధానాలను గ్రామీణ పేదలకు, నిత్యం కరువులకు గురయ్యే వర్షధార వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి దోహదం చేశాయి. అనంతపురం జిల్లాలో అనంత జలమయం ఏర్పాటు చేయాలని గత 30 సంవత్సరాలుగా డా.మల్లారెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి చెరువును అనుసంధానం చేసి, నదీ జలాలతో నింపితే ఆ చెరువులు ఆయా గ్రామాలకు బహుళార్థక ప్రాజెక్టులుగా ఉపయోగపడి వ్యవసాయాన్ని, పర్యావరాన్ని, గ్రామీణ జీవనోపాధలని సుస్థిరం చేస్థాయి. హంద్రనీవా, తుంగభద్ర ప్రాజెక్టు జలాలతో చెరువులను నింపడం మొదలు కావడంతో తన కల కొంత వరకు సాకారం అయిందని మల్లారెడ్డి భావిస్తున్నారు. నాలుగు దశాబ్దాలుగా మల్లారెడ్డి చేస్తున్న సేవలకు అనేక అంతర్జాతీయ అవార్డులు, కేంద్ర, రాష్ట్ర ప్రజల ద్వారా పురస్కారాలను అందుకున్నారు. ప్రస్తుతం మల్లారెడ్డి, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ మిషన్ సభ్యులుగా ఉన్నారు. అంతక ముందు 2004లో రైతు ఆత్మహత్యలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జయతీ ఘోష్ క మిటీలో సభ్యులుగా ఉన్నారు.

# సర్టిఫికెట్ కావాలని కళాశాలల ఒత్తిడి ఆందోళనలో తల్లిదండ్రులు

## ఆంధ్రప్రదేశ్ సాంకేతి విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం
## ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులకు శాపం
## తప్పుల తడకగా ప్రొవిజనల్ సర్టిఫికెట్స్

**చంద్రగిరి, నవంబర్ 1 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ఇంజినీరింగ్ కళాశాలలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ప్రొవిజనల్ సర్టిఫికెట్ కొరకు వత్తిడి చేస్తుండటంతో తల్లిదండ్రులు, విద్యార్థుల తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు శాపంగా పరిణమిస్తున్నది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఉదంతాన్ని పరిశీలిస్తే.. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు వివిధ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకుని కళాశాలలకు వెళుతున్నారు. ఇంజినీరింగ్ కళాశాలలో అడ్మిషన్ల గడువు ముగియడంతో పలుమార్లు విద్యార్థులను తమ సర్టిఫికెట్స్‌ను అందజేయమని కోరారు. అయితే తిరుపతి జిల్లా, పిళ్ళారిపట్టు (నగరి) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఫస్ట్ ఇయ్యర్ పూర్తి చేసిన కొంత మంది విద్యార్థులు సెకండ్ ఇయ్యర్ వేర్వేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరి ఆ మేరకు 2023 కోర్సు పూర్తి చేసుకుని ఇంజినీరింగ్ కళాశాలలో కౌన్సిలింగ్ ద్వారా కొందరు, పేమెంట్ ద్వారా మరి కొందరు అడ్మిషన్లు తీసుకున్నారు. సదరు ఇంజినీరింగ్ కళాశాలలకు విద్యార్థులు అందజేయవలసిన సర్టిఫికెట్స్ సాంకేతిక శాఖ నుండి అందడంలో తీవ్ర జాప్యం నెలకొన్నది. ఇందులో రాష్ట్ర సాంకేతి విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు కోర్సు పూర్తి చేసిన కళాశాల పేరిట పంపవలసిన ప్రొవిజనల్ సర్టిఫికెట్స్ తప్పుల తడకగా మొదటి సంవత్సరం చదివిన కళాశాలకు పంపించారు. దీంతో చంద్రగిరి కళాశాలకు పంపవలసిన ప్రొవిజనల్ సర్టిఫికెట్స్ పిళ్ళారిపట్టుకు పంపడంతో కళాశాల ప్రిన్సిపాల్ జరిగిన పొరబాటును గుర్తించి తిప్పి పంపించారు. ఈ క్రమంలోనే చంద్రగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ తమ విద్యార్థుల సర్టిఫికెట్స్ కొరకు లెటర్ పంపినప్పటికీ సాంకేతిక విద్య విభాగం అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరింత జాప్యం అవుతుండటంతో ఇంజినీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సర్టిఫికెట్స్ అందజేయడానికి ఇప్పటికే గడువు ముగిసినందున సీటు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇది తమ పరిధిలో లేదనీ, బోర్డు ఆ మేరకు రద్దు చేస్తే తాము చేయగలిగింది ఏమీ లేదంటున్నారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సర్టిఫికెట్స్ తీసుకురాని విద్యార్థులను ఏకంగా కళాశాలకు రావద్దని చెబుతుండటంతో విద్యార్థులు మానసిక వేదనకు గురవుతున్నారు.

సాంకేతిక విద్య విభాగం అధికారుల బాధ్యతారాహిత్యం కారణంగా సీటు రద్దయితే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది. ఈ విషయమై ఇకనైనా రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ సెక్రటరీ విద్యార్థుల సర్టిఫికెట్స్ త్వరితగతిన పంపడంలో చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత ఇంజినీరింగ్ కళాశాలల్లో సర్టిఫికెట్స్ అందజేయడానికి మరి కొంత సమయాన్ని పొడిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# దొంగలను ఓడిద్దాం..తెలంగాణను కాపాడుకుందాం..

## గల్ఫ్ కార్మికుల కోసం 5 వేల కోట్లతో ప్యాకేజీ, సిరిసిల్లలో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 1, ప్రభాతవార్త:** ఈ ఎన్నికల్లో దోపిడి దొంగలను ఓడించి తెలంగాణను కాపాడుకుంటూ బహుజన రాజ్యాన్ని తెద్దామని బిఎస్పీ రాష్ట్ర అద్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుదవారం రాత్రి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సిరిసిల్ల సింహాగర్జన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిఎస్పీ జనాభా నిష్పత్తి ప్రకారం టికెట్లు కేటాయిస్తుందన్నారు. ట్రాన్స్ జెండర్, బుడిగెజంగాల నుంచి మొదలుకొని అన్ని వర్గాల వారికి బిఎస్పీ టెకెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని భయట కొట్టుకుంటున్నట్లు నటిస్తారని తెలిపారు. పాస్‌పోర్టు బ్రోకర్ నకిలీ కరెన్సీ దొంగ లక్ష 15 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినట్లు చూపి గంగల ముంచాడని కెసిఆర్‌పై పరోక్షంగా ఆరోపించారు. సరస్వతి బ్యారేజీ కూడ లీక్ అవుతుందని బిఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం లీకల మయంగా మారిందని దుయ్యబట్టారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ భవిష్యత్తును తాకట్టు పెట్టి భారీ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ఎరవల్లి నుంచి చెర్లపెల్లి జైల్ వరకు ఒక రోడ్డు వేస్తామని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ముదిరాజ్‌లను అవమానించేలా బిఆర్ఎస్ ఒక టికెటు కూడ ఇవ్వ లేదని ఉన్న ఒక



బుధవారం సిరిసిల్ల సింహాగర్జన సభలో మాట్లాడుతున్న ప్రవీణ్ కుమాం

ఈటెల రాజేందర్‌ను ఓడగొట్టడానికి హుజూరాబాద్‌లో ఐదారు వందల కోట్లు ఖర్చు పెట్టా రని ఆరోపించారు. సిరిసిల్లలో పద్మశాలీలకు టికెటు ఇస్తానని బండి సంజయ్ ప్రకటించారని కానీ కెటిఆర్ గెలువాలని వరంగల్‌కు చెందిన రాణిరుద్రమ రెడ్డికి బిజెపి టికెటు ఇచ్చిందని తెలిపారు. బిఎస్పీ అభ్యర్థులు ప్రజల గొంతుకని డబ్బు, మద్యంకు ఆశపడి మన బిడ్డలను రాజకీయంగా చంపవద్దని ఆయన కోరారు. మన బిడ్డలను చంపుకుంటే ప్రగతి భవన్ దగ్గర కాపాల ఉండాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కెటిఆర్ సిరిసిల్లలో భూములు ఖబ్జ చేసి అమ్ముతున్నాడని ఆరోపించారు. ఐటి శాఖ మంత్రిగా ఉన్న కెటిఆర్ సిరిసిల్లకు ఇప్పటి వరకు ఎందుకు ఐటి కంపనీ తేలేదని ప్రశ్నించారు. బిఎస్పీ అభ్యర్థులు సిరిసిల్ల అభ్యర్థి పిట్టల భూమేష్, వేములవాడ అభ్యర్థి గోలి మోహన్‌లను గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన తరువాత గల్ఫ్ కార్మికులను ఐదు వేల కోట్ల ప్యాకేజీతో ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దోపిడీ దొంగలకు నిప్పు అంటుకుంటుందని బిఎస్పీ కార్య కర్తలు సైనికుల్లగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

డబ్బులు ఇస్తే తీసుకుని ఆ దొంగలను ఓడించి తెలంగాణను కాపాడుకుందమన్నారు.

బిఎస్పీ అభ్యర్థులను గెలిపించుకుని బహుజనరాజ్యం తెచ్చుకుందామని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# సిఎం కెసిఆర్‌కు జనం, ఓట్ల మీద నమ్మకం లేదు

## బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జనం మీద, జనం ఓట్ల మీద నమ్మకం లేదని బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం కెసిఆర్‌పై విమర్శలు గుప్పించారు. కెసిఆర్‌కు వశీకరణ మీద నమ్మకం ఉందన్నారు. నిమ్మకాయలు పెట్టి తాంత్రిక పూజలు చేస్తున్నారన్నారు. పూజలు చేస్తే తప్పులేదు, జనహితం కోసం చేస్తే ఫలిస్తాయి. ఇంకొకరి కోసం చేస్తే పూజలు ఫలించవని, మోటార్లు మునిగిపోతే సిఎం మాట్లాడటం లేదన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోతే మాట్లా డటం లేదన్నారు. అన్నారం లీక్ అవుతుంటే మాట్లా డలేదన్నారు. టెండర్ల సమయంలో మాత్రమే సిఎం కెసిఆర్ మాట్లాడుతున్నారన్నారు. దేశం మొత్తం తిరిగి కాళేశ్వరం గురించి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. నదులకు నడకలు నేర్పిన నేత అని చెప్పుకున్నా రన్నారు. నదిలో ఇసుక ద్వారా వేల కోట్ల దోపిడి చేశారన్నారు. లీకేజ్, పగుళ్ల విషయంలో సిఎం కెసిఆర్ స్పం దించకపోవడం దారుణం అన్నారు. అసెంబ్లీలో టోపి పెట్టుకుని, కర్రపట్టుకుని ప్రొజెక్టర్ చూపిస్తూ చెప్పిన సిఎంకెసిఆర్, ఇప్పుడు ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. కాంట్రాక్టర్లు, కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ ప్రాజెక్టు నాణ్యత మీద లేదన్నారు. తాంత్రిక పూజలు ద్రవ్యాలు కలపడం కోసమో, కాంట్రాక్టర్ నుంచి కమిషన్‌ల కోసమో ప్రాజెక్టు దగ్గరు వెళ్తారే తప్ప నాణ్యత పరిశీలించడం కోసం కాదన్నారు. నాణ్యత లోపం కారణంగానే ఇది జరిగిందన్నారు. తెలంగాణలో చాలా మంది ఇంజనీర్లు ఉన్నారని, కానీ కెసిఆర్ ఎవరి మాట వినడం లేదని, ఆయనే ఇంజనీర్‌లా వ్యవహరించాలన్నారు. క్షమాపణ చెప్పిన తరువాతే రైతుల ఓట్లు అడగాలన్నారు. ఈ ప్రభుత్వం కట్టిన వంతెనలు కూలిపోతు న్నాయని, ప్రాజెక్టులు కుంగిపోతున్నాయన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు అలాగే ఉన్నాయని, ఆ నష్టాన్ని సిఎం కుటుంబం నుంచే రికవరీ చేయాలి.

# వేలమంది మహిళలకు ఆత్మరక్షణ విద్య




**వినలేని, మాట్లాడలేని ఒక అమ్మాయిపై అత్యాచారం జరిగిందని తెలిసి విలవిల్లాడారామె. ఇటువంటివాటికి ఎందురు తిరగాలంటే ఆత్మరక్షణ విద్య ఒక్కటే సరైనదనుకున్నారు. వేలమంది మహిళలకు ఆత్మరక్షణ విద్యని అందించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా జాతీయస్థాయి పురస్కారాన్ని అందుకున్నారు రాజస్థాన్‌కు చెందిన ఆశారాణి సుమన్..**

రాజస్థాన్‌లోని అల్వార్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆశారాణి హిందీ అధ్యాపకురాలు. ఆ ఒడికి సమీపంలో ఓ బదిర అమ్మాయిపై అత్యాచారం జరిగిందని తెలిసి ఎంతో బాధపడ్డారామె. 'ఆ సంఘటన నన్నుఎన్నో రోజులు వెంటాడింది. ఆడపిల్లలకు రక్షణ కల్పించడానికి నావంతు ఏదైనా చేయాలనుకున్నా' అంటారీమె.

**అవగాహన....** 'ఆ అత్యాచార ఘటన తర్వాత తల్లిదండ్రులు ఆడపిల్లలని బడికి పంపడానికి భయపడేవారు. చాలామంది మాన్పించేశారు. ఇక ఇలా కాదని నేను కాలేజీలో నేర్చుకున్న ఆత్మరక్షణ కళను తిరిగి గుర్తు చేసుకున్నా సాధన చేశాను. ఈ విద్యను పిల్లలకు నేర్పుతానని పై అధికారులకు నా ఆలోచన చెప్పాను. వాళ్లు ఒప్పుకోవడంతోపాటు రాజస్థాన్ పోలీసు అకాడమీలో సెల్ఫ్‌డిఫెన్స్‌లో ట్రైనింగ్ కూడా ఇప్పించారు. అలా ఈ విద్యను మొదట 10 మందికి నేర్పించా. వారు మిగతా పిల్లలకు నేర్పేలా శిక్షణ ఇచ్చాను. ఆపద వస్తే తమని తాము, అలాగే చుట్టుపక్కలవారినెలా రక్షించుకోవాలో అవగాహనకలిగించడం మొదలుపెట్టా. ఎవరైనా దాడి చేస్తే ఎలా స్పందించాలి, ఎలా ఆత్మరక్షణ చేసుకోవాలనేది చెప్పేదాన్ని. అందరికీ నాపై భరోసా వచ్చింది. శిక్షణ తీసుకొనే పిల్లల సంఖ్య పెరిగింది దీంతోపాటు ఇంటింటికీ వెళ్లి డ్రాప్ అవుట్ అయిన పిల్లలను బడికి పంపాలని తల్లిదండ్రులకు నచ్చచెప్పేదాన్ని. దీనిపై మరింత అవగాహన పెంచడం కోసం స్థానిక అధికారుల సాయంతో వీధి నాటకాలు వేసేదాన్ని. రెండేళ్లకు విద్యార్థినులు తిరిగి బడి బాట పట్టారంటారు ఆశారాణి.

**ఆ సంఘటన....** అల్వార్‌లోని తనగాజీలో 2018లో చోటు చేసుకొన్న ఓ సంఘటన మహిళలందరినీ భయభ్రాంతులకు గురి చేసింది. ఓ వివాహితపై ఆమె భర్త ఎదుటే కొందరు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఇది నా ఆలోచనను మరింత విస్తృతమయ్యేలా చేసింది. అప్పటివరకు విద్యార్థినులకు మాత్రమే ఆత్మరక్షణ అనుకున్న నేను మహిళలకూ దీన్ని నేర్పించాలనిపించింది. గ్రామాల్లో వర్క్‌షాపులు నిర్వహించడం ప్రారంభించా. మహిళలందరినీ సమీకరించి ఆత్మరక్షణ ఎంత ముఖ్యమో చెప్పేదాన్ని. అవగాహన కలిగించడంతో



నావద్దకు శిక్షణకు రావడం ప్రారంభించారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతా పర్యటించా. నావద్ద ట్రైనింగ్ తీసుకొన్న కొందరు శిక్షకులుగా మారి మరికొందరికి నేర్పేలా చేశా. బదిర, అంధ బాలికలకు కూడా ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నా. ఇప్పటివరకు 50వేలమందికిపైగా శిక్షణనిచ్చా. ఈ కృషికి తాజాగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయని అవార్డుతో సత్కరించి గౌరవించడంతో నా బాధ్యత మరింత పెరిగింది. అఘాయిత్యాలకు ఎదురు తిరిగి పోరాడే తత్వాన్ని అందరిలోనూ నింపడానికి ప్రయత్నిస్తున్నానంటున్న ఆశారాణి కృషి స్ఫూర్తిదాయకం. ❑

# అవి లేకపోతేనేం ..



అలంకరణ కిట్ అంతా ఉంటే కానీ మేకప్ వేసుకోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం సాధ్యం కాదని అనుకుంటాం. కానీ, అవి అందుబాటులో లేనప్పుడు ప్రత్యామ్నాయంగా ఇవి ఉపయోగపడతాయి.

- అలంకరణ తొలగించుకోవడానికి క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు కాసిన్ని పాలతోనూ ముఖాన్ని శుభ్రపరుచుకోవచ్చు.
- ఐలైనర్‌కి ప్రత్యామ్నాయంగా మస్కారాని వాడుకోవచ్చు. సన్నని బ్రష్‌ని మస్కారా బాటిల్‌లో ముంచి లైనర్‌గా వాడుకోవచ్చు.
- ఫౌండేషన్ లేనప్పుడు కన్సీలర్‌ను ఉపయోగించండి. హైలైటర్ అయిపోయిందా ఏం కంగారక్కర్లేదు ఐషాడోతో గీసేయండి.
- బ్లష్‌కి బదులుగా లిప్‌స్టిక్‌ని వాడొచ్చు. గులాబీ రంగుని ఎంచుకుని అక్కడక్కడా చుక్కలా పెట్టి కుచ్చుత రాస్తే సరి. చెక్కిళ్లె భలే అందంగా మెరిసిపోతాయి.
- పెర్ఫ్యూమ్ పరిమళంఎక్కువ సేపునిలిచి ఉండాలంటే ఆ ప్రాంతంలో కాసా వ్యాజలీన్ రాసి చల్లితే సరి. ❑

# గర్భాశయం ఆరోగ్యంగా ఉండాలంటే..

పునరుత్పత్తి వ్యవస్థలో గర్భాశయం ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. సంతానం కోరుకొనే తల్లులు గర్భాశయం బలంగా ఉండటానికి ఎటువంటి ఆహారం తీసుకోవాలో చూద్దాం..

- ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం గర్భాశయాన్ని బలంగా ఉంచుతుంది. ఆహారంలోని వ్యర్థాలని బయటకు నెట్టి అంతరత వాపులు రాకుండా చూస్తుంది.
- కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉండే కూరగాయల్ని తినాలి. ఇవి గర్భాశయంలో ఫైబ్రాయిడ్స్ ఏర్పడకుండా కాపాడతాయి.
- విటమిన్ సి ఉండే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి బయోఫ్లేవనాయిడ్స్‌ను పెంచే గర్భాశయంలో కణుతులు ఏర్పడకుండా రక్షిస్తాయి. రోగనిరోధక శక్తినీ పెంచుతాయి.
- విటమిన్ డి, కాల్షియం అధికంగా ఉండే పాలు, పెరుగు ఉత్పత్తులను ఎక్కువగా తీసుకోవాలి. గ్రీన్‌టీ తాగినా మంచిదే.
- గుమ్మడి, అవిసె, నువ్వులు వంటి గింజలను ఉదయాన్నే తీసుకుంటే వీటిలో ఉండే ఒమేగా-3, ఫ్యాటీ ఆమ్లాలు గర్భాశయ ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ❑



# కెంపులు, పచ్చలు అందెలలో..









దుస్తులకు తగ్గ నగలను తప్పనిసరిగా అమర్చుకుంటోందీ తరం! అందియలు మాత్రం సాదాసీదాగా ఉంటే ఏం మెచ్చుతుంది? వారికోసమే వచ్చాయీ పట్టీలు. బంగారు వర్ణంలో. పచ్చలు, కెంపులు సహా భిన్న రాళ్లు, ముత్యాలూ జోడించుకొని భలేగున్నాయి కదూ!కొన్ని పంచలోహాలతో వస్తోంటే.. మరికొన్ని వెండికే బంగారు నీరు అద్దుకొని దొరుకుతున్నాయి. వేడుకలకు సరిజోడిగా అనిపిస్తోన్న వీటిలో మీ ఎంపికేది?









# మిర్చి పచ్చడి



మిర్చి పచ్చడే మరోలా.. రోటి పచ్చడి పేరుచెబితే చాలు మనందరికీ నోరూరుతుంది. కదూ ! వంకాయ, దోసకాయ లాంటి పచ్చళ్ళు ఇష్టంగా తింటాం. ఇక పచ్చిమిర్చి గురించి చెప్పాల్సిందేముంది. చాలా వచ్చేస్తున్నాయి. కానీ మిర్చితో చేస్తే ఆ మంట నసాళానికి అంటుతుంది. అంత ఘాటు తట్టుకోలేం. కొంచెం తగ్గాలంటే ఇలా ప్రయత్నించండి. కరివేపాకు చిక్కటి పుల్లమజ్జిగ, తాలింపు దినుసులు, నూనె ఉంటే సరిపోతుంది. కడాయిలో నూనె కొద్దిగా కాగాక పచ్చిమిర్చి వేసి వెంటనే మగ్గనీయాలి. సన్న సెగ మీద మజ్జిగను ఇంకనివ్వాలి. పొయ్యి కట్టేసి, చల్లారాక నానపెట్టిన చింతపండు, ఉప్పు, వెల్లుల్లి రెబ్బలు జతచేసిగ్రైండ్ చేసి, తాలింపు వేస్తే సరి ఘుమఘుమలాడే మజ్జిగ మిర్చి పచ్చడి సిద్ధం. మజ్జిగ మరగడం వల్ల ప్రత్యేక మైన రుచి వస్తుంది. కారం కూడా తగ్గుతుంది. ఇది అన్నం దోశ, చపాతీ, పనుగులు ఎందులోకైనా బాగుంటుంది. ❑

# వివేకంతో ఉద్వేగాల అదుపు సాధ్యం !

వ్యధ

**ప్రశ్న : ఒక్కోసారి తెలివైన వ్యక్తులు కూడా మూర్ఖంగా ప్రవరిస్తారనిపిస్తుంది. వివేకం నశించి పశువుల్లా ప్రవర్తిస్తారు అనడంలో సందేహం లేదు. నా స్నేహితురాలి ప్రవర్తన చూసిన తరువాత ఈ భావం కలిగింది. అంటే అందరు అనికాదు అనుకోండి. ఇది కొందరికే వర్తించినప్పటికి వారెందుకు అలా ప్రవర్తిస్తారన్నది తల బద్దలు కొట్టుకున్నా అర్థం కావడం లేదు. నాతో పాటు బిటెక్ చదివిన నా స్నేహితురాలు నెలక్రితం పెళ్ళయి పిల్లలు ఉన్న ఒక వ్యక్తితోపాటు వెళ్లిపోయింది. రెండు రోజుల తరువాత పోలీసులను కలిసి తమకు రక్షణ కల్పించమని కోరింది. తాము మేజర్లమని, తమకు ఇష్టమైనట్టుకలిసి జీవించే హక్కుఉందని పేర్కొంది. సుప్రీంకోర్టు కూడా సహజీవనం తప్పుకాదని తీర్పు చెప్పిందని వివరించింది. తాము ఎవరి హక్కులకు భంగం కలిగించడంలేదని వాదించింది. తాను ఇష్టపడిన వ్యక్తికి ఇదివరకే పెళ్ళయి పిల్లలు ఉన్న విషయం తెలిపింది. అయితే అతను తన భార్య పిల్లలకు ఎలాంటి ద్రోహం చేయరని హామీఇచ్చింది. అతని నుంచి తాను డబ్బు, సంపద, నగలు, ఇతర ప్రయోజనాలు ఆశించడంలేదని చెప్పింది. కేవలం రూపాయి ఖర్చులేని ప్రేమను మాత్రం కోరుకుంటున్నాని తెలిపింది. అతను కూడా అన్ని తెలిసే తనతో కలిసిఉన్నాడని చెప్పింది. పెళ్లయిన వ్యక్తి భార్య ఉండగా రెండవపెళ్లి చేసుకుంటే తప్పుకాని సహజీవనం చేస్తే తప్పుకాదు కదా అంటూ ప్రశ్నలు వేసింది. అయితే తన తల్లిదండ్రులు తమ స్వేచ్ఛకు భంగం కలిగించడానికి చూస్తున్నారని, ఆయన ప్రాణానికి హాని తలపెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నది. కాబట్టి తమ స్వేచ్ఛ, ప్రాణం, హక్కులకు రక్షణకల్పించాలని కోరింది. తమకు తన తండ్రి, తల్లి అన్న, వదిన మేనమామ తదితరుల నుంచి హాని ఉందని తెలిపింది. దీనితో పోలీసులు ఇరు వర్గాల వారిని అంటే నా స్నేహితులరాలు, ఆమె ప్రియుని భార్య కుటుంబసభ్యులను స్టేషన్‌కు పిలిపించారు. అందరితో మాట్లాడి గొడవలు పడకుండా ఉండమని చెప్పి పంపారు. కొద్ది రోజుల తరువాత నిర్ణయం తీసుకుందామని చెప్పి ఆమెను తల్లితండ్రులతో ఇంటికి పంపారు. అయితే నేను రహస్యంగా ఆమె ప్రియునితో మాట్లాడితే కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు బయటపెట్టారు. ఆమె తన భార్యతో కలిసి చదువుకున్నదని, ఆ చనువుతో అప్పుడప్పుడు తమ ఇంటికి వస్తుంటుందని తెలిపారు. ఆమె తనను బలవంతం చేసి లొంగదీసుకున్నదని చెప్పారు. తాను కాదంటే ఆత్మహత్య చేసుకుంటానని, చేసుకునే ముందు తమ పేరు రాసిపెట్టి ప్రాణాలు విడుస్తానని బ్లాక్‌మెయిల్ చేసిందని తెలిపారు. ఆమె మనసు ఎలాగైనా మార్చి తననుకూడా ఈ సమస్యనుంచి బయటవేయమని కోరారు. నా స్నేహతురాలి వయస్సు 25 ఏళ్ళు. ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నది. చాలా స్టైలుగా ఉంటుంది. అత్యాధునికంగా కనిపిస్తుంది. మేకప్ లేకుండా ఎప్పుడూ బయటికి రాదు. జీవితంలో ఎంతో ఉన్నతి సాధించాలని అంటుంటుంది. ఎప్పటికైనా కోట్లు ఉన్న కంపెనీ సిఇఒ కావాలన్నదే లక్ష్యం అంటుంది. అంత ఉన్నతమైన లక్ష్యం ఉన్న ఆమె ఎందుకు ఇలా దిగజారి ప్రవర్తిస్తున్నదో అర్థం కావడం లేదు. ఆమెను మార్చడానికి వీలవుతుందా? ఉంటే మార్గం చెప్పండి.**

**- ఒక సోదరి, బెంగళూరు.**

**జవాబు :** అమ్మా మీరు చాల మంచి ప్రశ్నవేశారు. కొందరు ఎందుకు వివేక రహితంగా దిగజారి ప్రవర్తిస్తారు అన్నది అనేక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అయితే అన్నింటి కంటే మనసు ముఖ్యం అలాగే మనసును ప్రభావితం చేసే హార్మోన్లు ప్రభావం కీలకం అలాగే దృక్పథం విలువలు ప్రధానం. కొన్ని పరిస్థితుల వల్ల మనుషులు కోర్కెలకు లొంగి పోతుంటారు. విలువలపై ఉద్వేగాలు విజయం సాధిస్తాయి. ఆదశలో మనిషికి పశువులకు తేడా లేకుండా పోతుంది. పశువులు జంతువులు ఇతర ప్రాణుల లక్షణాలు, మనషుల లక్షణాలకు సారూప్రత ఉంది. వాటిలాగే మనకు ఆకలి, దప్పిక, భయము, జాగ్రత్తలు ఉంటాయి. ఇతర జీవరాశులకు లేని బుద్ధి, వివేకం మనుషులకు ఉంటుంది. అది పెంపకం, పరిసరాలు, పరిస్థితులను బట్టి అభివృద్ధి చెందుతుంది. కొందరు భావించినట్టు చట్టాలు, కోర్టు తీర్పుల వల్ల ఇలా జరుగుతుందని భావించడం కూడ పొరపాటు. అలాగే మీడియా ప్రభావం వల్ల యువత చెడిపోతున్నారని చెప్పడం కూడా సహేతుకం కాదు. అలా అని నాటి ప్రభావాన్ని కాదన లేము బలహీనమైన మనసు లేదు ఉద్వేగ లోపాలు ఉన్నవారి మీద చట్టాలు, మీడియా ప్రేరకాలుగా పనిచేయవచ్చు. ఇది మరింత అర్థం కావాలంటే రామాయణంలో శూర్పణఖ ప్రవర్తన చూస్తే అర్థం అవుతుంది. ఆ రోజుల్లో ఇలాంటి చట్టాలు, మీడియా లేకపోయినా ఆమె ఎలా ప్రవర్తించిందో మనకు తెలుసు అలాగే తపోనిష్ఠా గరిస్టుడైన ఆమె అన్న రావణుడు సీతను అపహరించి సర్వనాశనం అయ్యాడు. కాబట్టి అప్పటికి ఇప్పటికి ఆలోచనలు, హార్మోన్లు మనిషిని పాడుచేస్తామయన్నది అర్థం అవుతుంది. పశువులు ఎదకు వచ్చినపుడు పగ్గాలు తెంచుకుని పారిపోతాయి. అంటే హార్మోన్ల ప్రభావం ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి. కాబట్టి మీ స్నేహితురాలు విపరీతకోర్కెలు, ఉద్వేగ లోపాలవల్ల అలా ప్రవర్తిస్తున్నదన్న విషయం అర్థం చేసుకోండి. ఆమెలో వివేకం పెంచగలిగితే ఆలోచనలను అదుపుచేయవచ్చు. కాబట్టి సైకాలజిస్టును కలిసికౌన్సెలింగ్ చేయిస్తే ఆమెలో తప్పక మార్పు వస్తుంది. ఇంకేదైనా శృంగార పరమైన రుగ్మతలు ఉంటే చికిత్స అవసరం కావచ్చు.❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



# నేనందంగా లేనా?

ఆధ్యాత్మికం

**భగవంతుడు అందగాడే.** వర్ణింపాలని అందం ఆయనది. సాయిబాబా అందగాడే. కాని ఎవరు అనగలరు? నేను చాలా అందంగా ఉన్నాను కదూ! అన్నారు సాయి ఒకసారి రేగేతో, ఆయనవి అనేక అనుభవాలున్నాయి సాయితో.

బివి నరసింహస్వామి గారితో తనకు 1915 'రామనవమి నాడు కలిగిన అనుభవాలను ఒకటి, రెండు వివరించారు.


సామాన్యంగా భక్తులు సాయినాథునకు దక్షిణ సమర్పిస్తారు. వస్త్రాలను సమర్పిస్తారు. గ్రంథాలను సమర్పిస్తారు. సాయికి ఇష్టమైతే వస్త్రాలను గాని, ధనాన్నిగాని తనకు ఇవ్వని వారికి కూడా ఇస్తారు. అదే మహా ప్రసాదం.

1915 శ్రీరామనవమి మార్చి 25వ తేదీన జరిగింది. రేగే తన ఊరి నుంచి వస్తే ఒక జర్నీ పట్టు శాలువ కొన్నాడు సాయికి సమర్పించాలని అది 5 అడుగుల చతరస్రాకారంగా 8 అం.జరీ అంచుతో నాజాకుగా ఉన్నది. దానిని మడత పెట్టగాలది 6 అంగ. ఇన్ టూ 6 అం. ఇన్ టూ 1 అం. అంత అయినది. గుప్పెట్లో ఇమిడి పోయేటంత నాజాకుగా ఉన్నది. దానిని సాయియే ధరించాలని ఆయన ఆకాంక్ష. అలా ధరిస్తే తన ప్రేమను సాయి గుర్తించినట్లుగా ఉంటుంది అనుకున్నాడు. ఆనాడు ఎందరో వస్త్రాలను సాయికి సమర్పించుకున్నారు. రేగే తాను తెచ్చిన శాలువను సాయికి కప్పకుండా, ఎవరికి కనిపించకుండా, సాయి కూర్చునే గద్దె కింద పెట్టాడు. దీనిని సాయి ఎప్పు చూచేటట్లు? ఎప్పు ధరించేటట్లు? అనే ఆలోచనే రేగేకు రాలేదు. సాయి తన కానుకను ధరించి స్వీకరించాలి. అదే అతని ప్రగాఢ కోరిక. భక్తులందరూ సమర్పించిన వస్త్రాలను సాయి తిరిగి వారికే ఇచ్చి వేసాడు. బాబా లేచి నిలబడి పరుపును (గద్దెను) దులపండి అని అజ్ఞాపించాడు. ఆ పరుపు కింద పొట్లాం కనపడింది. దానిని సాయి తీసుకొని ఇది ఎవరిది? దీనిని ఎవ్వరకీ ఇవ్వను. ఇది నాది అని భుజాలపై కప్పుకున్నాడు శాలువను. రేగే వంక చూచి దీనిని కప్పుకుంటే నేను అందంగా ఉన్నాను కదూ అని అడిగారు. భగవంతుని అందాన్ని ఇనుమడింపచేసేది భక్తుల ప్రేమయే. ఈ సంఘటన చాలు -భక్తుని ప్రేమను సాయి ఎలా గౌరవిస్తాడో? ఆ మార్చి 25 సంఘటనవలె, సాయి ప్రేమను మనం పొందుదుము గాకా !

**- యం.పి.సాయినాథ్**



# వాంఖడేలో ఘనంగా సచిన్ విగ్రహావిష్కరణ



## హాజరైన సిఎం ఏక్‌నాథ్‌షిండే, శరద్‌పవార్, జైషా

**ముంబై:** భారత క్రికెటర్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో సచిన్‌టెండూల్కర్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, బిసిసిఐ సెక్రటరీ జైషా, బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఎన్‌సిపి ఛీఫ్ శరద్‌పవార్, ఎంసిఏ అధ్యక్షులు అమోల్ కాలేలు హాజరయ్యారు. అలాగే సచిన్ టెండూల్కర్ భార్య అంజలి, కూతురు సారా కూడా ఈప్రత్యేక కార్యక్రమానికి వచ్చారు. సచిన్ హోమ్‌గ్రౌండ్స్‌లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయడంపై అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సచిన్ తన అద్భుతమైన కెరీర్లో ఎక్కువ క్రికెట్‌ను వాంఖడేలోనే ఆడారు. 2011 ప్రపంచకప్ టైటిల్‌ను కూడా ఇదే గ్రౌండ్‌లో చేతబట్టారు. అంతర్జాతీయ క్రికెట్‌లో వంద సెంచరీలు చేసిన తొలి ఏకైక ప్లేయర్ గుర్తింపు పొందిన సచిన్ టెండూల్కర్ 1989లో 16ఏళ్ల వయస్సులో టీమిండియా తరపున అంతర్జాతీయ క్రికెట్‌కు అరగ్రేటం చేశారు. 24ఏళ్లపాటు భారత్‌కు ఎన్నో విజయాలను అందించి లెక్కకు మించిన రికార్డులు సాధించాడు. 2013లో ఆయన అంతర్జాతీయ క్రికెట్ నుంచి సచిన్ రిటైర్మెంట్ అయ్యారు.



**నా మొదటిరంజీ మ్యాచ్ ఇక్కడే ఆడా : సచిన్**

విగ్రహావిష్కరణ సందర్భంగా సచిన్ మాట్లాడుతూ వాంఖడే స్టేడియంలో నావిగ్రహం నిర్మించడం పెద్దవిషయం. దీనిపై నేను చాలా సంతోషంగా ఉన్నాను. 1988లో ఒక్కడే నామొదటిరంజీ మ్యాచ్ ఆడాను. నేను ప్రొఫెషనల్ ప్లేయర్‌గా మారడానికి ముందు ఇక్కడే కోచ్ అచ్రేకర్ సార్‌నన్ను మందలించారు. ఆతర్వాత ఇక్కడినుంచే నాకంటూ ఓగుర్తింపు తెచుకోగలిగాను. ఇది నాకు చాలా ప్రత్యేక మైన ప్రదేశం. ఈస్థలంతో నాకు చాలా జ్ఞాపకాలు ఉన్నాయనిసచిన్ పేర్కొన్నారు.

# న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన దక్షిణాఫ్రికా

## 190 పరుగుల తేడాతో ఘనవిజయం

### పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లిన సౌతాఫ్రికా




**పూణే:** వన్డేప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా జైత్రయాత్ర కొనసాగుతుంది. పూణేవేదికగా బుధవారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 190 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 50ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. ఈభారీలక్ష్య చేధనలో సఫారీల దాటికి కివీస్ కనీస ప్రతిఘటన చూడా చేయకుండా 35.3 ఓవర్లలో 167 పరుగులకే కుప్పకూలింది. గ్లెన్ ఫిలిప్స్ (60: 50బంతులోన్ల 4ఫోర్లు, 4సిక్సులు)ఒక్కడే పోరాడాడు. విల్‌యంగ్ (33), డారిల్ మిచెల్ (24) పరగులు చేశాడు. మిగతా ప్లేయర్లు సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. డేవాన్ కాన్వే (2), రచిన్ రవీంద్ర (9), టామ్ లేథమ్ (4), మిచెల్ శాంట్నర్ (7), జేమ్స్ నీషమ్ (0) తీవ్ర నిరాశపర్చారు. సౌతాఫ్రికా బౌలర్లలో కేశవ్ మహారాజ్ 4, మార్కో జాన్సన్ 3, గెరాల్డ్ కోయెట్జీ 2, కగిసో రబాడ ఒక వికెట్ పడగొట్టారు. ఈభారీ విజయంతో సౌతాఫ్రికా పాయింట్ల పట్టికలో భారత్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానంలోకి దూసుకెళ్ళింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో ఓపెనర్ క్వింటన్ డికాక్ (114: 116 బంతుల్లో 10ఫోర్లు, 3సిక్సులు) మరో సారిచెలరేగాడు.

ఈప్రపంచకప్‌లో అతడికిది నాలుగో సెంచరీ. వాండర్ డసెన్ (133: 118 బంతుల్లో 9ఫోర్లు, 5సిక్సులు)కూడా సెంచరీ చేశాడు. ఓపెనర్ తెంబా బావుమా (24) పరుగులు చేయగా ..చివర్లో డేవిడ్ మిల్లర్ (53: 30బంతుల్లో 2ఫోర్లు, 4సిక్స్‌లు )మెరుపు ఇన్నింగ్ ఆడి ఆఫ్ సెంచరీ సాధించాడు. కివీస్ బౌలర్లలో టీమ్ సౌథీ 2, ట్రెంట్ బౌలన్ట ,నీషమ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# ఆల్ ఇండియా సబ్ జూనియర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్



బ్యాట్‌మెంటన్ ఆడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు

**విజయవాడ, నవంబర్ 1, ప్రభాతువార్త:** విజయ వాడ దండముడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడి యంలో యోనెక్స్ సన్‌రైస్ ఆల్ ఇండియా సబ్ జూనియర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి లాం చనంగా బుధవారం ప్రారంభించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలరోజుల పాటు క్రీడాసంబరాలు జరగనున్నా యన్నారు. అందులో భాగంగా నవంబర్ 1 నుండి 8వ తేదీ వరకు జరిగే యోనెక్స్ సన్‌రైస్ ఆల్ ఇండియా టోర్నమెంట్‌లో పలురాష్ట్రాల నుండి అనేక మంది క్రీడాకారులకు అన్ని సదుపాయాలతో పూర్తి ఏర్పాట్లు చేశామని ఈ టోర్నమెంటకి 3200ల క్రడాకారులు పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. మా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి క్రీడలకి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇటువంటి క్రీడల పోటీల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీయవచ్చునన్నారు. జాతీయ సాయిలో పథకాలు సాదించవచ్చునన్నారు. అనంతరం బ్యాట్‌మింటన్ రాష్ట్ర అధ్యక్షుడు ద్వారకనాద్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రలో క్రీడారంగ అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. ఎప్పుడు ఆసోసియేషన్ మాత్రమే క్రీడా పోటీలు నిర్వహిస్తుందని, ఈ సారి నేరుగా ప్రభుత్వమే క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. రానున్న రోజులలో ఏపి దేశంలోనే తోలి స్ధానంలో నిలుస్తుందన్నారు. వెసిపి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసు, మల్లాదివిష్ణు'లు మాట్లాడుతూ దేశం, ప్రపంచంలో జరిగే క్రీడల్లో మన దేశం, మన రాష్ట్రం సాధించిన మేడల్స్ క్రీడాకారుల అభివృద్ధికి మన రాష్ట్రం ఎంత కృషి చేస్తుందో అర్ధమౌతోందన్నారు. కార్యక్రమంలో దేవినేని అవినాష్, పరస శ్రీనివాసు, ఎం.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




న్యూఢిల్లీలో ఆసియా పారా ఒలింపిక్ విజేతలతో బుధవారం ప్రధాని మోడీ

# కెనడాలో సత్తాచాటిన తెలుగు తేజాలు

**హైదరాబాద్,నవంబర్ 1,ప్రభాతవార్త:** కెనడా దేశంలోని కాల్గరీలో గతనెల 16నుంచి 22వరకు జరిగిన ప్రపంచ కరాటే కిక్‌బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన యువత సత్తాచాటారు. భూపతిరాజు, అన్మిష్‌వర్మ బంగారు పథకం కైవసం చేసుకోగా నగరానికి చెందిన భవ్య, అక్షర, శ్రీవాత్సవలు రజక పథకాలు సాధించి తమ ప్రతిభ చాటారు. టోర్నిముగించుకుని హైదరాబాద్ వచ్చిన అనంతరం బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అన్మిష్‌వర్మ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలోదేశకీర్తిని చాటడం, కెనడా వేదికగా భారత జెండాను రెపరెపలాడేలా చేసినందుకు ఎనలేని సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రుల సహకారం, ప్రోత్సాహంతోనే ఈవిజయాలు సాధించగలిగామని ఇంటర్ చదువుతున్న విద్యార్థిని భవ్య అన్నారు.

## నేడు శ్రీలంకతో

# భారత్ ఢీ

### మధ్నాహ్నం 2గంటలకు మ్యాచ్ ప్రారంభం

**ముంబై:** ప్రపంచకప్‌లో రోహిత్‌సేన జైత్రయాత్ర కొనసాగుతుంది. ఇప్పటివరకు ఆడిన 6మ్యాచ్‌లలో అన్నింటిని విజయాలు సాధించిన భారతజట్టు ఆస్ట్రేలియా, ఆఫ్గనిస్థాన్ ,పాకిస్థాన్ ,బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఇంగ్లాండ్ జట్లను ఓడించి ఇప్పుడు లంకపై పోరుకు సిద్ధమైంది. మరోవైపు అఫ్ఘనిస్థాన్‌పై ఓడిన శ్రీలంక జట్టు మళ్ళీ గెలుపు బాట పట్టేందుకు యత్నిస్తుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో గురువారం మధ్యాహ్నం 2గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. కాగా 2011 వరల్డ్‌కప్‌లో ఇదే మైదానంలో శ్రీలంక జట్టును ఓడిచిన వరల్డ్‌కప్ గెలుచుకుంది. అయితే లంక జట్టు 12ఏళ్ల క్రితం ఉన్నంత పటిష్టంగా ఇప్పుడు లేదు. అందుకే ఈ మ్యాచ్‌లోనూ టీంఇండియా ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది.

# వాణిజ్యం

# రికార్డుస్థాయిలో యుపిఐ పేమెంట్స్..

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత దేశంలో డిజిటల్ చెల్లింపుల విధానాన్ని యుపిఐ పూర్తిగా మార్చేసింది. మారుమూల ప్రాంతాల్లో కూడా ప్రజలకు ఈ సాంకేతికత అత్యంత చేరువ అయింది. దీంతో చాలా మంది భౌతిక కరెన్సీ వినియోగానికి దూరమవుతున్నారు. అక్టోబరు నెలలో దేశవ్యాప్తంగా మొత్తం 1,141 కోట్ల యుపిఐ ట్రాన్సాక్షన్లు జరిగాయనివెల్లడైంది. వీటిద్వారా మొత్తంగా రూ.17.16 లక్షల కోట్ల విలువైన డబ్బు చేతులు మారిందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. యుపిఐ చెల్లింపుల సంఖ్య 1,000 కోట్లను దాటడం ఇది వరుసగా మూడో నెల. సెప్టెంబరులో 1,056 కోట్ల ట్రాన్సాక్షన్ల ద్వారా రూ.15.8 లక్షల కోట్లు చేతులు మారగా, ఆగస్టులో 1,024 కోట్ల ట్రాన్సాక్షన్ల ద్వారా రూ.15.18 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు దేశంలో జరిగాయి. వ్యాపారులు, కస్టమర్ల స్థాయిల్లో పెరిగిన డిజిటల్ స్వీకరణ కారణంగా యుపిఐ విలువ, వాల్యూమ్‌లు గరిష్ట స్థాయిలకు చేరుకున్నాయి. థర్డ్-పార్టీ యుపిఐ-ఆధారిత చెల్లింపు కీలకంగా యాప్‌లు అందిస్తున్న రివార్డులు, ప్రోత్సాహకాల ప్రోగ్రామ్‌లు యుపిఐ ద్వారా మరిన్ని లావాదేవీలను చేయించేలా ఫిన్‌టెక్ కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి. 2023లో యుపిఐ ప్లాట్‌ఫారమ్ మొత్తం 8,376కోట్ల లావాదేవీలను రూ.139 లక్షల కోట్లతో ప్రాసెస్ చేసింది. ఎన్‌పిసిఐ ఒక నెలలో దాదాపు 30 బిలియన్ల లావాదేవీలు లేదా రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో రోజుకు ఒక బిలియన్ లావాదేవీలను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2027 నాటికి యుపిఐ లావాదేవీలు రోజుకు 100 కోట్ల లావాదేవీల మార్కును చేరుకోవచ్చని ఒక నివేదిక వెల్లడించింది. ఇది యుపిఐని రిటైల్ డిజిటల్ చెల్లింపుల ల్యాండ్ స్కేప్‌లో ఆధిపత్యం చెలాయించేలా చేస్తుందని తెలుస్తోంది.




## ప్రత్యక్ష విదేశీ 'లిస్టింగ్'కు ప్రభుత్వం ఆమోదం

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత కంపెనీలు విదేశీ ఎక్ఛేంజీల్లో ప్రత్యక్షంగా లిస్ట్ కావడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. కొన్ని షరతులకు లోబడి అనుమతులు ఇస్తున్నట్లు నోటిఫికేషన్ జారీచేసింది. ఈ మేరకు కంపెనీల చట్టం 2020లో మార్పులు చేసినట్లు తెలిపింది. 2023 అక్టోబరు 30 నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ప్రస్తుతం దేశీయ కంపెనీలు 'అమెరికన్ డిపాజిటరీ రిసీట్స్', 'గ్లోబల్ డిపాజిటరీ రిసీట్స్' ద్వారా విదేశీ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అవుతున్నాయి. అయితే విదేశీ ఎక్ఛేంజీల్లో దేశీయ కంపెనీల లిస్టింగ్‌కు సంబంధించిన నియమ నిబంధనలను ప్రభుత్వం ఇంకా నోటిఫై చేయాల్సి ఉంది.




లిస్టింగ్‌కు సంబంధించిన నిబంధనల రూపకల్పనతో పాటు అర్హత ప్రమాణాలు ఇతరత్రా అంశాలపై మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తోందని అక్టోబరు 18న ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. అలాగే ప్రపంచ మార్కెట్ల నుంచి మూలధనాన్ని సమకూర్చుకునేలా దేశీయ కంపెనీలు విదేశీ ఎక్ఛేంజీల్లో నేరుగా లిస్ట్ అయ్యేందుకు అనుమతివ్వాలనినిర్ణయించినట్లు జులై 28న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వాస్తవానికి కేంద్రం ఈఅంశాన్ని 2020లో కొవిడ్ ఉపశమన చర్యల్లో భాగంగా ప్రకటించింది. అహ్మదాబాద్ గిఫ్ట్ సిటీలోని 'ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్'లో లిస్ట్ అయ్యేందుకు దేశీయ కంపెనీలను తొలుత అనుమతించాలనేది ప్రణాళిక అని జులై 28న ఓ సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. తర్వాత నిర్దేశిత 8 నుంచి 9 విదేశీ పరిధుల్లో లిస్ట్ అయ్యేందుకు ఆమోదం తెలిపాలని యోచించినట్లు పేర్కొన్నారు. విదేశీ లిస్టింగ్‌కు సంబంధించి పటిష్టమైన అక్రమ నగదు చలామణి నియంత్రణలతో కూడిన ఫ్రేమ్‌వర్క్‌ను సెబి గతంలోనేప్రతిపాదించింది. ఎన్‌వైఎస్ఇ, నాస్డాక్, ఎల్ఎస్ఇ, హాంకాంగ్, జపాన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, కెనడాలో లిస్టింగ్‌ను సెబి సిఫార్సు చేసింది.

## అంబుజా సిమెంట్స్ లాభం రూ.729.96 కోట్లు

**ముంబై, నవంబరు 1:** సిమెంట్ వ్యాపారంలో అదానీ గ్రూప్ ప్రవేశించిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తాను కొనుగోలుచేసిన అంబుజా సిమెంట్స్ లాభాలు భారీగా పెరిగాయి. అదానీకి చెందిన అంబుజా సిమెంట్స్ రెండవ త్రైమాసికంలో ఏకంగా రూ.729.96కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. ఈ క్రమంలో కంపెనీలాభం యేడాది ప్రాతిపదికన 750.99 శాతం పెరిగింది. గత యేడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం రూ.93.18 కోట్లనుంచి 9 రెట్లు పెరగడం విశేషం. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.7,423.95 కోట్లుగా నివేదించబడింది. ప్రధానంగా ఆదాయాలు పెరగడంతో పాటు ఖర్చులను తగ్గించుకోవడం బలమైన లాభాలకు కారణంగా నిలిచింది. ప్రీమియం సిమెంట్ ఉత్పత్తులకు బలమైన డిమాండ్‌తో పాటు కార్యాచరణ నైపుణ్యం, సరఫరా గొలుసు నిర్వహణ, సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎక్సలెన్స్ వ్యాపార పనితీరును మెరుగుపరచడంలో నిలిచాయని అంబుజా సిమెంట్స్, హోల్ టైమ్ డైరెక్టర్ అండ్ సిఇఒ అజయ్ కపూర్ పేర్కొన్నారు. ప్రస్తుతం కంపెనీ దేశవ్యాప్తంగా కొత్త ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేసే పనిలో నిమగ్నమై ఉంది. కంపెనీ తన కమ్యూనిటీలకు ప్రయోజనం చేకూర్చడానికి, కార్బన్ పాదముద్రను తగ్గించడానికి స్థిరంగా చర్యలు తీసుకుంటోంది.



## క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. వడ్డీ రేట్ల పెంపుపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ బుధవారం రాత్రి తమ నిర్ణయాన్ని వెల్లడించే క్రమంలో సూచీలు అప్రమత్తంగా వ్యవహరించాయి. చివరికి సెన్సెక్స్ 283.60 పాయింట్లు క్షీణించి 63,591.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 90.45 పాయింట్లు నష్టపోయి 18,989.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టాటాస్టీల్, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్, ఎన్‌టిపిసి, ఎల్అండ్‌టి, ఇన్ఫోసిస్, యాక్సిస్‌బ్యాంకు, టిసిఎస్, కోటక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.





## జిఎస్‌టి వసూళ్లు రూ.1.72 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో మరోసారి జిఎస్‌టి వసూళ్లు భారీగా నమోదయ్యాయి. అక్టోబరు నెలకుగాను రూ.1.72 లక్షల కోట్లు వసూలయ్యాయి. జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత ఈ యేడాది ఏప్రిల్‌లో నమోదైన 1.87 లక్షల కోట్లు అత్యధికం కాగా, తాజా వసూళ్లు రెండో అత్యధికంగా నిలిచాయి. గతేడాది రూ.1.66 లక్షల కోట్లతో పోలిస్తే వసూళ్లు 13 శాతం మేర పెరిగాయి. అక్టోబరు నెల మొత్తం వసూళ్లలో సిజిఎస్‌టి రూపంలో 30,062 కోట్లు, ఎస్‌జిఎస్‌టి రూ.38,171 కోట్లు సమకూరినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐజిఎస్‌టి రూపంలో రూ.91,315 కోట్లు రాగా, రూ.12,456 కోట్లు సెస్సుల రూపంలో వచ్చినట్లు వెల్లడించింది. ఐజిఎస్‌టి సెటిల్‌మెంట్ అనంతరం అక్టోబర్ నెలకు కేంద్రానికి రూ.72,934 కోట్లు, రాష్ట్రాలకు రూ.74,785 కోట్ల ఆదాయం సమకూరినట్లు పేర్కొంది. జిఎస్‌టి వసూళ్లలో తెలుగు రాష్ట్రాలైన ఏపి, తెలంగాణ రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. గతేడాది ఇదే సమయంలో తెలంగాణ సిజిఎస్‌టి వసూళ్లు రూ.9,538 కోట్లు కాగా, ఈ యేడాది రూ.11,377 కోట్లకు పెరిగాయి. అంటే 19 శాతం వృద్ధి నమోదైంది. సెటిల్‌మెంట్ అనంతరం రూ.23,478కోట్లు ఆదాయం వచ్చింది. ఆంధ్రప్రదేశ్ వసూళ్లు రూ.7,347 కోట్ల నుంచి 11శాతం వృద్ధితో రూ.8,1217 కోట్లకు పెరిగాయి. సెటిల్‌మెంట్ అనంతరం రూ.18,488కోట్లు ఆదాయం సమకూరింది. సెటిల్‌మెంట్ అనంతరం మహారాష్ట్రకు అత్యధికంగా రూ.84,712కోట్ల ఆదాయం వచ్చింది.




## నెలలో 10 రోజులు ఆఫీసుకు రావాల్సిందే: ఇన్ఫోసిస్

**ముంబై, నవంబరు 1:** దేశంలోని అగ్ర ఐటి సేవల కంపెనీగా కొనసాగుతున్న ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ ఆఫర్‌ను రద్దు చేయడం చాలా మంది టెక్కీలకు నిరాశకు గురిచేస్తోంది. ఎంట్రీ నుంచి మిడిల్ లెవెల్ ఉద్యోగులు నెలలో 10 రోజుల పాటు తప్పకుండా ఆఫీసుల నుంచి పనిచేయాల్సి ఉంటుందని కంపెనీ ప్రకటించింది. ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు తీసుకొచ్చే క్రమంలో కంపెనీ హైబ్రిడ్ విధానంలోకి ప్రవేశించిందని తెలుస్తోంది. ఇన్ఫోసిస్‌లోని వైస్ ప్రెసిడెంట్‌లలో ఒకరు ఎంపిక చేసిన వర్టికల్స్‌లోని ఉద్యోగులను, ప్రత్యేకంగా బ్యాండ్ 5, 6లోని ఉద్యోగులను నెలకు కనీసం 10 రోజులు ఆఫీసుల నుంచి పని చేయాలని కోరారు. నవంబరు 20, 2023 నుంచి ఈ విధానాన్ని కంపెనీ అమలు చేయాలని చేస్తోంది. ప్రస్తుతం ఐటి సేవల రంగంలో వ్యాపారం చేస్తున్న కంపెనీలను తాజాగా ఇన్ఫోసిస్ ఫాలో అవుతుంది. దిగ్గజ కంపెనీలైన విప్రో, క్యాప్‌జెమిని, ఎల్‌టిమైండ్‌ట్రీ, టిసిఎస్ వంటి కంపెనీలు ఇప్పటికే ఉద్యోగులను క్రమపద్ధతిలో కార్యాలయానికి తిరిగి వచ్చేలా ప్రోత్సహిస్తున్నాయి. అతిపెద్ద టెక్ కంపెనీగా ఉన్న టిసిఎస్ఏకంగా వారంలో 5రోజుల పాటు ఉద్యోగులు ఆఫీసుల నుంచి పనిచేయాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ క్రమంలోనే రెండవ అతిపెద్ద టెక్ కంపెనీ ఇన్ఫోసిస్ ఇదే బాటను ఎంచుకుంది.




## కమర్షియల్ గ్యాస్ ధరలు పెంపు

**ముంబై, నవంబరు 1:** ప్రతి నెల మొదటి తారీఖున దేశంలోని చమురు కంపెనీలు తమ గ్యాస్ ధరలను మారుస్తుంటాయి. ఈ క్రమంలో బుధవారం వినియోగదారులపై కంపెనీలు ధరల బాంబును పేల్చాయి.



నవంబర్ నెలలో దీపావళికి ముందరే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను రూ.103 పెంచుతున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. అయితే పెంచిన ధరలు నవంబర్ 1, 2023 నుంచి అమల్లోకి వచ్చాయి. దేశంలోని వివిధ నగరాల్లో మారిన కమర్షియల్ సిలిండర్ ధరలను పరిశీలిస్తే, రాజధాని ఢిల్లీలో రూ.1,833గా ఉండగా, గతంలో ఇది రూ.1,731గా ఉంది. అలాగే ముంబైలో రూ.1,684 నుంచి రూ.1,785.50కి పెరిగింది. కోల్‌కతాలో రూ.1,839.50 నుంచి రూ.1,943కి, చెన్నైలో రూ.1,999.50కు చేరుకున్నాయి. ఇక హైదరాబాద్‌లో తాజా ధరలను పరిశీలిస్తే, రూ.2,053.50 వద్ద విక్రయాలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో గృహ వినియోగదారులు ఉపయోగించే 14.2 కేజీల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలను చమురు కంపెనీలు ఎలాంటి మార్పు లేకుండా కొనసాగిస్తున్నాయి. వాస్తవానికి దేశంలో అనేక రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడిన వేళ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత నెలలో వీటి ధరలను భారీగా తగ్గించాయి. అయితే ఎన్నికల తర్వాత మళ్లీ రేట్లను పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.